www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
శనివారం 15 మార్చి 2025
సంపుటి :06 సంచిక : 285 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH




## తెలంగాణ గ్రూప్-3 ఫలితాలు విడుదల

**హైదరాబాద్,మార్చి14( వెలుతురు):**
తెలంగాణలో గ్రూప్ -3 ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. గతేడాది నవంబర్‌లో జరిగిన ఈ పరీక్షలు రాసిన అభ్యర్థుల మార్కులతో పాటు జనరల్ ర్యాంకుల జాబితాను టీజీపీఎస్సీ శుక్రవారం

2 లో..



## తెలంగాణ రైసింగ్ ఇంటర్నేషనల్ సమ్మిట్ పై సీఎం చర్చలు

- పాల్గొన్న సీనియర్ ఐఏఎస్ అధికారులు, ఎంపీలు,

(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 14:**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో హైదరాబాద్ లో జరుగనున్న తెలంగాణ రైసింగ్ ఇంటర్నేషనల్ సమ్మిట్ ను విజయవంతం చేసేందుకు కీలక చర్చలు జరిగాయి, ఈ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, సీనియర్ ఐఏఎస్ అధికారులు వి. శేషాద్రి , జయేష్ రంజన్, రాష్ట్ర ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్ , మల్లు రవి లతో కలిసి హైదరాబాద్‌లో జరగబోయే తెలంగాణ రైసింగ్ ఇంటర్నేషనల్ సమ్మిట్ కార్యక్రమం గురించి సల్మాన్ ఖుర్షీద్ , గురుదీప్ సింగ్ సప్పల్ లతో సమావేశమ%శీ% అయ్యారు, ఈ కార్యక్రమంను హైదరాబాద్ లో విజయవంతం చేయడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని నిర్ణయించారు, ఇందులో భాగంగా హైదరాబాద్ కు వివిధ దేశాలకు రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు మరియు ఇతర ప్రముఖులు హాజరు కానున్నారు, ఈ సమావేశంను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత గా నిర్వహిస్తోంది, అయితే ఈ ఇంటర్నేషనల్ సమ్మిట్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రతిష్ట ను మరింతగా పెంచడానికి సీఎం రేవంత్ రెడ్డి పట్టుదలతో ముందుకు సాగుతున్నారు,

# చట్ట సభల్లో గౌరవ మర్యాదలు ఉండాలి

## రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 14:**
చట్టసభల్లో ప్రజాస్వామ్యానికి సభకు నాయకుడు ముఖ్యమంత్రి సభకు అధిపతి స్పీకర్ అని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు, స్పీకర్ పట్టుకొని సభ మీ ఒక్కడిది కాదు అని మాట్లాడడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం కాదా అని మంత్రి ప్రశ్నించారు ,స్పీకర్ మీకు మళ్ళీ అవకాశం ఇచ్చి పొరపాటు అంటుంటే అవును మీది కాదు అని మాట్లాడుతూ కనీసం నన్ను సంప్రదించలేదు చెప్పుకోవడానికి అవకాశం కూడా ఇవ్వలేదు మాట్లాడుతున్నారు,ఇవన్నీ గమనిస్తున్న బీఆర్ ఎస్ నాయకత్వం కూడా ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి చేసింది తప్పు స్పీకర్ ను నిందు సభలో ఇలా మాట్లాడడం మంచిది కాదని చెప్పడం లేదని మంత్రి మండిపడ్డారు,దానికి నిన్న ధర్నాలు చేయడం నియోజకవర్గాల్లో ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ప్రవర్తించిన వాళ్ళే ఈరోజు నిరసనలు తెలుపుతున్నారని మంత్రి అన్నారు, ఇది హాస్యాస్పదం ప్రజాస్వామ్య విలువలను కాపాడడానికి కనీసం జ్ఞానం రావాలని కోరారు,సభలో ఏవిధంగా ఉండాలి సభ వేదిక పై ఏ విధంగా ప్రవర్తించాలో తెలిసి కూడా ఇలా చేస్తున్నారంటే ఇది ఉద్దేశ్యపూర్వకంగా చేస్తున్నారని విమర్శించారు,ఇది ప్రజలు గమనించాలన్నారు,సభకు కొన్ని సంప్రదాయాలు



పద్ధతులు ఉంటాయి,ఉదాహరణకు అబద్ధం అనడానికి కూడా విలువ లేదు అన్నారు,శాసన సభలో కొన్ని అంశాలు ఉన్నప్పుడు సభ మీ ఒక్కడిదా అంటే ఆయన శాసన సభకు అధిపతి అందులోనె అర్థం ఉంది,దళితుడు కాబట్టి ఆ విధంగా వ్యవహరించారనిమాట్లాడుతున్నారు ఇదే బీఆర్ ఎస్ గతంలో శాసన మండలి చైర్మన్ మీద కాగితాలు పడేసారని ఇద్దరు సభ్యులను తొలగించారు భర్తరఫ్ చేశారు అని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు, ప్రజాస్వామ్యంలోఇదిమర్చిపోయారా? ఇలాంటి మాటలు వద్దు ఇటువంటి నిరసనలు బీ ఆర్ ఎస్ పార్టీకి మంచిది కాదని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు,



## హోలీ పండగ ప్రతి ఒక్కరి జీవితంలో వారి జీవితమంతా రంగులమయంగా ఉండాలి

- ఎలాంటి కష్టాలు లేకుండా భగవంతుడు ప్రతి ఒక్కరిని సంతోషంగా ఉంచాలి
- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు మార్చి 14:**
హోలీ పండగ ప్రతి ఒక్కరి జీవితంలో వారి జీవితమంతా రంగులమయంగా ఉండాలని, ఎలాంటి కష్టాలు లేకుండా భగవంతుడు ప్రతి ఒక్కరిని సంతోషంగా ఉంచాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆకాంక్షించారు, హోలీ పండుగ వేడుకలను శుక్రవారం పార్టీ శ్రేణులతో పాటు ప్రజలతో కలిసి ఎమ్మెల్యే ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా హోలీ పాటలపై పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే నృత్యాలు చేస్తూ సందడిగా గడిపారు. ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా గారిని ఎస్పీ అఖిల్ మహాజన్ గారిని కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు..

## దేవన్న పేట వద్ద ఏప్రిల్ 27 న బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ

- భారీ బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన హరీశ్ రావు

( రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 14:**
వరంగల్ జిల్లాలో ఏప్రిల్ 27 న నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభ ఏర్పాట్లను దేవన్నపేట వద్ద ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు శుక్ర వారం నాడు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయడం ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో అన్ని రంగాల్లో ప్రభుత్వం విఫలం అయిందని అలాగే తెలంగాణ రాష్ట్రం లో రాబోయో రోజుల్లో ఏ విధంగా తెలంగాణ రాష్ట్రం ఉండబోతుందని కేసీఆర్ తెలియజేయన్నున్నారని హరీష్ రావు తెలిపారు, ఈ భారీ బహిరంగా సభకు ఇప్పటినుంచే అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు ,



## హోలీ వేడుకల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్

**కరీంనగర్ , మార్చి 14 వెలుతురు:**
హోలీ వేడుకల్లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్



కరీంనగర్ లో శుక్రవారం హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్



కు పలువురు హోలీ శుబాకాంక్షలు తెలిపారు.

## 400 ఎకరాల భూమిని వేలంపాట వేస్తే ఖబడ్దార్

- ఆర్. కృష్ణయ్య



2 లో..



## తెలంగాణ ప్రజాప్రతినిధులను అవమానిస్తున్న టిటిడి

- సిఫారసు లేఖలను అంగీకరించకపోవడం దుర్మార్గం
- టిటిడితో ఇక తాడోపేడో తేల్చుకుంటాం
- బిజెపి ఎంపి రఘునందన్ రావు హెచ్చరిక

2 లో..

## పుష్కరోత్సవంలో పవన్ గర్జన..

### ఓటమి భయం లేదుకాబట్టే.. ఓడినా అగుడు ముందుకు వేశాం. మనం నిలబడ్డాం.. పార్టీని నిలబెట్టాం.

**పిఠాపురం మార్చి14( వెలుతురు):**
చిత్రాడలో నిర్వహించిన జనసేన జయకేతనం సభలో జనసేనాని పవన్ కళ్యాణ్ గర్జించారు. ఓటమి భయం లేదుకాబట్టే.. ఓడినా అగుడు ముందుకు వేశాం. మనం నిలబడ్డాం.. పార్టీని నిలబెట్టాం. అని పవన్ కళ్యాన్ అన్నారు. 100 శాతం స్ట్రైక్ రేట్‌తో గెలిచి.. మొత్తం దేశం మన వైపు చూసేలా చేసాం అని అన్నారు. పిఠాపురంలో జనసేన ఆవిర్భావ సభలో పవన్ కళ్యాణ్ ప్రసంగిస్తూ.. గుండె ధైర్యమే కవచంగా ధరించి అన్నీ ఒక్కడినై.. 2014లో జనసేన పార్టీ స్థాపించాను. 2018లో పోరాట యాత్ర చేశాం. 2019లో మనం ఓడినప్పుడు మీసాలు మేలేశారు, జబ్బలు చరిచారు. మన ఆడపడుచులను అవమానించారు. ఇదేమి న్యాయం అని గొంతెత్తిన మన జనసైనికులు, వీర



మహిళలపై కేసులు పెట్టి జైళ్లల్లో పెట్టారు. నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నాయకుడిని అక్రమంగా జైలులో బంధించారు. ఇక నాపై చేయని కుట్ర లేదు, తిట్టని తిట్టు లేదు, వేయని నిందలు లేవు. ఈ ఎన్నికలో అసెంబ్లీ గేటు కూడా తాకలేవు అని ఛాలెంజ్ చేశారు. వారికి బుద్ధి వచ్చేలా ఆ గేట్లను బద్దలు కొట్టాం. మనం

2 లో..

## సంక్షేమ పథకాల్లో ఎక్కడా వివక్ష లేదు

- పార్టీలకు అతీతంగా అందరికీ వర్తింపు
- వైకాపా నాయకులతో చెట్టాపట్టాలేయవద్దు
- నామినేటెడ్ పదవులను త్వరలోనే భర్తీ చేస్తాం
- గ్రామాల్లో అభివృద్ధి పనులపై సమీక్షించాలి
- పిఎం సూర్యఘర్‌పై విస్తృత ప్రచారం చేయాలి
- పార్టీ శ్రేణులకు చంద్రబాబు దిశానిర్దేశం

**అమరావతి,మార్చి14( వెలుతురు):**
ఏ స్థాయిలో కూడా వైసీపీ నేతలతో సంబంధాలు పెట్టుకోకూడదని స్పష్టం పార్టీ నేతలకు చంద్రబాబ నాయుడు మరోమారు స్పష్టం చేశారు. నేను ఈ విషయాన్ని చెప్తే వైసీపీకి ఓటు వేసిన వారికి పథకాలు ఇవ్వొద్దని చెప్పినట్లు ఆ పార్టీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్న ఆయన.. సంక్షేమ కార్యక్రమాల అమల్లో వివక్ష ఉండదు.. పార్టీలకు అతీతంగా పథకాలు అందజేస్తున్నాం.. సంక్షేమ పథకాలు వేరు, రాజకీయ పరమైన సంబంధాలు వేరన్నారు. వైసీపీ వారిని దరిచేరనివ్వొద్దని సూచించారు.. మరోవైపు, నామినేటెడ్



పదవుల భర్తీకి కసరత్తు చేస్తున్నాం. పేర్లను సిఫారసు చేయకుండా కొంతమంది నేతలు ఆలస్యం చేస్తున్నారని.. వీలైనంత త్వరగా పార్టీ కోసం కష్టపడిన వారి వివరాలను నామినేటెడ్ పదువుల కోసం అందించాలి. సరైన వ్యక్తులను సరైన పదవుల్లో నియమిస్తాం.. రాష్ట్రం వ్యాప్తంగా 21 ప్రధాన దేవాలయాలకు ఛైర్మన్‌లను నియమిస్తాం అని అన్నారు.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు, నేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.. ఈ సందర్భంగా కీలక ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం.. పాలనలో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయన్న ఆయన.. జిల్లాల్లో ఇంఛార్జ్ మంత్రులు తప్పనిసరిగా పర్యటించాలని స్పష్టం చేశారు.. అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాలపై అధికారులతో సమీక్షలు నిర్వహించాలి. జిల్లాలకు వెళ్లే సమయంలో ఆయా జిల్లా కో-ఆర్డినేటర్‌లు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు మంత్రులు సమాచారం అందించాలి. గ్రూపు రాజకీయాలకు ఎక్కడా తావు ఇవ్వకూడదు. జిల్లా ఇంఛార్జ్ మంత్రులు వారి జిల్లాల్లో ఫోకస్ పెట్టాలి. పర్యటనల సంఖ్య పెరగాలి. కార్యకర్తలు, నాయకులతో మమేకమవ్వడంతోపాటు జిల్లా పార్టీ కార్యాలయానికి తప్పకుండా వెళ్లాలని ఆదేశించారు.నామినేటెడ్ పదువుల కోసం 60 వేల దరఖాస్తులు వచ్చాయి.. అన్నింటినీ నిశితంగా పరిశీలిస్తున్నాం. పదువులు తీసుకున్నట్లు కాదు? ఎన్నికల్లో ప్రభావం చూపించాలని సూచించారు. మొదటిసారే పదవులు రాలేదని

2 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## తెలంగాణ గ్రూప్-3 ఫలితాలు విడుదల

మధ్యాహ్నం ప్రకటించింది. అలాగే, గ్రూప్-3 పరీక్ష తుది కీ, మాస్టర్ క్వశ్చన్ పేపర్లతో పాటు ఓఎంఆర్ షీట్లను డౌన్‌లోడ్ కోసం అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. రాష్ట్రంలో 1,365 గ్రూప్-3 ఉద్యోగాలకు 5,36,400 మంది దరఖాస్తు చేసుకోగా, గతేడాది నవంబర్ 17, 18 తేదీల్లో మూడు పేపర్లుగా జరిగిన ఈ పరీక్షలకు కేవలం 50.24 శాతం మంది మాత్రమే హాజరయ్యారు. ఇటీవల ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మార్చి 10, 11 తేదీల్లో గ్రూప్- 1, గ్రూప్ -2 ఫలితాలను టీజీపీఎస్సీ తాజాగా గ్రూప్-3 ఫలితాలను విడుదల చేసింది. అలాగే, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులకు నిర్వహించిన పరీక్షల తుది ఫలితాలను మార్చి 17న, ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ఉద్యోగ పరీక్షల తుది ఫలితాలను మార్చి 19న ప్రకటించనున్నారు.

# 400 ఎకరాల భూమినిద వేలంపాట వేస్తే ఖబడ్దార్

**హైదరాబాద్,మార్చి14( వెలుతురు):**

గచ్చిబౌలిలోని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో ఉన్న 400 ఎకరాల భూమిని వేలంపాట వేస్తే ఖబడ్దార్ అని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు, ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆల్ ఇండియా ఓబిసి స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు జి.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో వివిధ విద్యార్థుల సంఘాలతో శుక్రవారం కాచిగూడలోని అభినందన హోటల్లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ.. ప్రజల ఆస్తులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో అమ్మరాదని, వేలంపాటలో పాల్గొని భూములు కొనుగోలు చేయరాదని, కొన్నవారు తిరిగి వారి దగ్గర నుండి స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. ప్రభుత్వ వేలం భూముల వేలం పాటలలో ఎవరు పాల్గొనరాదని విజ్ఞప్తి చేశారు. ఒకవేళ వేలంలో పాల్గొని భూములను కొనుగోలు చేస్తే, వారి దగ్గర నుండి విద్యార్థి సంఘాలతో కలిసి స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం వాగ్దానం చేసిన 2,324.05 ఎకరాలను హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి బదిలీ చేయాలని సూచించారు. రాష్ట్రంలో 295 గురుకుల హాస్టల్స్ ఉన్నాయని, వాటిలో ఒక్కటి కూడ సొంత భవనం లేదని, వెంటనే సొంత భవనాలను నిర్మించి ప్రభుత్వ నిజాయితీని చాటుకోవాలని డిమాండ్ చేశారు. భూముల విషయంపై రాష్ట్రపతి, ప్రధాన మంత్రికి త్వరలో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. భావితరాల కోసం ప్రభుత్వం కోరారు. ఈ కార్యక్రమంలో కోలా జనార్ధన్, మురళీకృష్ణ యాదవ్, శివ కుమార్ యాదవ్, డి.అభినీష్, నందగోపాల్, ఉదయ్ నేత, రాజు నేత, మణికంత, రవి యాదవ్, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజాప్రతినిధులను అవమానిస్తున్న టిటిడి


**తిరుమల,మార్చి14( వెలుతురు):**

తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అనుమతించకపోతే, రాష్ట్రంలోని అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు కలిసి తిరుమలలో టీటీడీ అధికారులతో తేల్చుకుంటామని మెదక్ ఎంపీ, బీజేపీ నేత రఘునందన్ రావు హెచ్చరించారు. ఇది తెలంగాణ ప్రాజప్రతినిధులను అవమానించడమేనని అన్నారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖల ద్వారా భక్తులకు దర్శన అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం తిరుమల శ్రీవారిని వీఐపీ బ్రేక్ దర్శనం ద్వారా దర్శించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడిన రఘునందన్ రావు, వేసవి సెలవుల్లో అధిక సంఖ్యలో భక్తులు తిరుమలకు వచ్చేందున, తమ సిఫార్సు లేఖల ద్వారా వీరికి దర్శన అవకాశాన్ని కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. టీటీడీ బోర్డు ఇప్పటికే ఫిబ్రవరి 1వ తేదీ నుంచి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను ఆమోదిస్తామని ప్రకటించిందని గుర్తు చేశారు. అంతేకాకుండా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 294 మంది ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలను అంగీకరించిన టీటీడీ, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎమ్మెల్యేలకే ఈ సదుపాయాన్ని పరిమితం చేయడం అన్యాయం అని అన్నారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలను సమానత్వంతో అంగీకరించాలని, ఎలాంటి వివక్ష చూపకూడదని కోరారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా జోక్యం చేసుకుని, తెలంగాణ ప్రజాప్రతినిధులకు కూడా ఆంధ్రప్రదేశ్ ప్రజాప్రతినిధులతో సమానంగా ప్రాధాన్యత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# పుష్కరోత్సవంలో పవన్ గర్జన..

నిలబడ్డాం.. పార్టీని నిలబెట్టాం. మనం నిలదొక్కుకోవడమే కాకుండా.. 40 ఏళ్ల టీడీపీని కూడా నిలబెట్టాం. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో 21 మంది ఎమ్మెల్యేలు, పార్లమెంట్‌లో ఇద్దరు ఎంపీలతో అడుగు పెట్టాం. దేశం మొత్తం మనవైపు చూసేలా 100 శాతం స్ట్రైక్ రేట్‌తో అద్భుతమైన విజయాన్ని సాధించాం, ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని నిలబెట్టాం. ఈరోజు జయకేతనం ఎగురవేస్తున్నాం. దాశరథి సాహిత్య చదివి ప్రభావితుడయ్యానని అన్నారు. "రుద్రవీణను వాయిస్తాను.. అగ్ని ధారలను కురిపిస్తాను" అనే మాటల సత్యాన్ని మనం నిరూపించాము. దాష్టీక ప్రభుత్వాన్ని దించి, కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారు.

# సంక్షేమ పథకాల్లో ఎక్కడా వివక్ష లేదు



అనుకోవద్దు? రెండేళ్ల పదవీకాలం ముగిసిన తర్వాత మిగిలినవారికి అవకాశాలు కల్పిస్తామన్న ఆయన.. ఇప్పటికే పదవులు తీసుకున్న వారి ప్రతిభను పర్యవేక్షిస్తున్నాం అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంత జాగ్రత్తగా ఉన్నామో ఇప్పుడూ అంతే హుందాగా వ్యవహరించాలి. ప్రజలకు ఆమోదయోగ్యమైన పరిపాలన మనం అందించాలి. సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించడం మన విధానం. పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రతి గ్రామంలో అమలు చేసేందుకు ఎమ్మెల్యేలు, నేతలు చొరవ తీసుకోవాలి. 2 కిలోవాట్‌ల రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకునే బీసీలకు రూ.20 వేల సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం తరపున అదనంగా అందిస్తాం. కేంద్రం ఇచ్చే రాయితీతో కలిపి బీసీలకు రూ.80 వేల మేర రాయితీ వస్తుంది. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఏర్పాటు చేస్తాం. ఒక్కో నియోజకవర్గంలో కనీసం 10 వేల రూఫ్‌టాప్‌ల ఏర్పాటే లక్ష్యం పెట్టుకోవాలన్నారు.. ప్రతి ఎమ్మెల్యే అసెంబ్లీలో, ఎంపీలు పార్లమెంట్‌లో మీ నియోజకవర్గ సమస్యలను లేవనెత్తి సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి. మూడు పార్టీల నేతలను, కార్యకర్తలను కలుపుకుని ప్రజాప్రతినిధులు ముందుకెళ్లాలని సూచించారు. పాలనలో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయని తెలిపారు. జిల్లాల్లో ఇన్‌చార్జ్ మంత్రులు తప్పనిసరిగా పర్యటించాలని ఆదేశించారు. అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాలపై అధికారులతో సమీక్షలు నిర్వహించాలని సీఎం చంద్రబాబు సూచించారు. జిల్లాలకు వెళ్లే సమయంలో ఆయా జిల్లా కో-ఆర్డినేటర్‌లు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు మంత్రులు సమాచారం అందజేయాలని సీఎం చంద్రబాబు అన్నారు. గ్రూపు రాజకీయాలకు ఎక్కడా తావు ఇవ్వకూడదని ఆదేశించారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రులు వారి జిల్లాల్లో ఫోకస్ పెట్టాలని.. పర్యటనల సంఖ్య ఇంకా పెరగాలని సూచించారు. కార్యకర్తలు, నాయకులతో మమేకమవ్వడంతోపాటు జిల్లా పార్టీ కార్యాలయానికి తప్పకుండా వెళ్లాలని సూచించారు.

# నోరు అదుపులో పెట్టుకోకుంటే జగన్‌కు పట్టిన గతే

- **కనీసం ప్రతిపక్షహోదా కూడా దక్కలేదు**
- **ప్రజల సంక్షేమమే పవన్ కళ్యాణ్ లక్ష్యం**
- **రాబోయే 20 ఏళ్లలో ఎపి స్వర్ణయుగం సాధిస్తుంది**
- **పిఠాపురం జనసేన జయకేతన సభలో నాగబాబు**

**పిఠాపురం,మార్చి14( వెలుతురు):**

పిఠాపురం ప్రజలు, జన సైనికులకు రుణపడి ఉన్నామని జనసేన ముఖ్యనేత, ఇటీవలే ఎమ్మెల్సీగా ఎన్నికైన నాగబాబు అన్నారు. జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాకినాడ జిల్లా పిఠాపురం సమీపంలోని చిత్రాడలో ఏర్పాటు చేసిన 'జయ కేతనం' సభలో నాగబాబు మాట్లాడుతూ.... 'నాయకులు మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఏం జరుగుతుందో చూశాం. నోటిదురుసు ఉన్న నేతకు ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. రాజకీయాల్లో జాగ్రత్తగా మాట్లాడాలని పవన్ చెప్పారు. జగన్ లాంటి హాస్యనటులు ఎన్నో కలలు కన్నారు. మరో 20 ఏళ్ల వరకు జగన్ కలలు కంటూనే ఉండాలని నా సలహా అంటూ చలోక్తులు విసిరారు. జనసేన నేతలు, కార్యకర్తలు, వీర మహిళలకు జనసేన 12వ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపారు.అధికారం వచ్చింది కదా అని నేతలెవరూ ఇష్టం వచ్చినట్లు మాట్లాడొద్దని సలహా ఇచ్చారు. పవన్ కల్యాణ్ క్రమశిక్షణ కలిగిన నేత. 12 ఏళ్ల ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులు ఆయన ఎదుర్కొన్నారు. పిఠాపురంలో ఘన విజయం సాధిస్తామని పవన్‌కు ముందే తెలుసు.



రాబోయే 20 ఏళ్లలో ఆంధ్రప్రదేశ్ స్వర్ణయుగం చూడబోతోంది. పదవులు వచ్చినా, రాకపోయినా ఆయనకు సేవలు చేస్తాం. ప్రజలు బాగోగులు చూసే వ్యక్తి పవన్. అడగకుండానే వరాలు ఇచ్చేది వ్యక్తి పవన్. జనసేనకు ప్రాణవాయువు కార్యకర్తలు, వీర మహిళలు. పవన్‌లా గొప్ప వ్యక్తి కావాలి.. లేకుంటే ఆయనకు అనుచరుడిగా ఉండాలని' చెప్పారు.ప్రజల బాగోగులు చూసే వ్యక్తి పవన్ కల్యాణ్. అలాంటి ఒక గొప్ప వ్యక్తిగా కావాలి.. లేకుంటే ఆయనకు అనుచరుడిగా ఉండాలి. వచ్చే రెండు, మూడు తరాల గురించి ఆలోచించే వ్యక్తి పవన్. దేవుడు అడిగితేనే వరాలిస్తాడు.. కానీ, ఆయన అడగకుండానే వరాలిస్తారు. నాకు ఎమ్మెల్సీ అవకాశం ఇచ్చిన పవన్‌కు కృతజ్ఞతలు. జనసైనికుడిని అని చెప్పుకొనేందుకు గర్వ పడుతున్నా. పిఠాపురంలో పవన్ విజయానికి తానే కారణమని ఎవరైనా అనుకుంటే అది వారి కర్మ' అని నాగబాబు అన్నారు. సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు. ఈ సందర్భంగా 12 ఏళ్ల జన సేన ప్రస్థానంపై ప్రత్యేకంగా రూపొందించిన డాక్యుమెంటరీని వేదికపై ప్రదర్శించారు. జనసేన పార్టీకి చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు, పవన్ అభిమానులు భారీగా తరలివచ్చారు. లక్షలాదిగా తరలివచ్చిన కార్యకర్తల కోసం ప్రత్యేక గ్యాలరీలను పార్టీ వర్గాలు ఏర్పాటు చేశాయి. ఒక్కో గ్యాలరీలో సుమారు 2,500 మంది కూర్చొనేలా సిద్ధం చేశారు. అయినా భారీగా కార్యకర్తలు తరలిరావడంతో సభా ప్రాంగణం బయటే పెద్దఎత్తున అభిమానులు, కార్యకర్తలు నిలిచిపోయారు.

# పాఠశాలల పిల్లలను టార్గెట్ కిలేడీ

- **మత్తు మందు ఇచ్చి మృగాళ్లకు అప్పజెప్పుతున్న వైనం**
- **పోలీసుల విచారణలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి...**

**వరంగల్,మార్చి14( వెలుతురు):**

వరంగల్‌లో ఓ కిలేడీ అమాయక ఆడపిల్లలే లక్ష్యంగా ఆమె చేసిన ఘోరాలు సినీ స్టోరీని తలపిస్తున్నాయి. మత్తుమందులకు అలవాటు పడి ముఠాగా ఏర్పడిన వారంతా చేసిన అకృత్యాలు పోలీసులనే అవాక్కయ్యేలా చేస్తున్నాయి. వారు చేసిన దారుణాలు తెలుసుకుంటే ఆడపిల్లలను పాఠశాలలకు పంపాలంటేనే భయం వేస్తుంది. హనుమకొండ జిల్లా దామెర మండలానికి చెందిన ఓ కిలాడీ లేడీ కొంతకాలంగా వరంగల్ మిల్స్ కాలనీలో నివాసం ఉంటోంది. డ్రగ్స్‌కు బానిసైన సదరు మహిళ తనతోపాటు డ్రగ్స్‌కు అలవాటు పడిన ఓ అమ్మాయి, నలుగురు యువకులతో కలిసి ముఠా ఏర్పడింది. ఈజీ మనీ కోసం అలవాటు పడిన వారంతా పాఠశాల బాలికలే లక్ష్యంగా దారుణాలకు పాల్పడ్డారు. వరంగల్‌లోని సంపన్నుల కాలనీలు, కార్పొరేట్ పాఠశాలల వద్ద రెక్కీ నిర్వహించే కిలేడీ స్కూళ్లకు వెళ్లే బాలికలతో పరిచయం పెంచుకునేది. అలా ఎంపిక చేసుకున్న బాలికలకు రోజూ మాటలు కలిపి తాను మంచిదాన్నని నమ్మించేది. బాగా పరిచయం ఏర్పడిన తర్వాత బయటకు వెళ్దామని చెప్పి కిడ్నాప్ చేసేది. అనంతరం బాలికలకు మత్తు పదార్థాలు ఇచ్చి అప్పటికే తన గ్యాంగ్‌కు టచ్లో ఉన్న మానవ మృగాలకు వారిని అప్పగించేది. వారంతా డ్రగ్స్ మత్తులో ఉన్న బాలికపై అత్యాచారం చేసి కామవాంఛలు తీర్చుకునే వారు. అనంతరం బాలికను తిరిగి ఆ మహిళకు అప్పగించేవారు. ఈ విధంగా బాలికలను వివిధ జిల్లాలకు సైతం కిలేడీ తిప్పేదని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలోనే








రెండ్రోజుల క్రితం మిల్స్ కాలనీలో ఓ బాలిక కిడ్నాప్ అయ్యింది. చిన్నారి తల్లిదండ్రులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే రెండ్రోజుల తర్వాత బాలిక తనంతట తానే ఇంటికి వచ్చేసింది. ఈ విషయం పోలీసులకు తెలపగా బాలికను ఆరా తీశారు. నిన్ను ఎవరు తీసుకెళ్లారు, ఎక్కడికి తీసుకెళ్లారంటూ పలు ప్రశ్నలు సంధించారు. ఓ మహిళ తనకు కొన్ని రోజుల క్రితం పరిచయం అయ్యిందని, బయటకు వెళ్దామని చెప్పి తీసుకెళ్లిందని వెల్లడించింది. అనంతరం మత్తుమందు ఇచ్చిందని ఆ తర్వాత ఏం జరిగింతో తెలియదంటూ చెప్పుకొచ్చింది. ఈ మేరకు సదరు బాలికను ఆస్పత్రికి తీసుకెళ్లిన ఖాకీలు వైద్య పరీక్షలు చేయించారు. దీంతో డ్రగ్స్ పాజిటివ్‌గా తేలింది. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు కిలేడీ గ్యాంగ్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. వీరి ఆకృత్యాలు తెలుసుకున్న బాలికల తల్లిదండ్రులు భయంతో వణికిపోతున్నారు. ఒంటరిగా పిల్లలను పాఠశాలలకు పంపించాలంటేనే బెంబేలెత్తుతున్నారు. ఒక్క వరంగల్ నగరమే కాకుండా తెలంగాణ వ్యాప్తంగా ఇలాంటి గ్యాంగ్?లు ఇంకేమైనా ఉన్నాయా? అనే ఆలోచనలో పడ్డారు. ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి గ్యాంగ్?లను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# సెకీ ఒప్పందాన్ని కొనసాగించడం దుర్మార్గం

- **అవినీతికి పాతరేయకుండా పెద్దపీట వేస్తా**
- **సిఎం చంద్రబాబు తీరుపై సిపిఎం మండిపాటు**

**విజయవాడ,మార్చి14( వెలుతురు):**

లక్షా పదివేల కోట్ల రూపాయల విద్యుత్ భారం మోపే అవినీతికర సెకీ ఒప్పందాన్ని రద్దు చేయాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ మరోసారి డిమాండ్ చేసింది. ఒప్పందాన్ని రద్దు చేయబోమని, కొనసాగిస్తామని ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ప్రకటించడాన్ని సిపిఐ(యం) తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ మేరకు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పత్రికా ప్రకటనను విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వ ఒత్తిడి మేరకు గతంలో వైసిపి ప్రభుత్వం సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకీ) ద్వారా అదానీ సంస్థల నుండి 7 వేల మెగావాట్ల విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని చేసుకున్నది. ఆనాటి ప్రభుత్వ పెద్దలకు 1750 కోట్ల రూపాయల ముడుపులిచ్చి ఈ ఒప్పందం చేసుకున్నట్లు అమెరికా కోర్టులలో సాక్షాధారాలతో విచారణ జరుగుతున్నది. అనేక ఆధారాలు బట్టబయలు అయ్యాయి. గత ప్రభుత్వం పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడి కేంద్రం అండతో రాష్ట్ర ప్రజలకు తీరని నష్టం చేసే ఈ ఒప్పందాన్ని రద్దు చేయాల్సిన కూటమి ప్రభుత్వం రద్దు చేయకపోగా కొనసాగించడం ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడాన్ని ఆమోదించడమే అవుతుంది. గత కొద్ది నెలలుగా ఆలోచిస్తున్నామని, న్యాయ నిపుణులతో మాట్లాడుతున్నామని సన్నాయి నొక్కులు నొక్కిన ముఖ్యమంత్రి నేడు బహిరంగంగా ఒప్పందం కొనసాగిస్తామని ప్రకటించడం శోచనీయం. ఒప్పందం రద్దు చేస్తే పెనాల్టీలు కట్టవలసి వస్తుందని ముఖ్యమంత్రి చెప్పటం వాస్తవ విరుద్ధం. ప్రపంచంలో శ్రీలంక, బంగ్లాదేశ్ తో సహా అనేక దేశాలు అదానీ సంస్థలతో ఒప్పందాలు రద్దు చేసుకున్నాయి. కూటమి ప్రభుత్వం కూడా అనేక కాంట్రాక్టులను తిరగ దోడిరది. కానీ కేంద్రానికి, అదానీకి లొంగిపోయి ఈ ఒప్పందాన్ని కొనసాగించడం రాష్ట్ర ప్రజలకు, విద్యుత్ రంగానికి తీరని హాని కలిగిస్తుంది. ఒప్పందాన్ని రద్దుచేసి ప్రజల్లో విశ్వాసం కల్పించాల్సింది పోయి కార్పొరేట్లకు విశ్వాసం కల్పించే చర్యలకు ప్రభుత్వం పూనుకోవడం సిగ్గుచేటు. అదానీ ఒప్పందం విషయంలో కేంద్రంలోని బిజెపి గతంలో ప్రభుత్వంలో వున్న వైసిపి, నేడున్న టిడిపి, జనసేన కూటమి ఒకే దారిలో నడుస్తున్నాయి. అవినీతిని బయటికి తీస్తానన్న ముఖ్యమంత్రి గత ప్రభుత్వ అవినీతిని కాపాడటానికి పూనుకోవటం వారి ద్వంద వైఖరికి నిదర్శనం. ఈ ఒప్పందాన్ని రద్దు చేయాలని గతంలో ప్రతిపక్షంలో ఉండగా నేటి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ హైకోర్టులో పిల్ కూడా వేశారు. నేడు కూటమి ప్రభుత్వం మాట మార్చి అదానీ, జగన్మోహన్ రెడ్డి అవినీతిని కాపాడుతున్నది. మరోవైపు నిన్న శాసన సభలో లోకేష్ జగన్ అవినీతిని కూకటి వేళ్ళతో పెకిలిస్తామని గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉంది. ఇప్పటికైనా ముఖ్యమంత్రి, కూటమి ప్రభుత్వం తమ వైఖరి మార్చుకోవాలి. రాష్ట్రానికి హానిచేసే అదానీ, సెకీ ఒప్పందాన్ని రద్దు చేయాలి. అవినీతి ఒప్పందాలపై విచారణ చేయాలని' సిపిఐ(యం) డిమాండ్ చేసింది.

# పాక్ మసీదులో పేలుడు

## పలువురికి గాయాలు

**ఇస్లామాబాద్,మార్చి14( వెలుతురు):**

బలోచిస్థాన్‌లో బీఎల్‌ఏ ఉగ్రవాదులు రైలు హైజాక్ చేసి పదుల సంఖ్యలో ప్రయాణికులను ఊచకోత కోసిన ఘటన ఇంకా సద్దుమణగక ముందే పాకిస్థాన్‌లో రంజాన్ పండుగ వేళ మరో దుశ్చర్య చోటుచేసుకుంది. ఖైబెర్ ఫఖ్తూంక్వా ప్రావిన్స్‌లోని సౌత్ వజిరిస్థాన్ మసీదులో శుక్రవారం ప్రార్థనల సందర్భంగా మధ్యాహ్నంపేలుడు చోటుచేసుకుంది. ఈ పేలుడులో చిన్నపిల్లలతో సహా నలుగురు గాయపడ్డారు. రాజకీయ పార్టీ జమాయిత్ ఉలేమా ఇస్లామ్ నేత అబ్దుల్లా నదీమ్‌ను టార్గెట్‌గా చేసుకుని ఈ పేలుడుకు అగంతకులు పాల్పడినట్టు అధికారులు చెబుతున్నారు. పేలుడు ఘటనలో అబ్దుల్లా నదీప్ తీవ్రంగా గాయపడటంతో అతన్ని, ఇతర క్షతగాత్రులను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని విచారణ చేపట్టారు. కాగా, ఈ ఘటనకు తామే బాధ్యులమని



ఇంతవరకూ ఏ ఉగ్రవాద సంస్థ ప్రకటించలేదు.గత నెలలో నౌషెరా జిల్లాలోని దారుల్ ఉలూమ్ హఖ్కాని సెమినరీ జరుగుతుండగా ఆత్మాహుతి దాడి జరిగింది. ఈ దాడిలో జేయూఐ-ఎస్ నేత మౌలానా హమిదుల్ హఖ్ హుఖ్కాని సహా ఆరుగురు మరణించగా, 15 మంది గాయపడ్డారు. దీనికి ముందు 2023 జనవరి 30న పెషావర్ పోలీస్ లైన్స్ ఏరియాలో జరిగిన బాంబు పేలుడులో 59 మంది మృతి చెందగా, 157 మంది గాయపడ్డారు.

# ఈ నెల 16 న జరిగే 5 కే రన్

- అవనీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 5 కే రన్
- కార్య క్రమంలో పాల్గొనున్న మహేష్ కుమార్ గౌడ్, మధు యాష్కీ గౌడ్ లు



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 14:**
అవనీ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు శిరీష సత్తూర్ గౌడ్ ఆధ్వర్యంలో మార్చి 16వ తేదీన నిర్వహించే 5కే రన్ కార్యక్రమం లో పాల్గొనాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ ను కలిసి అవ్వనించారు, 5 కే రన్ కార్య క్రమంలో ముఖ్య అతిథిలుగా టీపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ,మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ లు రానున్నారని ఆమె తెలిపారు, అయితే ఈ 5 కే రన్ కార్య క్రమం లో పాల్గొనాలని ఆమె వారిని ముఖ్య అతిథిలుగా ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలోనే ఆమె వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. మహిళలకు అన్ని రంగాలలో పెద్దపీట వేస్తూ, మహిళలకు ప్రతి చోట గౌరవించాలని, విలువ ఇవ్వాలని, వారి అభ్యున్నతి కొరకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరుకుంటూ మార్చి 16వ తేదీన శ్రీమతి శిరీష సత్తూర్ ఆధ్వర్యంలో జరుగుతున్న 5K రన్ కార్యక్రమానికి అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ బొమ్మ , మాజీ ఎంపీ మధు యాస్కీగౌడ్ పిలుపునిచ్చారు.రి

# ఎల్ బి నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులతో హెూలీ వేడుకలు



**వెలుతురు, ఎల్ బి నగర్, మార్చి 14:**
హెూలీ పండుగ సందర్భంగా శుక్ర వారం నాడు రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ ఎమ్మెల్యే శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి తన నివాసంలో ఉత్సాహంగా హెూలీ పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు హెూలీ పర్వదినం శుభాకాంక్షలు తెలుపుతూ, సమాజంలో ప్రేమ, సౌభ్రాతృత్వం, ఐక్యత చాటేలా హెూలీ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు ,ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.

# ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేసినా రూపాయి తేలేదు

- రేవంత్ ఢిల్లీ పర్యటనలపై కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్,మార్చి14( వెలుతురు):**





తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే ఢిల్లీ పర్యటనలు చేసినా రాష్ట్రానికి ఎటువంటి నిధులు తీసుకురాలేకపోతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం పదవి చేపట్టినప్పటి నుంచి రేవంత్ రెడ్డి మొత్తం 39 సార్లు ఢిల్లీకి వెళ్లినప్పటికీ, రాష్ట్రాభివృద్ధికి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేకపోయారని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ తీరు 'గల్లీలో హోదా మరిచి తిట్లు, ఢిల్లీలో చిట్‌చాట్లు' అన్నట్లు ఉందని, తన కార్యాలయం దాటి బయటకి రావడానికైనా తడబడే రేవంత్ ఢిల్లీలో మాత్రం మాటలతో కోటలు కట్టే ప్రయత్నం చేస్తున్నారని సెటైర్ వేశారు. ఈ మేరకు ఇవాళ కేటీఆర్ తన ట్విట్టర్ ఖాతాలో పలు ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో సాగునీటి సమస్య తారాస్థాయికి చేరుకున్నా, పంటలు ఎండిపోతున్నా, రైతులు బిక్కుబిక్కుమంటూ విలవిలలాడుతున్నా సీఎం కనీసం సమీక్ష సమావేశం కూడా నిర్వహించకుండా ఢిల్లీకి వరుసగా పర్యటనలు నిర్వహించడం సరికాదని ఆయన మండిపడ్డారు. రాహుల్ గాంధీతో రేవంత్ రెడ్డి వ్యక్తిగత సంబంధాల గురించి తెలంగాణ ప్రజలకు ఎలాంటి అవసరం లేదని, మీ సంబంధం మీకే, దాని వల్ల తెలంగాణ ప్రజలకు ఏ మేలు జరుగుతుందో చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు గత ఎన్నికల్లో మీ పార్టీకి ఓటు వేసి మోసపోయామని ఇప్పుడు గ్రామా గ్రామాన, గల్లీ గల్లీల్లో తీవ్ర అసంతృప్తితో బయటపడుతున్నారు. అయితే, ప్రజల వాస్తవ సమస్యలపై స్పందించాల్సిన సీఎం మాత్రం తమ బాధలను పట్టించుకోకుండా ఢిల్లీ చుట్టూ తిరుగుతూ రాజకీయ లబ్ధిపొందే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. 'ముఖం బాగోలేక అద్దం పగలగొట్టినట్లు, పాలన చేయలేక పాతగజ్జెలు మోగించినట్లు హామీలు అమలు చేయక, గాలిమాటలతో రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు,' అంటూ కేటీఆర్ ఘాటుగా విమర్శించారు. చివరగా, 'జాగో తెలంగాణ జాగో' అంటూ ప్రజలను అప్రమత్తం చేయాలని తన ట్వీట్‌లో పిలుపునిచ్చారు.

# బీటీ రోడ్డు ను ప్రారంభించిన ఎంపీ ,ఎమ్మెల్యే లు

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 14:**
సూర్యాపేట్ జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం, శాలిగౌరారం మండలంలోని మాధారం నుండి ఇటుకులపహాడ్ గ్రామానికి రూ. 3 కోట్ల 50 లక్షల తో నిర్మించిన బీటి రోడ్డును తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ తో కలిసి యాదాద్రి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి శుక్ర వారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందల సమేల్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు , ఇటుకులపహాడ్ గ్రామానికీ బీటీ రోడ్డు కావాలని గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ధర్నా చేస్తే అరెస్టు చేసి కేసు కూడా పెట్టారు. కానీ, రోడ్డు మాత్రం వేయలేదు. ఇప్పుడు మన ప్రజా ప్రభుత్వంలో రూ. మూడున్నర కోట్లతో రోడ్ మంజూరు అవ్వడం ఆనందంగా ఉందని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే సమేల్ లు తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న రోడ్లు తో ప్రజలకు ఎంతో రవాణా సదుపాయం కలుగుతుందని తెలిపారు, అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను ప్రతి నియోజకవర్గంలో నిర్వహిస్తామని తెలిపారు,



# ఆ ముగ్గురు ఎమ్మెల్యేలు బ్యాక్ టూ పెవిలియన్

**హైదరాబాద్, మార్చి 14, ( వెలుతురు)**
తెలంగాణ పాలిటిక్స్‌లో ఆసక్తికర ఇన్సిడెంట్స్ చోటు చేసుకుంటున్నాయి. అసెంబ్లీలోని బీఆర్ఎస్ఎల్పీ ఆఫీసులో ఉన్న గులాబీ బాస్ కేసీఆర్‌ను..పటాన్‌చెర్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కలిశారు. తన తమ్ముడి పెళ్లికి రావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. అయితే ఇన్విటేషన్ కార్డు ఇచ్చేందుకే కలిసినా గూడెం తిరిగి బీఆర్ఎస్‌లోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది.కారు గుర్తు మీద గెలిచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన గూడెం మహిపాల్‌రెడ్డికి పటాన్‌చెరులో పరిస్థితులు అంతగా అనుకూలించడం లేదట. లోకల్ కాంగ్రెస్ లీడర్లను గూడెం అసలు పట్టించుకోవడం లేదట. కాంగ్రెస్ పార్టీ విధానాలపై ఆయన అసంతృప్తిగా ఉన్నారన్న చర్చ జరుగుతోంది.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ ఫోటో పెట్టుకోలేదని లోకల్ కాంగ్రెస్ లీడర్లు ఆ మధ్య రచ్చ చేశారు. ఇంకా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫోటోనే ఉందని హంగామా సృష్టించారు. గూడెం



మాత్రం బరాబర్ కేసీఆర్ ఫోటో పెట్టుకుంటా అంటూ స్టేట్ మెంట్ ఇచ్చేశారు. అంతేకాదు వివాహాలు, విందు కార్యక్రమాలకు వెళ్ళినప్పుడు పిచ్చాపాటిగా గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతున్న మాటలు హాట్ టాపిక్ అవుతున్నాయి.ఏదో కాంగ్రెస్‌లో చేరాను కానీ బీఆర్ఎస్‌లోనే ఉన్నానని అంటున్నారట గూడెం. దీనికి తోడు కాంగ్రెస్ పార్టీ తీసుకొనే కార్యక్రమాలకు ఆయన డుమ్మా కొడుతున్నారు. కాంగ్రెస్ ఓ పార్టీనా అంటూ గూడెం చేసిన కామెంట్స్ కూడా దుమారం లేపుతున్నాయి. ఇలా ఆయన మనసు బీఆర్ఎస్ వైపు లాగుతోందన్న చర్చ జరుగుతోంది. త్వరలోనే గూడెం మహిపాల్‌రెడ్డి తిరిగి కారు ఎక్కుతారని అంటున్నారు.ఆయనే కాదు మరొకరిద్దరు ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ పార్టీలో అసంతృప్తిగా ఉన్నారట. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అయితే..ఏకంగా తాను కాంగ్రెస్‌లో చేరలేదంటూ పోలీస్ కంప్లైంట్ ఇచ్చారు. ఆ మధ్య అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి కనిపించారు. దీంతో కృష్ణమోహన్‌రెడ్డి తిరిగి బీఆర్ఎస్ గూటికి చేరారన్న ప్రచారం జరిగింది. ఆయనకు లోకల్‌గా జడ్పీ ఛైర్మన్ సరిత తిరుపతయ్యతో పొసగడం లేదట.మొన్నటి ఎన్నికల్లో కృష్ణమోహన్‌రెడ్డిపై కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు సరిత. బీఆర్ఎస్ నుంచి గెలిచిన కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్ గూటికి చేరడంతో ఇద్దరి మధ్య ఉప్పు నిప్పుగా ఉందట వ్యవహారం. సేమ్ టైమ్ సుప్రీంకోర్టులో ఉన్న అనర్హత కేసు కూడా భయపెడుతోందట. కాంగ్రెస్ పెద్దల తీరుపై ఆయన అసంతృప్తిగా ఉన్నారట. చేరే వరకు ఎన్నో హామీలిచ్చి..ఇప్పుడు కనీసం అపాయింట్ మెంట్ కూడా ఇవ్వడం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారట. దాంతో కృష్ణమోహన్‌రెడ్డి తిరిగి బీఆర్ఎస్ గూటికి చేరుతారన్న ప్రచారం జరుగుతోంది.మరో ఎమ్మెల్యే దానం నాగేందర్..ఆ పది మందిలో అందరి కంటే ముందే కాంగ్రెస్‌లో చేరారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా సికింద్రాబాద్ నుంచి కంటెస్ట్ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత ఆయన రేవంత్ సర్కార్‌పై అసంతృప్తి రాగం వినిపిస్తున్నారు. హైడ్రా విషయంలో అయితే ఓపెన్‌గానే తన వైఖరేంటో చెప్తూ..కూల్చివేతలను అడ్డుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేస్తున్నారు.రాజకీయ వర్గాల్లో సంచలనం రేపిన ఫార్ములా ఈ కార్ రేస్‌పై దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశం అయ్యాయి. ఈ కార్ రేస్‌తో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరిగిందని చెప్పారు దానం. అల్లు అర్జున్ అరెస్ట్‌ను కూడా



ఖండించారు. కేసీఆర్‌ను కూడా పొగడ్తలతో ముంచెత్తారు దానం. కొన్ని రోజులుగా సైలెంట్‌గా ఉన్న దానం తిరిగి బీఆర్ఎస్‌కు టచ్‌లోకి వెళ్లారన్న ప్రచారం జరుగుతోంది.సుప్రీంకోర్టు తీర్పు వస్తే ఫస్ట్ వేటు పడేది దానం మీదేనని అందరూ భావిస్తున్నారు. పైగా కాంగ్రెస్‌లోనే ఉంటే బైపోల్స్ వస్తే తనకు టికెట్ కూడా దక్కదని.. బీఆర్ఎస్‌లోకి వెళ్లడమే బెటర్ అనుకుంటున్నారట దానం. ఒకవేళ ఆయన వస్తానంటే బీఆర్ఎస్ చేర్చుకుంటుందా లేదా అన్నదే పెద్ద క్వశ్చన్‌గా మారింది.కాంగ్రెస్ పార్టీలోకి ఎంట్రీ అదుర్స్ అనిపించినా..కంటిన్యూ అవడం కష్టంగా ఉందట. ఓవైపు కాంగ్రెస్ పెద్దలు తమకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం లేదన్న అసంతృప్తి, మరోవైపు అనర్హత గుబులు..ఇంకోవైపు నియోజకవర్గంలో లోకల్ కాంగ్రెస్ లీడర్లతో పొసగక..ఏం చేయాలో అర్థం కావడం లేదట జంపింగ్ ఎమ్మెల్యేలకు. ఈ నేపథ్యంలోనే ముగ్గురు, నలుగురు ఎమ్మెల్యేలు తిరిగి కారు ఎక్కేందుకు రెడీ అవుతున్నారన్న టాక్ వినిపిస్తోందిమాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కూడా అసెంబ్లీ ఎన్నికల్లో ఓడాక కాంగ్రెస్ గూటికి చేరారు. బీఆర్ఎస్ సర్కార్ హయాంలో తన నియోజకవర్గానికి మంజూరు అయిన ఓ బ్రిడ్జికి కాంగ్రెస్ ప్రభుత్వం టెండర్లు క్యాన్సిల్ చేయడంపై ఆయన అసంతృప్తిగా ఉన్నారట. ఆయన కూడా తిరిగి తెలంగాణ భవన్ వైపు చూస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది. ఇందులో భాగంగానే గులాబీ బాస్ కాంగ్రెస్ పార్టీకి రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడం ఖాయమన్న ప్రచారం జరుగుతోంది. ఏం జరగబోతోందో చూడాలి మరి.

## బై బ్యాక్ స్కీం పేరుతో భారీ మోసం.

**హైదరాబాద్, మార్చి 14, ( వెలుతురు)**
హైదరాబాద్‌లో మోసాలకు అడ్డూ అదుపూ లేకుండా పోతోంది. అమాయకులే లక్ష్యంగా మోసగాళ్లు రెచ్చిపోతున్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలంటూ బురిడీ కొట్టిస్తున్నారు. స్టాక్ మార్కెట్లు, బంగారం, ప్లాట్లపై పెట్టుబడి అంటూ అందిన కాడికి దోచేస్తున్నారు. లక్షలు, కోట్లు సేకరిస్తూ భారీ మొత్తంలో డబ్బులు చేతికొచ్చిన వెంటనే ఉడాయిస్తున్నారు. తాజాగా అలాంటి ఘటనే ఒకటి మహానగరంలో మరొకటి చోటు చేసుకుంది.బై బ్యాక్ స్కీమ్ పేరిట వీ ఓన్ ఇన్‌ఫ్రా సంస్థ 12 కోట్లకు టోకరా పెట్టింది. వీ వోన్ ఇన్ఫ్రా గ్రూప్‌ను కూకట్‌పల్లి కేంద్రంగా ప్రారంభించిన సురేశ్, వెంకటేశ్, వంశీకృష్ణ.. అమాయకులను నట్టేట ముంచేశారు. ఓపెన్ ప్లాట్లు, బంగారంపై పెట్టుబడులు పెడితే బై బ్యాక్ పాలసీ కింద.. ప్రతి నెలా రిటర్న్స్ ఇస్తామని, అలాగే 25 నెలల్లో రెట్టింపు లాభాలు ఇస్తామని నమ్మబలికారు. ఏజెంట్లను నియమించుకుని 90 మంది నుంచి ఏకంగా 12 కోట్లు వసూలు చేశారు. అయితే 2 స్కీముల్లో పెట్టుబడి పెటిన వారంతా లాభాల కోసం ఎంత ఎదురు చూసినా నగదు మాత్రం చెల్లించలేదు నిర్వాహకులు. రోజులు, నెలలు గడుస్తున్నా డబ్బులు మాత్రం తిరిగి రావడం లేదు.సంస్థ కార్యాలయానికి వెళ్లినా పొంతన లేని సమాధానాలు ఎదురవుతున్నాయి. మోసపోయామని గ్రహించిన 25 మంది బాధితులు సైబరాబాద్ ఈవోడబ్ల్యూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ నగదు ఎలాగైనా తిరిగి ఇప్పించాలని కోరారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితులు వెంకటేశ్, వంశీకృష్ణను అరెస్టు చేయగా.. ప్రధాన నిందితుడు, కీలక సూత్రధారి సురేశ్ మాత్రం పరారీలో ఉన్నాడు. అతని కోసం తీవ్రంగా గాలిస్తున్నామని, బాధితులకు ఎలాగైనా న్యాయం చేస్తామని ఈవోడబ్ల్యూ పోలీసులు చెబుతున్నారు.ఇక ఇటీవల ఈ-బైక్స్ దందా స్కామ్ బయటపడిన సంగతి తెలిసిందే.. పైకి.. ప్రశాంతంగా కనిపించినా.. లోపల నడిచే దందా వేరే ఉంది. వేలు కట్టండి.. కోట్లు సంపాదించండని ఆశ పెట్టి.. ఫుల్లుగా క్యాష్ చేసుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా విస్తరిస్తున్న ఈ స్కామ్ స్కీమ్.. వేలాది మంది నుంచి డబ్బులు వసూలు చేస్తోంది. ఎలక్ట్రిక్ బైకులని ముందుపెట్టి.. మల్టీ లెవెల్ మార్కెటింగ్ దందాని జోరుగా నడిపిస్తున్నారు. ముందు మీరు 15 వేలు కట్టండి.. మరో ఇద్దరితో చెరో 15 వేలు కట్టించండి. మీకు పది వేలు కమీషన్ వస్తుందని చెబుతున్నారు. అలా.. ఈ బిజినెస్‌లో దిగి కోట్లు సంపాదించామని కూడా చెప్పుకునే వాళు ున్నారు.ఇది.. ఇలా ఉంటుంది ఈ దందా. పేరుకే.. ఎలక్ట్రిక్ బైకుల బిజినెస్. తెరవెనుక దందా జరిగే దందా వేరే. బైక్ షోరూంలు పెట్టి.. అసలు బైకే కొనాల్సిన అవసరం లేదని వాళ్లే చెబుతారు. ఒకవేళ మీకు బైక్ కావాలంటే.. మిగతా డబ్బులు చెల్లించి బైక్ కూడా తీసుకోవచ్చు. లేదంటే.. వాళ్లిచ్చే ఐడీతో.. వ్యాపారంలోకి దిగొచ్చు.గతంలో.. ఈ తరహా మోసాలు, స్కీమ్‌లు, స్కామ్‌లు చాలానే జరిగాయి. కొన్ని వందల కోట్లు వసూలయ్యే దాకా బాగానే నడిపిస్తారు. ఓ స్టేజ్ దాటాక.. కింది లెవెల్‌లో లక్షల మంది ఉంటారు. అలా.. వారి కింద జాయిన్ అయ్యేందుకు ఎవరూ ఉండరు. ఆ టైమ్‌కి కంపెనీ పెట్టినోళ్లు జంప్ అయిపోతారు. ఆఖరికి వచ్చేసరికి.. కింది స్థాయిలో ఉన్నోళ్లకి.. డబ్బులు రాక, జాయిన్ అయ్యేందుకు ఎవరూ లేక.. వేలాది మంది కోట్లాది రూపాయలు లాస్ అవుతారు. అప్పుడు.. కొత్తగా డబ్బులు కట్టి జాయిన్ అయినవాళ్లు.. ఎవరిని నిలదీస్తారు? కంపెనీనా? వాళ్లని ఆ స్కీమ్‌లో చేర్పించిన వారినా? ఇప్పటికిప్పుడు.. %ూణమీూ% కంపెనీ బోర్డు తిప్పేస్తే పరిస్థితేంటి? లీగల్‌గానూ ఏమీ చేయలేని పరిస్థితి వస్తే దిక్కెవరు? నష్టపోయిన వాళ్లకు డబ్బును చెల్లించేదెవరు? మొదట్లో కోట్లు సంపాదించుకున్నామని చెప్పిన వాళ్లంతా.. కింది స్థాయిలో ఉన్నోళ్లకి డబ్బులు తిరిగి ఇస్తారా? ఇలా.. అనేక ప్రశ్నలు, సందేహాలున్నాయి.

## బాలయ్య ఇంటిముందు కారు బీభత్సం

**హైదరాబాద్,మార్చి14( వెలుతురు):**
నగరంలోని జూబ్లీహిల్స్‌లో సినీనటుడు బాలకృష్ణ ఇంటి వద్ద ఓ కారు బీభత్సం సృష్టించింది. జూబ్లీహిల్స్‌లోని రోడ్డు నంబర్-1 లో బాలయ్య ఇంటి ముందున్న ఫుట్‌పాత్ పైకి శుక్రవారం తెల్లవారుజామున ఓ కారు వేగంతో దూసుకెళ్లి ఫెన్సింగ్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఫెన్సింగ్‌తో పాటు కారు ముందు భాగం ధ్వంసమైంది. అయితే, కారు డ్రైవర్ నిద్రమత్తు కారణం గానే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నా రు. ఆ కారు.. మాదాపూర్ నుంచి జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 45 మీదుగా చెక్‌పోస్ట్ వైపు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది.

## మా బంగారం తుప్పు పడుతోంది

**హైదరాబాద్,మార్చి14( వెలుతురు):**
ఓఎంసీ కేసులో భాగంగా తమ ఇంటి నుంచి స్వాధీనం చేసుకున్న 53 కిలోల బంగారు నగలు తుప్పుపట్టిపోతాయంటూ గనుల వ్యాపారి గాలి జనార్దన్‌రెడ్డి ఆందోళన వ్యక్తంచేశారు. ఆ నగలతో పాటు తమ వద్ద సీజ్ చేసిన నగదు, రూ.5 కోట్ల విలువైన బాండ్లను విడుదల చేయాలంటూ గాలి జనార్దన్‌రెడ్డి, ఆయన కుమార్తె జి.బ్రాహ్మణి, కుమారుడు జి.కిరీటిరెడ్డి పిటిషన్లు దాఖలు చేయగా, తెలంగాణ హైకోర్టు వాటిని కొట్టేసింది. బంగారు నగలు తుప్పుపట్టిపోతాయని, విలువ తగ్గుతుందన్న గాలి అభ్యర్థనను తిరస్కరించింది. ఓఎంసీ కేసు విచారణ పూర్తయ్యాకే వాటిపై హక్కులు తేల్చుకోవాలని స్పష్టం చేసింది. అక్రమ మైనింగ్ ద్వారా రూ.884.13 కోట్ల ప్రజాధనం కొల్లగొట్టారని సీబీఐ కేసు నమోదుచేసి, నేరపూరిత సొమ్ముతో కొన్న నగలపై ఈడీ కూడా హక్కులు కోరుతోందని, అందువల్ల ఈ దశలో సీజ్ చేసిన వాటిని అప్పగించాలని ఉత్తర్వులు ఇవ్వలేమంది. ఓఎంసీ కేసు విచారణ పూర్తయ్యాకే నగలను, సొమ్మును తీసుకోవడానికి దరఖాస్తు చేసుకోవచ్చంది.

# సంపాదకీయం..

## నేలవిడిచి సాము చేస్తున్న పాలకులు !

నేల విడిచి సాము చేయడం..ఓట్ల కోసం పథకాలను చేపట్టడం..పాత పథకాలను కొనసాగించడం తప్ప క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుని ముందుకు వెళ్లాలన్న ఆలోచన కానీ, ప్రణాళిక కానీ తెలుగు రాష్ట్రాలను ఏలుతున్న పాలకుల్లో కనపించడం లేదు. ఎంతసేపు కొత్త పథకాలు ప్రకటించడం, నిధులు లేక చతికిలపడడం చూస్తున్నాం. డబ్బుల దుబారాను అరికట్టలేక పోతున్నారు. దుబారా పథకాలను తగ్గించడం లేదు. ఈ విషయంలో చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు ఎవరికి ఎవరూ తీసిపోవడం లేదు. గతంలో పాలించిన జగన్, కెసిఆర్‌లు కూడా అదే చేసారు. ఉట్టికెగరలేని వాడు ఆకాశానికి ఎగిరినట్లు అన్న చందంగా వీరి పాలన ఉంటోంది. గ్రామాల్లో మంచినీటి సదుపాయం, సాగునీటి సౌకర్యాలు, విద్యుత్ సౌకర్యం, రోడ్లు వేయడం, స్కూళ్లు, ఆస్పత్రులను పటిష్టం చేయడం వంటి ప్రాథమిక అవసరాలను పక్కాగా చేయడంలో పాలకులు విఫలం అవుతూ వస్తున్నారు. కోతుల బెడద విపరీతంగా ఉన్నా అటవీశాఖ చేష్టలు ఉడిగి చూస్తోంది. ఆదాయ వనరులను లెక్కవేయకుండా, అదేపనిగా అప్పులు చేస్తూ వడ్డీలు కడుతూ, రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఉచితబస్సు,పెన్షన్లు అభివృద్ధి సూచికలు కాదని గుర్తించాలి. ప్రజలకు తాయిలాలు వేయడమెలా అన్న దారిలోంచి పక్కకు రావాలి. ప్రజలు కూడా ఉచితాల వలలో పడి దరిద్రాలను కొనితెచ్చుకుంటున్నారు. గతంలో రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసి, కుటుంబ పాలన చేసిన కెసిఆర్ కూడా నీతులు వల్లిస్తున్నారు. ప్రజలు అత్యాశకు పోయి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెచ్చుకొని ఇప్పుడు గోసపడుతున్నారని ఓ సందర్భంలో వ్యాఖ్యానించారు. ప్రజలందరూ తన పాలనకోసం చూస్తున్నారని కూడా ఆయన చెప్పుకొచ్చారు. ఎపిలో అయితే బటన్లు నొక్కడం ద్వారా ప్రజలకు డబ్బు పంచాను. అయినా నన్ను ఎందుకు ఓడించారో అర్థం కావడంలేదని జగన్ వాపోయారు. ఈవీఎంల ద్వారా ఏదో గోల్‌మాల్ చేసి ఉంటారని తన అసమర్థతను అలా చాటుకున్నారు. ఈవీఎంలను మేనేజ్ చేసి ఉంటారని 2019లో ఓటమి అనంతరం చంద్రబాబు కూడా వ్యాఖ్యానించారు. తాము బాగు చేశామని అనుకోవడం కన్నా..ప్రజలు అనుకుంటున్నారా లేదా అన్నది ఆలోచచించడం లేదు. గ్రామాల్లో పచ్చదనం కరువయ్యింది. పశువులకు గ్రాసం దొరకడం లేదు. ఎండాకాలానికి ముందే మంచినీటి ఎద్దడి ఏర్పడింది. గ్రామాల్లో కోతుల బాధ విపరీతంగా ఉంది. వీటి గురించి ఆలోచచించడం లేదు. డిలిమిటేషన్ సీట్లు, హిందీ వద్దనడం వంటి వాటిపట్ల కొందరు చేసే ఆందోళనకు మద్దతు పలకడం అలవాటు చేసుకున్నారు. ఎన్ని సీట్లు పెరిగినా ప్రజలకు ఒరిగేదేముంది. పార్లమెంట్ సీట్లు పెరిగితే మరింత ఖాజానా భారం తప్ప ప్రజలకు వచ్చే లాభం లేదు. అధికారంలో ఉన్నప్పుడు తాము ఏ తప్పూ చేయ లేదని, ప్రజలే తమను ఓడించి తప్పు చేశారని ప్రాంతీయ పార్టీలకు నాయకలు చేస్తున్న వ్యాఖ్యలు వారి అహంకానానికి నిదర్శనంగా చూడాలి. అధికారంలోకి వచ్చినవారు, ముఖ్యంగా ప్రాంతీయ పార్టీల అధినేతలు తమ చుట్టూ రక్షణ వలయాన్ని ఏర్పాటు చేసుకొని ప్రజలను దూరం పెడుతున్నారు. ప్రజలు నేరుగా వచ్చి సమస్యలు చెప్పుకునే అవకాశం ఇవ్వడం లేదు. ప్రజావాణితో తెలంగాణలో అర్జీలు స్వీకరించడం ఓ ఫ్యాషన్‌గా మారింది. ప్రజల సమస్యలు పరిష్కారం అయినట్లు దాఖలాలు లేవు. ప్రజల మనోభావాలను తెలుసుకొనే ప్రయత్నం చేయడం లేదు. ప్రజల్లో తమ పట్ల వ్యతిరేకత ఏర్పడిన విషయాన్ని ప్రాంతీయ పార్టీల అధినేతలు తెలుసుకోలేక పోతున్నారు. పాలన అంటే పందేరాలు, పెన్షన్లు, రేషన్ కార్డులే అనుకుంటు న్నారు. వీటికోసం వేలకోట్లు తగలేసి అప్పులు చేస్తున్నారు. దీంతో అభివృద్ధి అన్నది కానరావడం లేదు. తమ హంగూ,ఆర్భాటాలు, రక్షణ, జీతాలు, పెన్షన్లకు వేలకోట్లు తగలేస్తున్నారు. ప్రజల మనోభావాలు తెలుసుకొనే ప్రయత్నం చేస్తే తాము ఎక్కడ ఉన్నామో తెలిసి పోతుంది. కర్ణాటకలో బీజేపీ అధికారం కోల్పోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆ రాష్ట్రంతో సంబంధం లేని వాళ్లు కూడా ముందే చెప్పారు. బిజెపి కూడా పాలనలో మార్పు చూపించలేకపోతున్నది. జిఎస్టీ వసూళ్లు ప్రజల నడ్డి విరుస్తున్నా పట్టించుకోవడం లేదు. తన పాలన పట్ల 70 శాతానికి పైగా ప్రజలు సంతృప్తితో ఉన్నారని చంద్రబాబు ఇప్పటికీ చెప్పుకుంటున్నారు. రేవంత్ రెడ్డి కూడా అదే చేస్తున్నారు. గత అనుభవాలను విస్మరించి ఇప్పుడు మళ్లీ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అని కలవరిస్తున్నారు. ఏఐ అంటే ఏమిటో 90 శాతం ప్రజలకు తెలియదు. వాటివల్ల కలిగే ప్రయోజనాలేమిటో అంతకంటే తెలియదు. 90 శాతానికి పైగా ప్రజలకు తెలియని అంశాన్ని పదేపదే వ్లలెవేయడం వల్ల ప్రయోజనం ఏమిటో చంద్రబాబుకే తెలియాలి. ప్రభుత్వ ఉద్యోగులు పని ఒత్తిడిని అధిగమించి సంతోషంగా ఉండేందుకు ప్రతి ఆదివారం అమలు జరిగేలా ఒక కార్యక్రమం రూపొందిస్తామని చంద్రబాబు తాజాగా ప్రకటించారు. ప్రభుత్వ వ్యవహారాలన్నీ ఇప్పుడు ఆన్‌లైన్‌లోనే జరుగుతున్నాయి. కొంతమంది మినహా మెజారిటీ ప్రభుత్వ ఉద్యోగులపై పని భారం కూడా అధికంగా ఉండటం లేదు. చంద్రబాబు పాలనలో నిరంతర సమీక్షల వల్లనే ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు అధిక ఒత్తిడికి గురవుతారన్న విషయం తెలుసుకోవడం లేదు. ఇకపోతే సమీక్ష చేసిన అంశం అమలువుతుందా అన్న పరిశీలన లేదు. క్షేత్రస్తాయికి దానిని తీసుకుని అమలు చేశారా అంటే అదీ లేదు. ప్రభుత్వాలు సరైన ప్రాధాన్యాలను నిర్దేశిరచుకొని సత్వర నిర్ణయాలు తీసుకుంటే ఉద్యోగులపై ఒత్తిడి ఉండదు. గ్రామస్థాయి ప్రణాళికలు ఇందుకు ముఖ్యం. ఏ గ్రామంలో ఏమి అవసరం అన్నది ముఖం. కులగణనలు కాదు. దాంతో చిచ్చులు రేగుతాయే తప్ప మరోటి కాదు. రాజీవ్ పేరుతో మరో పథకం తెస్తామని భట్టి ప్రకటించారు. డబ్బులకు ఇబ్బంది పడుతుంటే పథకాలతో బురిడీ కొట్టించడం సరికాదు. ఇవన్నీ ఎందుకంటే పాలకులకు ముందు చూపు ఉండాలి. ప్రజలు ఏం కోరుకుంటున్నారో చూడాలి. అలాగని ఉచిత పథకాలతో మభ్య పెట్టడం కాదు. కనీస వసతులు కల్పించి, ప్రజలు వారి కాళ్లమీద వారు నిలబడేలా చేయగలగాలి.

# వెలివాడల్లోంచి వెలిగినందుకా ఈ వెక్కిరింతలు?





**మన దేశంలోని వెలివాడల్లో బతికే బిడ్డల బతుకుల ఎలా ఉంటాయో భారత గ్రామాల్లో నివసించే ఎవ్వరిని అడిగినా చెబుతారు. అందుకే, కళ్యాణ్ రావు అనే ఒక అభ్యుదయ రచయిత, దళితుల బతుకులపై 'అంటరాని వసంతం' అంటూ పెద్ద పుస్తకం రాశారు. మన దేశంలోని దళిత ప్రజలు ఇప్పటికీ ఊరి అవతల ఉండాల్సిన దుర్భర పరిస్థితి. రెక్కల కష్టం తప్ప ఆస్తులేమీ లేని అభాగ్యులు. కూలీ, నాలీ, కష్టాలు-కన్నీళ్లు, అవమానాలు-అవహేళనలు.. ఈ పదాలు సరిపోవు, వారి జీవితాలను వర్ణించడానికి. అటువంటి పరిస్థితి, దౌన్యపు దుస్థితి నుంచి వచ్చిన ఒక బిడ్డ నేడు రాజ్యాంగం అందించిన ప్రతిఫలాల కారణంగా అత్యున్నత స్థానానికి వచ్చారు. ఆయనే మన తెలంగాణ అసెంబ్లీ స్పీకర్? గడ్డం ప్రసాద్? కుమార్?. కానీ, ఈ దేశంలో ఒక దళితుడు ఎంత ఉన్నత స్థానానికి ఎదిగినా... వెక్కిరింతలు తప్పవు అని ఇటీవల తెలంగాణ అసెంబ్లీలో జరిగిన ఒక సంఘటన నిరూపించింది. భూస్వామ్య, అహంకారపూరిత ధోరణలున్న చట్టసభ సభ్యులు ఇద్దరు ఆ దారుణానికి రెండు వేర్వేరు సందర్భాల్లో ఒడిగట్టారు. ఆ ఇద్దరు ఒకటే పార్టీకి చెందడం మనమంతా నిజంగా ఆలోచించాల్సిన విషయం.**

రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మొన్న జరిగిన చర్చ చాలా ఇబ్బందిరకంగా కనిపించింది. తెలంగాణ స్పీకర్, గడ్డం ప్రసాద్? కుమార్? తో మాజీ మంత్రి జగదీశ్?రెడ్డి వాగ్వాదానికి దిగారు. స్పీకర్? పట్ల ఉన్నతంగా ఉండాల్సిన చట్టసభ సభ్యులు ఇంత చవకబారుగా ప్రవర్తించడం దారుణం. సభా మర్యాదలు పాటించాలంటూ స్పీకర్ సూచించగా... దానికి కౌంటర్?గా 'ఈ సభ అందరిది, మీ సొంతమేం కాదు..' అంటూ బీఆర్?ఎస్? ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి రెట్టించడం ఏమాత్రం సహేతుకం కాదు. దీంతో అధికార, ప్రతిపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకున్నది. ఈ విషయంలో బీజేపీ పూర్తిగా మౌనంగా పాటించడం ఎన్నో అనుమానాలకు తావిస్తోంది. అసలు ఈ పరిణామాలు నిశితంగా పరిశీలిస్తే, బీఆర్‌ఎస్... బీజేపీ పార్టీల డీఎన్ఏలోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ వ్యతిరేకత ఉన్నదని అర్థం అవుతున్నది. ఇది చారిత్రాత్మకంగా నిరూపితమైన విషయమే. దళిత, గిరిజన, బీసీలను ఆ పార్టీ అగ్రనేతలంతా ప్రతి సందర్భంలో అవమానించినది అక్షరసత్యం. తెలంగాణ ఉద్యమ సమయంలో దళితవర్గానికి చెందిన నాయకుడిని సీఎం చేస్తానని చెప్పి తానే ఆ పదవిలో కూర్చున్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ తొలిసారి అధికారం చేపట్టిన తర్వాత ఒక దళిత బిడ్డ తాటికొండ రాజయ్య డిప్యూటీ సీఎంగా ఉంటే ఉన్న ఫలంగా ఆయన్ను పీకేశారు. ఇక ప్రముఖ గాయకుడు, గద్దరన్న... దళితుడు అయినందుకే ఆయనకు కనీసం అపాయింట్ మెంట్ ఇవ్వకుండా ప్రగతి భవన్ ముందు ఎండలో నిలుచొబెట్టిన చరిత్ర బీఆర్?ఎస్? పార్టీదే కదా. మీడియా సాక్షిగా అప్పటి మంత్రిగా కొప్పుల ఈశ్వర్ ను ఏకంగా ప్రెస్? కాన్ఫరెన్స్? స్టార్ట్? అయ్యే ముందే ఆయన్ను పక్కకు నెట్టేసిన దారుణమైన వీడియో మనం చూశాం. ఆనాడు అక్కడున్న జర్నలిస్టులు కూడా ఈ విషయం చూశారు. ఇక పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వంటి మహనీయుడిని కేంద్ర హెూంమంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా అవమానించడం అందరం చూశాం. అదే సమయంలో, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక దళిత బిడ్డను రాష్ట్ర శాసనసభ స్పీకరుగా నియమించింది. ఇంకో దళిత బిడ్డ భట్టి విక్రమార్కని డిప్యూటీ సీఎం చేసింది. తాజాగా అద్దంకి దయాకర్? అని, యువ దళిత నాయకుడికి ఎమ్మెల్సీ ఇచ్చి ఆయన సేవలు గుర్తించింది. దళిత బిడ్డలకు సముచిత స్థానం కాంగ్రెస్? ఇస్తున్నందునే బీఆర్?ఎస్? పార్టీ ఓర్వలేకనే తెలంగాణ అసెంబ్లీ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ను అగౌరవపరిచే విధంగా బీఆర్ఎస్? వ్యవహరిస్తున్న విషయం యావత్ తెలంగాణ సమాజం గమనిస్తున్నది. ఇదివరకు గతంలో ఒకసారి అసెంబ్లీలోనే స్పీకర్? ప్రసాదన్న మీద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దాడికి యత్నించారు. తాజాగా అదే పార్టీకి చెందిన ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, స్పీకర్ ను అగౌరవపరిచే విధంగా అసెంబ్లీలోనే మాట్లాడటం ఏమాత్రం సరికాదు. ఇక్కడ అసెంబ్లీలో దళిత బిడ్డ ప్రసాద్ అన్నను బీఆర్ఎస్ నేతలు అవమానించడం వెనుక భారీ కుట్ర దాగి ఉందని అనుమానాలు ఉదయిస్తున్నాయి. ఎందుకంటే, ఆ రెండు పార్టీల డీఎన్ఏలోనే దళిత, గిరిజన, బహుజన వ్యతిరేకత ఇమిడి ఉన్నది. నిమ్నవర్గాలంటే వారికి నిత్యం చిన్నచూపు... తెలంగాణ గడ్డపై కాంగ్రెస్ పార్టీ ఉన్నంత కాలం... దళిత, గిరిజన, బహుజన వర్గాలకు ఏ లోటూ ఉండదు. ఢిల్లీలో రాహుల్ గాంధీ, తెలంగాణలో రేవంత్ రెడ్డినాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆయా వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా అడుగులు వేస్తున్నది. ఇంకోసారి దళిత, బీసీ, ఎస్టీ నాయకులపై దాడి చేస్తే.... ఊరుకునేది లేదన్న సందేశం అసెంబ్లీలో కాంగ్రెస్? ప్రభుత్వం ఇచ్చింది. అందుకే జగదీష్? రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్? చేయాలని నిర్ణయించి, చర్యలు తీసుకున్నది. ఇంత జరిగినా... బీఆర్?ఎస్? నుంచి ప్రశ్చాతపం లేకపోవడం బాధాకరం. అందుకే, తెలంగాణ స్పీకర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీశ్‌రెడ్డి సభ్యత్వం రద్దు చేయాలని మంత్రి సీతక్క ప్రతిపాదించగా, శాసన వ్యవస్థను అవమానించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పునరుద్ఘాటించారు. స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యల విషయాన్ని ఎథిక్స్ కమిటీకి పంపాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సిఫార్సు చేశారు. బడ్జెట్ సెషన్స్ ముగిసే వరకు జగదీశ్‌రెడ్డిపై సస్పెన్షన్ వేటు వేయాలని సభావ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు ప్రతిపాదించగా, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్? ఆమోదం తెలిపారు. అనంతరం, కొద్దిసేపు తర్వాత అసెంబ్లీ నుంచి బీఆర్?ఎస్? ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు సస్పెన్షన్ అమల్లో ఉంటుందని వెల్లడించారు. ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి సభ నుంచి వెళ్లిపోవడంతో నిరసనగా బీఆర్ఎస్? సభ్యులు వాకౌట్?చేశారు. దళిత బిడ్డ అయినా స్పీకర్? ప్రసాద్? కుమార్? ను గట్టిగా నిలదీయడమే కాకుండా... జగదీశ్? తన ప్రసంగంలో మాట్లాడుతూ... తాను ఏ సభా సంప్రదాయానికి విరుద్ధంగా మాట్లాడానో చెప్పాలని స్పీకర్?ను డిమాండ్? చేశారు. దీనికి స్పీకర్..? తనను ప్రశ్నించడమే సభా సంప్రదాయాలకు విరుద్ధమని చెప్పగా, జగదీశ్?రెడ్డి రెట్టించారు. "ఈ సభ అందరిది. సభ్యులందరికీ సమాన అవకాశాలు ఉంటాయి. అందరి తరఫున పెద్ద మనిషిగా మీరు (స్పీకర్) కూర్చున్నారు. ఈ సభ మీ సొంతం కాదు" అని కామెంట్? చేశారు. అసలు మన రాజ్యాంగ పెద్దలు స్పీకర్? అత్యున్నత గౌరవ మర్యాదలు కల్పించారు. అందుకు కారణం, అది ప్రజలతో గెలిచిన సభ్యుల అందరినీ సభ్యతగా వ్యవహరించేందుకు అనే విషయం వారికి తెల్వకపోవడం వారి వైఖరి ఏంటో సుస్పష్టమవుతున్నది. అటువంటి రాజ్యాంగ పదవి మీద ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఏమాత్రం సరికాదు. మంత్రి శ్రీధర్ బాబు కలుగజేసుకొని జగదీశ్?రెడ్డి తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. జగదీశ్?రెడ్డి స్పీకర్?ను బెదిరించే ధోరణిలో మాట్లాడుతున్నారని, ఆయన మాట్లాడిన ప్రతి మాట వెనక్కి తీసుకోవాలని డిమాండ్? చేశారు. చైర్?పై దూషణలు చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. అదే సభలో ఎమ్మెల్యేలు వేముల వీరేశం, మందుల సామేల్?, విప్ రాంచంద్రునాయక్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. జగదీశ్? రెడ్డిపై చర్యలు తీసుకోవాలని పట్టుబట్టారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా జగదీశ్?రెడ్డిని ఈ సెషన్ మొత్తం పూర్తిగా సస్పెండ్ చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క డిమాండ్? చేశారు. ఆయన వ్యవహార శైలిపై ఎథిక్స్ కమిటీకి సిఫారసు చేసి, వారి నిర్ణయం మేరకు తర్వాత చర్యలు తీసుకోవాలని స్పీకర్ కు విజ్ఞప్తి చేశారు. జగదీశ్? రెడ్డి వ్యవహారాలశైలీ చూస్తుంటే శోచనీయం. ఉమ్మడి రాష్ట్రంలో శాసనసభ స్పీకర్ గురించి ఒక సభ్యుడు శాసనసభ బయట అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఆనాడు ఎథిక్స్ కమిటీకి పంపించిన విషయాన్ని జగదీశ్? రెడ్డికి గుర్తు లేదా. 2014 లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఆనాడు ప్రతిపక్ష సభ్యులుగా ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి వెంకట్?రెడ్డి, సంపత్ కుమార్ సభ్యత్వాన్ని రద్దు చేసిన విషయం మరవడం వారి ద్వంద వైఖరికి నిలువెత్తు నిదర్శనం. దళిత జాతికి చెందిన సీనియర్ నేత, స్పీకర్ హెూదాలో ఉన్న అటువంటి వ్యక్తి పై చేసిన వ్యాఖ్యలపై బీఆర్?ఎస్? అగ్రనేతలు స్పందించపోవడం చూస్తుంటే వారు మద్ధతు తెలుపుతున్నట్టు అనిపిస్తున్నది. గవర్నరును కాంగ్రెస్ కార్యకర్తగా పిలిచి అవహేళన చేశారు. అప్పుడు మహిళా గవర్నర్, ఇటీవల ట్రైబల్ గవర్నర్, ఇప్పుడు దళిత స్పీకరును అవమానించారన్నది చరిత్రలో నమోదైన కఠోర వాస్తవం.



**సాగర్ వనపర్తి,**
పొలిటికల్ అనలిస్టు.
9100004402.

## రేవంత్ రెడ్డిది దుష్టపాలన

- **ప్రశ్నిస్తే సస్పెండ్ చేస్తారా**
- **సబితా ఇంద్రారెడ్డి విమర్శలు**

**రంగారెడ్డి,మార్చి14( వెలుతురు):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దుష్టపాలన కొనసాగిస్తున్నారని మాజీమంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో సమస్యలను ప్రస్తావించ కుండా చేయడానికి జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆమె ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపినందుకు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ చేయడం దారుణమని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బడ్జెట్ సెషన్ పూర్తయ్యేదాకా సస్పెండ్



చేయడం మంచి పద్ధతి కాదన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఎక్కడ తప్పు మాట్లాడారో చెప్పకుండా జగదీశ్ రెడ్డిని ఎలా సస్పెండ్ చేస్తారని ఆమె ప్రశ్నించారు. ఎక్కడ కూడా స్పీకర్‌ను కించపరిచే విధంగా మాట్లాడలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటుందని ఆమె మండిపడ్డారు. సరైన సమయంలో సరైన గుణపాఠం చెప్తారని తెలిపారు. ఇచ్చినా హామీలను నెరవేర్చమంటే సస్పెండ్ చేసుడేందని ఆమె అడిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగానే సస్పెండ్ చేసిందన్నారు. సభను సజావుగా నడపలేక సభ్యుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త సాంప్రదాయాలకు తెరలేపుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆమె అన్నారు. కాంగ్రెస్ పాలన ఎమ్జంగ్గ÷న్సీని తలపిస్తోందన్నారు. తప్పుడు నిర్ణయాలతో ప్రజల చులకన అవుతున్నారన్న సంగతి మర్చిపోతున్నారని ఆమె పేర్కొన్నారు. ఇప్పటికే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత పెరిగింది అన్నారు. రైతుల సమస్యలను సర్కార్ పట్టించుకోవడం లేదన్నారు. సమస్యలు ఉన్నాయని ప్రస్తావిస్తే ఏకపక్షంగా సస్పెండ్ చేయడం ఏమిటని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.

## హెూలీ వేళ రాఘవేంద్ర నగర్ కాలనీ లో పిల్లల రంగుల హేళ



**హైదరాబాద్ వెలుతురు మార్చి 14:**
హెూలీ పండుగ పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రం వర్ణ శోభితమైంది ఎటు చుసిన పిల్లల కేరింతలతో తడిసి ముద్దయింది. నాచారంలోని స్ట్రీట్ నెంబర్ 7 రాఘవేంద్ర నగర్ కాలనీలో ఉదయం 7 గంటల నుండే ప్రారంభమై మధ్యాహ్నం వరకు పిల్ల పెద్దల అట పాటలతో అంతటా రంగుల హరివిల్లు వెల్లివిరిసింది. ప్రకృతి సహజమైన రంగులతో పరిశుద్ధమైన నీటితో ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రతి ఒక్కరు చిన్న పెద్ద సద్భావన సామరస్యత సౌశీల్యత సౌభ్రాతృత్వం మేళవింపుగా రంగుల పండుగను ఎంతో సంతోషంగా అందరికి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేస్తూ జరుపుకున్నారు.

## హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మితే ఊరుకునేది లేదు.

### - జాజుల లింగంగౌడ్

**హైదరాబాద్ వెలుతురు మార్చి 14:**



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల ప్రభుత్వ భూమిని వేలం వేయాలనే ప్రభుత్వ ఆలోచనను విరమించుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి చెందినటువంటి భూములను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టాలని చూడడం సరి కాదన్నారు. చూస్తుంది.యూనివర్సిటీ భూములను కార్పొరేట్ కంపెనీలకు అమ్మడం వల్ల క్యాంపస్ వాతావరణాన్ని చెడగొట్టడం అవుతుందన్నారు.కాబట్టి ప్రభుత్వం తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.

## పారిశుద్ధ కార్మికుల సేవలు వెలకట్టలేనివి

- జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్ బాబు



**వెలుతురు, సిటీ కల్చరల్ మార్చి 14:**
పారిశుద్ధ కార్మికుల సేవలు వెలకట్టలేనివని సర్కిల్ 16 డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్ బాబు అన్నారు. తెలంగాణ భా ష సంస్కృతి శాఖ సౌజన్యంతో అం తర్జాతీయ మహిళా దినోత్సవం సం దర్భంగా ఉజ్వల సంస్థ ఆధ్వర్యం లో పారిశుద్ధ కార్మికులకు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం రవీంద్ర భారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మారుతి దివాకర్ బాబు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చే సి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పరిశుద్ధ కార్మికుల సేవలు అపురూ పమైనవన్నారు. పారిశు ద్ధ కార్మికు లు ఉదయం నుంచి తమ విధులు నిర్వర్తించి నగరాన్ని అందంగా తీర్చి దిద్దడానికి వారు చేస్తున్న కృషి అభి నందనీయమన్నారు. మహిళా దినో త్సవం పురస్కరించుకొని వారిని గౌ రవించుకోవడం సంతోషంగా ఉంద న్నారు. ప్రముఖ సంఖ్యాశాస్త్ర నిపు ణుడు దైవజ్ఞ శర్మ మాట్లాడుతూ.. గత కొద్ది కాలంగా ఉజ్వల సంస్థ విలక్షణమైన కార్యక్రమాలను నిర్వ హిస్తూ.. ప్రతిభావంతులను గుర్తిం చి వారిని ప్రోత్సహించడం జరుగు తుందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను నిర్వహిం చాలని ఆకాంక్షించారు. బాగ్ అంబ ర్ పేట్ కార్పొరేటర్ పద్మా వెంకట రెడ్డి మాట్లాడుతూ.. మహిళ దినో త్సవం సందర్భంగా ఉజ్వల సంస్థ సఫాయి కార్మికుల సేవలను గుర్తిం చి వారిని సన్మానించడం అభినం దనీయమన్నారు. ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ అంబర్ పేట్ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్, సం స్థ అధ్యక్షురాలు ఎం.లక్మి తదిత రులు పాల్గొన్నారు.

## దళితులను తక్కువచేస్తున్న బీఆర్ఎస్ పార్టీ : ఎంపీ చామల

**హైదరాబాద్,మార్చి14( వెలుతురు):**
బీఆర్ఎస్ పార్టీ మొదటి నుంచి దళితులకు ప్రాధాన్యం ఇవ్వడం లేదని, అది అందరికి తెలుసునని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ స్పందించారు. గతంలో బీఆర్ఎస్, కెసిఆర్ ప్రభుత్వం దళితులకు విలువ ఇవ్వలేదని ఆయన అన్నారు. ఇప్పుడు తమ స్పీకర్‌ను బీఆర్ఎస్ అవమానించిందని మండిపడ్డారు. కెటిఆర్‌కు దళితులపై ఉన్న ప్రేమేంటో ప్రజలంతా గమనిస్తున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లు ప్రభుత్వంలో ఉన్న మీరు స్పీకర్‌కు ఇస్తున్న విలువ ఏంటో తెలుసుకోవాలని పేర్కొన్నారు. దళిత స్పీకర్‌ను అవమానించి, అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా చేస్తాననడం సిగ్గు చేటని అన్నారు. కెటిఆర్‌కు దళితులపై ఎలాంటి చిత్తశుద్ధి లేదని.. రెచ్చగొట్టేలా మాట్లాడి అసెంబ్లీని స్తంభింప చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు

# విద్యకు 15% నిధులు కేటాయించాలి

**హైదరాబాద్ వెలుతురు మార్చి 14:**
విద్యా హక్కు చట్టం 2009 ప్రకారము ఉచితంగా నాణ్యమైన విద్య పొందడం విద్యార్థి ప్రాథమిక హక్కు. గత దశాబ్ద కాలంగా పాలకులు విద్యకు కేవలం 6.6% మాత్రమే నిధులు కేటాయిస్తూ వస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ విద్యారంగానికి 15% బడ్జెట్ కేటాయించి, ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తామని, నాణ్యమైన విద్యను అందిస్తామని తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చి తీరా 2024-25 లో ప్రవేశపెట్టిన బడ్జెట్ 2,91,191 కోట్ల రూపాయల్లో కేవలం 21,292 కోట్లు (7.3%) మాత్రమే విద్యకు కేటాయించడంతో తన హామీని నిలబెట్టుకోలేక పోయింది. ఇది అత్యంత విచారకరం. బీమారు రాష్ట్రాలని చెప్పున్న రాజస్థాన్ లో 18%, ఉత్తర ప్రదేశ్ 13%, మధ్యప్రదేశ్ 16%, బీహార్ 18.4% నిధులు కేటాయించడం జరుగుతోంది. అదేవిధంగా దక్షిణాది రాష్ట్రాలైన మన పొరుగు రాష్ట్రాలు తమిళనాడు 13.4%, కేరళ 14.8%, కర్ణాటక 12.9%, ఆంధ్ర ప్రదేశ్ 13% విద్యకు కేటాయిస్తున్నాయి. కానీ మన తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వము గత సంవత్సరం 7.3% మాత్రమే విద్యకు కేటాయించడం జరిగింది. ఇప్పుడు తెలంగాణా దేశములో అన్ని రాష్ట్రాలతో పోటీ పడుతూ తెలంగాణా రైజింగ్ నంబర్ 1 అని మన గౌరవ ముఖ్యమంత్రి చెప్తున్నారు. కావున విద్యా రంగానికి బడ్జెట్ కేటాయింపులో బీమారు రాష్ట్రాలతో పాటు దక్షిణాది పొరుగు రాష్ట్రాల కంటే అధిక నిధులు కేటాయించి తెలంగాణాను రాష్ట్రాన్ని విద్యకు బడ్జెట్ కేటాయింపుల్లో నంబర్ 1 గా నిలుపాల్సిన అవసరం ఉంది.

ఈనాడు ప్రజల ఆదాయల్లో అత్యధిక ఆదాయాలు తమ పిల్లల చదువులకు, వైద్యానికే ఖర్చు పెడుతున్నారు. వాటికోసం అప్పులు చేసైనా తమ పిల్లలకు మంచి చదువులు చదివించాలని ఆరాటపడుతున్నారు. ప్రయివేట్ విద్యా సంస్థల ఫీజుల భారం మోయలేక అప్పుల పాలవుతున్నారు. ప్రభుత్వం ప్రయివేట్ విద్యాసంస్థల ఫీజులపై నియంత్రణ చేస్తూనే, ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌళిక వసతులు కల్పించి ప్రజలు తమ పిల్లల్ని ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివించేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉన్నది. ప్రభుత్వ విద్యా సంస్థలపై నమ్మకం పెరిగేలా ప్రభుత్వ చర్యలు ఉండాలి.

రాష్ట్ర ప్రభుత్వము ప్రతీ సంవత్సరము ప్రవేశపెట్టే మొత్తం బడ్జెట్టు పెరుగుతుంది. కానీ విద్యారంగానికి కేటాయింపులు తగ్గుతున్నవి. ఇది హాస్యాస్పదమైన విషయం.
మొత్తం బడ్జెట్ కేటాయింపులు పెరిగినప్పుడు, ఆయా రంగాలకు కేటాయించే కేటాయింపుల్లో కూడా పెరుగుదల ఉండాలి. తద్వారా విద్యారంగానికి కూడా బడ్జెట్ కేటాయింపులు పెరగాలి.

ప్రభుత్వ విద్యా సంస్థల్లో మెజారిటీగా చదువుతున్నది బహుజన వర్గాల పిల్లలే. బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాలు మాట మాట్లాడితే రాజ్యాధికారం అని మాట్లాడుతున్నాయి. రాజ్యాధికారం అవసరమే కానీ విద్య లేకుండా రాజ్యాధికారం రాదు. పునాది మరిచిపోయి సింహాసనం ఎక్కుతామంటే అదెలా సాధ్యం. బహుజనులకు రాజ్యాధికారం రావాలంటే ఆ వర్గాలు అవిద్య నుండి విద్యలోకి పయనించాలి. ఆ వర్గాలు విద్యాపరంగా ఎదిగిన నాడు తమ హక్కులకోసం పోరాడుతారు. ఉన్నతమైన చదువులు చదివి శాస్త్రవేత్తలు గా, ఐఏఎస్, ఐపిఎస్ లాంటి ఆనేక పరిపాలనా సంబంధమైన ఉన్నత స్థానాలలో విధాన నిర్ణయాలు చేసే చోటుకు చేరుకుంటారు. మేధావులుగా ఎదిగి రాజకీయ రంగంలో రాణించుటకు అవకాశం ఉంటుంది. ఎవరి పైన ఆధారపడే అవకాశం లేకుండా స్వయం కృషితో అన్ని రంగాల్లో విజయం సాధించి తమ వర్గాలకు సామాజిక న్యాయం కోసం కృషి చేసే అవకాశం ఉంటుంది. కాబట్టి బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్) ఈ రాష్ట్రంలోని దళిత గిరిజన అట్టడుగు పేద వర్గాల హక్కుల కోసం పనిచేస్తున్నామని చెప్తున్న ఎంఆర్ పిఎస్, ధర్మ సమాజ్ పార్టీ, మాల మహానాడు, వివిధ బీసీ సంక్షేమ సంఘాలు, గిరిజన సంక్షేమ సంఘాలు లాంటి సంఘాలకు ఒక విజ్ఞప్తి చేస్తుంది. తాము కూడా ప్రభుత్వము ప్రవేశ పెట్టే బడ్జెట్లో విద్య, వైద్య, సంక్షేమ రంగాలకు నిధుల కేటాయింపులో అధిక శాతం నిధులు కేటాయించాలని తమ సంఘాల పక్షాన ప్రభుత్వాన్ని కోరాలని, ప్రెషర్ గ్రూప్స్ గా పనిచేయాలి అని కోరుతున్నాము. ప్రతీ సంవత్సరము ప్రభుత్వాలు ప్రవేశ పెడుతున్న వార్షిక బడ్జెట్లో విద్యారంగానికి తక్కువగా కేటాయిస్తున్న కేటాయింపుల విషయంలో పెద్దగా ఈ సంఘాలు దృష్టి పెడుతున్నట్లుగా కనిపిస్తలేదు. డిమాండ్ చేస్తున్నట్లు లేదు. ఆయా సంఘాలు తమ వాణిని ఈ సమయములో వినిపించాలని కోరుతున్నాము.



**ఇంజమూరి రఘునందన్**
బాలల హక్కుల సంక్షేమ సంఘం (బిహెచ్ఎస్ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

ఇటీవల విడుదల చేసిన అసర్ నివేదిక ప్రకారం రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు కరువై విద్యార్థులు సమస్యల మధ్య చదువులు కొనసాగిస్తున్నారు. 5.4% పాఠశాలల్లో టాయిలెట్స్ లేవు. ముఖ్యంగా 27% పాఠశాలల్లో బాలికలకు మూత్రశాలల సౌకర్యము లేదు. అదేవిధంగా ఇటీవల తెలంగాణ ప్రభుత్వము విడుదల చేసిన 2024 అబ్ స్ట్రాక్ట్ నివేదిక 11.95% మంది పిల్లలు డ్రాప్ అవుట్ గా మారి బడి బయట ఉన్నారని తెలియజేసింది. చాలా గురుకుల, సంక్షేమ వసతి గృహాలకు పక్కా భవనాలు లేవు. పిల్లలకు నాణ్యమైన సమాన విద్య అందాలంటే ఇప్పుడున్న బడ్జెట్ సరిపోదు. అది పెంచాల్సిన అవసరం ఉంది.
గత బిఆర్ఎస్ ప్రభుత్వం 6.57%(2023-24 బడ్జెట్లో) మాత్రమే కేటాయిస్తే, ఇప్పుడున్న ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం 7.3%(2024-25 బడ్జెట్లో) మాత్రమే కేటాయించింది. మార్పల్లా ప్రభుత్వానికి ముందు "ప్రజా" అని పదం చేర్చుకుంటే అది ప్రజా ప్రభుత్వం అయిపోదు. భ్రమలు కల్పించటం కాకుండా వాస్తవంలో నిజాయితీతో ఉండాలి.

ప్రభుత్వాలు మాటలైతే మాట్లాడుతవి. ఆ మాటలు చేతల రూపం దాల్చాలంటే ప్రజల డిమాండ్ ముఖ్యమైంది. అదికారంలోకి వచ్చిన తర్వాత వాటి ప్రాధాన్యతలు వేరే రకంగా ఉంటవి. అధికారం చుట్టూ ఉన్నతవర్గాలు, పెట్టుబడిదారులు, వ్యాపార వర్గాలు తిరుగుతుంటాయి. ప్రెషర్ గ్రూప్స్ గా తమ తమ ప్రయోజనాలు నెరవేర్చుకొనుటకు ప్రభుత్వాలను ప్రభావితం చేస్తుంటారు. వత్తిడి చేస్తుంటారు. మనం మాత్రం ఎన్నికల్లో విద్యకు 15% నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు కదా, మ్యానిఫెస్టోలో కూడా పెట్టారుకదా! అని నమ్మి ఎవరి పనుల్లో వారుంటాము. తమ తమ ప్రయోజనాలు నెరవేర్చుకునే పనిలో (వారు) అధికారంలోకి వచ్చిన ప్రభుత్వ పెద్దల చుట్టూ విరామం లేకుండా తిరుగుతుంటారు. వత్తిడి తెస్తుంటారు. తమకు అనుకూలంగా కేటాయింపులు చేయించుకుంటారు. మనం నమ్మి ప్రభుత్వం బడ్జెట్లో 15% పెట్టకపోతుందా అని ఎదురుచూస్తుంటాము. తీరా ప్రవేశపెట్టిన బడ్జెట్లో 7.3% చూసి అయ్యో! కే సీ ఆర్ సర్కార్ అలా చెస్తే, రేవంత్ సర్కార్ కూడా ఇలా చేసిందేమిటని అనుకుంటాము! అందుకనే అప్రమత్తత అవసరం. ప్రజల చైతన్యం ముఖ్యమైంది. వివిధ రాజకీయ పార్టీలు, విద్యార్థి యువజన సంఘాలు, సామాజిక సంస్థలు, మేధావులు అందరూ కూడా ప్రభుత్వ పెద్దలతో మాట్లాడాలి, వీలైన మేరకు వత్తిడి తీసుకురావాలి. ప్రాతినిధ్యాలు చేయాలి. అవసరమైతే సంఘటిత ఉద్యమం చేయాలి. అట్లైతేనే ప్రభుత్వం విద్యను ప్రాధాన్యతా రంగంగా చూస్తుంది. మనము అప్రమత్తంగా లేనట్లయితే వారికి ప్రాధాన్యతలు వేరే రకంగా ఉంటవి అనే విషయం గమనంలో ఉండాలి.

అందుకని రాజకీయాధికారం కోసం సంఘటిత పడుతూనే విద్యా, వైద్య రంగాలకు నిధుల కేటాయింపు పట్ల కూడా వివిధ సంస్థలు అప్రమత్తంగా ఉండాలి. ప్రెషర్ గ్రూప్స్ గా పనిచేయాలి. బీసీ సంఘాల జేఏసి అని ఇటీవల ప్రకటించారు . మరి ఈ బీసీ సంఘాల జేఏసికి బాధ్యత లేదా! బీసీ సంఘాల జేఏసి నీ లీడ్ చేస్తున్న చిరంజీవులు ఉన్నత పదవులు నిర్వహించిన మేధావి. విద్యాశాఖ డైరక్టర్ గా కూడా పనిచేశారు. సమస్యలు ఏమిటో వారికి తెలుసు. కావున పేద బడుగు బలహీనవర్గాలకు చెందిన పిల్లలు చదువుకుంటున్న ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌళిక వసతులు కల్పించాలన్న, నాణ్యమైన విద్యను అందించాలన్న సరిపోను నిధులు ఉంటేనే సాధ్యం అవుతుంది. బీసీ సంఘాల జేఏసి ఈ దిశలో కూడా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

ప్రాథమిక విద్యారంగం మొదలుకొని ఉన్నత విద్యారంగం లోని విద్యాసంస్థలన్నీ నేడు నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. ప్రతీ సంవత్సరము లక్షల కోట్ల బడ్జెట్లు ప్రవేశపెడుతున్నారు. కానీ విద్యకు కేటాయింపుల కొచ్చే సరికి కొసరి కొసరి కేటాయిస్తున్నారు. రీజినల్ రింగ్ రోడ్లకు, హై కోర్టు నిర్మాణానికి నిధుల కేటాయింపులో లేని నిధుల కొరత విద్యారంగానికి వచ్చే వరకు ఎందుకు? ఎందుకుండాలి. విద్యారంగం ఏమన్న అప్రధాన రంగమా!
రీజినల్ రింగ్ రోడ్డు, హై కోర్టు కడుతామని ఎన్నికల్లో హామీలేమీ ఇవ్వలేదు కదా! హామీ ఇచ్చిన విద్యారంగానికి 15% నిధులు ఇవ్వచ్చు కదా! ఏది ప్రధానము, ఏది అప్రధానము అనే విషయంలో ప్రభుత్వాధినేత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు యోచించి సంక్షోభంలో ఉన్న తెలంగాణ విద్యారంగాన్ని గట్టెక్కించడానికి తాము మ్యానిఫెస్టోలో ప్రకటించిన మేరకైనా ఈ బడ్జెట్లో (2025-26) విద్యారంగానికి 15% తగ్గకుండా నిధులు కేటాయించాలని కోరుతున్నాము. నిజమైన ప్రజా ప్రభుత్వంగా పాలన చేయాలని ఆశిద్దాం.

## పేకాట ఆడుతున్న 12 మంది అరెస్టు

- సరూర్ నగర్ వీవీ నగర్ లో సంఘటన

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 14:**
పేకాట ఆడుతున్న 12 మందిని పోలీసులు అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకున్న సంఘటన శుక్ర వారం నాడు సరూర్ నగర్ వివి నగర్ లో చోటుచేసుకుంది, సరూర్ నగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 12 మంది వ్యక్తులు ఓ ఇంట్లో పేకాట ఆడుతూన్నట్లుగా పోలీసులకు సమాచారం అందింది, దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని పక్కాగా తనిఖీలు నిర్వహించి వారిని పట్టుకున్నారు, అలాగే వారి నుంచి 35 వేల 360 రూపాయల నగదు,12 మొబైల్ ఫోన్లు, పేకాట కార్డ్స్ ను పోలీసులు వారి నుంచి స్వాధీనం చేసుకున్నారు, అయితే సీఐ సైది రెడ్డి, ఎస్ ఐ మారయ్య ల నేతృత్వంలో పోలీసులు వారిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు,



## కలెక్టరేట్లో ఘనంగా హెూలీ సంబరాలు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 14**



మంచిర్యాల జిల్లా నస్పూర్ లో గల కలెక్టర్ సముదాయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులకు రంగులు పూచి హెూలీ సంబరాలు నిర్వహించారు. అధికారులు సైతం కలెక్టర్ కు రంగులు పూసుకుంటూ ఘనంగా హెూలీ సంబరాలు జరుపుకున్నారు. హెూలీ సంబరాలలో అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





## సింగాపురం వార్డులో ఘనంగా హెూలీ సంబరాలు

**శంకర్ పల్లి వెలుతురు మార్చి 14**
శంకర్ పల్లి మున్సిపాలిటీ సింగాపురం వార్డులో యువజన సంఘాల సభ్యులు శుక్రవారం హెూలీ పండుగ ఘనంగా జరుపుకున్నారు. హెూలీ పండుగ అంటేనే చిన్నారులకు ఎనలేని ఆనందపడతారు. అలాంటి హెూలీ పండుగ రోజు చిన్న పెద్ద లేకుండా రంగులు వేసుకుంటూ హెూలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు మోదుగ పువ్వు తో తయారుచేసిన రంగులను ఒకరికి ఒకరు చల్లుకుంటూ ఆనందంగా హెూలీ జరుపుకున్నారు. స్పీకర్ బాక్స్ దగ్గర నృత్యాలు చేసుకుంటూ హెూలీ పండుగను అందరూ ఆనందంగా సరదాగా గడిపారు. ఈ యువజన సంఘాల సభ్యులు హెూలీ ప్రాముఖ్యత గురించి మాట్లాడుతు ఒకసారి శివుడు చాలా కాలం పాటు తపస్సు చేసుకుంటుంటే.. శివుడి తపస్సుని భంగం చేసి పార్వతిని మోహించాలని.. శివుడి మీద ప్రేమ బాణం వేశాడు. దాంతో కోపించిన శివుడు తన మూడో కన్ను తెరిచి కాముడిని భస్మం చేసేశాడు. ఈ సంఘటన జ్ఞాపకార్థంగానే హెూలీ రోజున కామదహనం చేస్తారు. మన కోరికలను అదుపులో పెట్టుకోవాలనే సందేశాన్ని ఈ కథ తెలియజేస్తుంది. హెూలీ అంటే కేవలం రంగుల పండుగే కాదు.. మన భారతీయ సంస్కృతిలో ఐక్యతనూ, ఆనందాన్నీ పెంచే పండుగ. మన దేశంలో భోగి, సంక్రాంతి, హెూలీ వంటి పండుగలు అన్నీ ప్రకృతితో మనకున్న బంధాన్ని, మనుషుల మధ్య ప్రేమానురాగాల ప్రాధాన్యతను తెలియజేసేవే.

### మహిళ బిల్లులో బీసీలకు సబ్ కోట కల్పించక పోతే

# ఢిల్లీనీ దిగ్బంధిస్తాం

- పేరుకే మహిళ బిల్లు.. పెత్తనమంత మళ్లీ అగ్రకులలాకే..
- అగ్రవర్ణాలు లబ్దిపొందేదుకు మహిళ బిల్లు
- స్త్రీలంతా సమ్మక్క సారాలమ్మ, చాకలి ఐలమ్మలలై పోరాడాలే
- సగర మహిళా దినోత్సవ సభలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్
- తెలంగాణ సగర మహిళ సంఘం ఆధ్వర్యంలో అంబరంటిన సంబురాలు




హైదరాబాద్ వెలుతురు మార్చి 14:
కేంద్ర ప్రభుత్వం మహిళ బిల్లు ద్వార చట్టసభలలో మహిళలకుక 33% శాతం రిజర్వేషన్లు తీసుకొస్తుందని, ఈ బిల్లు వలన మెజార్టీగా ఉన్న బీసీ మహిళలకు ఎలాంటి ఉపయోగం లేదని,
ఈ బిల్లు పూర్తిగా అగ్రవర్ణాలు లబ్ది పొందేందుకే తీసుకవచ్చారని, ఇప్పుడున్న పటేళ్ల స్థానములో... పటేల్ అమ్మలు, దొరల స్థానంలో దొరసానమ్మలను చట్టసభల్లో తీసుకువచ్చేందుకే ఉపయోగ పడుతుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ లోని రెడ్ హిల్స్ లో ఉన్న ఎఫ్ టి సి సి ఐ (ప్యాప్సీ హౌస్ ) లో సగర ఉప్పర మహిళ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి అధ్యక్షతన శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం గణంగా నిర్వహించారు. మొదట బాగీరథ మహర్షి చిత్రపటానికి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతు స్త్రీ లేనిది సృష్టి లేదని.. ఏ రంగంలోనైనా స్త్రీలు ముందు వరుసలో ఉన్నారని చెప్పారు. 78 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో 94మంది మహిళలు చట్టసభలో అడుగుపెడితే ఇందులో 54మంది అగ్రకుల మహిళలని, 16మంది ఎస్సీలు, 13మంది ఎస్టీలు, 4గురు మైనార్టీ మహిళలు ఐతే
నేటి వరకు రాష్ట్రంలో 8 మంది మాత్రమే బీసీ మహిళ ఎమ్మెల్యేలు అయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 5% శాతం కూడా లేని అగ్రవర్ణ మహిళలు 54 మంది ఎమ్మెల్యేలుగా ఎన్నికైతే అరవై శాతం ఉన్న బీసీలు ఎనిమిది మంది ఎట్ల అయితరని అంటూ ఆయన ప్రశ్నించారు.

మహిళా సాధికారత సాధించాలంటే మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళ సబ్ కోట పెట్టాలని, ఉద్యమానికి మహిళలంతా సమ్మక్క సారాలమ్మ, రాణి రుద్రమదేవిలు, చాకలి ఐలమ్మగా తయారు అయ్యి కేంద్రం పై తెగించి పోరాడాలని ఆయనపిలుపునిచ్చారు. సగర మహిళంత సంఘటితమైనప్పుడే అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతారని ఆయన చెప్పారు.

విశిష్ట అతిథిగా హాజరయిన బిసి కమిషన్ మాజీ చైర్మన్ వి కృష్ణమోహన్ రావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని, పురుషులతో సమానంగా మహిళలు ముందడుగు వేసినప్పుడే సమాజం అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. భగీరథుని వారసులుగా సగర జాతి ఔన్నత్యం కోసం సగర మహిళలు చేపడుతున్న అనేక కార్యక్రమాలు ఇతర సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయని కొనియాడారు. బీసీ కులాలకు సగర సంగం ఆదర్శవంతంగా నిలుస్తుంది అనడంలో అతిశయోక్తి లేదని ఆయన అభిప్రాయపడ్డారు. బీసీలలో మరింత చైతన్యవంతం తేవడం కోసం కొనసాగుతున్న ఉద్యమంలో సగరులు ముందున్నారని అన్నారు. సమాజ నిర్మాణంలో కీలకమైన సగర జాతి న్యాయమైన డిమాండ్లు నెరవేర్చేందుకు ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించాలని అన్నారు. సగర మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి సగర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర, ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, కోశాధికారి వడ్లకొండ కుమారస్వామి సగర, రాష్ట్ర సంఘం ముఖ్య సలహాదారులు ఆర్.బి ఆంజనేయులు సగర, సగర భగీరథ ఆత్మగౌరవభవన వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ అస్కాని మారుతి సగర, శ్రీ యాదాద్రి భగీరథ సగర ఉప్పర అన్నదాన సత్రం అధ్యక్షులు కె.పి రాములు సగర, మహిళా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తంగడపల్లి పల్లవి సగర, ప్రధాన కార్యదర్శి అతినారపు విజయలక్ష్మి సగర, కోశాధికారి సూర జయమ్మ సగర, మహిళా సంఘం రాష్ట్ర సలహాదారులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు బర్ల మణిమంజరి సగర, రాష్ట్ర సగర మహిళా సంఘం మాజీ అధ్యక్షురాలు కుసుమ సగర, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు మర్క సురేష్ సగర, ప్రధాన కార్యదర్శి ఉప్పరి మహేందర్ సగర, కోశాధికారి చందుపట్ల సాయి గణేష్ సగర, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సగర సంఘం నాయకులు డాక్టర్ గిడ్డయ్య సగర, బీసీ సంక్షేమ సంఘం విద్యార్థి విభాగం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షులు మోడల్ రవి సగర, గ్రేటర్ యువజన సంఘం అధ్యక్షులు సీతారాం సగర తదితరులు పాల్గొన్నారు.



### ఉత్తమ సగర మహిళలకు సత్కారం

రాష్ట్రవ్యాప్తంగా గెజిటెడ్ హోదాలో పనిచేస్తున్న సగరం మహిళ అధికారులను, వివిధ హోదాలలో స్వచ్ఛందంగా సమాజానికి సేవ చేస్తున్న సగరం మహిళలకు రాష్ట్ర మహిళా సంఘం ఈ సందర్భంగా ఘనంగా సత్కరించింది. వారి సేవలను కొనియాడింది. వివిధ రంగాలలో సేవలందిస్తున్న సగర మహిళా సేవకులకు ప్రోత్సాహాన్ని అందిస్తూ ఆత్మీయ సత్కారాన్ని నిర్వహించింది. గ్రేటర్ హైదరాబాద్ తో పాటు ఇతర అన్ని జిల్లాలలో ఉన్న సగర మహిళలు ఈ మహిళా దినోత్సవ వేడుకలలో వేలాది మంది హాజరయ్యారు.

### రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబానికి రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయం చెక్కు పంపిణీ


రాష్ట్ర సగర సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల జనగణన లో భాగంగా బీమా తో కూడిన సభ్యత్వం పొంది రోడ్డు ప్రమాదంలో ఇటీవల మరణించిన కొత్తగూడెం జిల్లా దమ్మపేట వాసి పెరుమాళ్ళ మహా లక్ష్మయ్య సగర కుటుంబానికి చేయూతనందిస్తూ ప్రమాద బీమా కింద వచ్చిన 2 లక్షల రూపాయల చెక్కును ఈ సందర్భంగా బాధిత కుటుంబమైన మహా లక్ష్మయ్య సగర పుల్లమ్మ సగరకు అందజేయడం జరిగింది

# యాపిల్ సాగుపై అవగాహన పెంచుకోవాలి

### హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి



నల్లగొండ వెలుతురు మార్చి 14:
యాపిల్ సాగుపై అవగాహన పెంచుకోవాలని హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల పులిమామిడి గ్రామంలో యాపిల్ సాగును ఆయన పరిశీలించారు. వ్యవసాయాన్ని నమ్ముకున్న రైతులు కొత్తగా ఆలోచాలన్నారు. ప్రత్యామ్నాయ పంటలు... ఆదాయం చేకూర్చే పంటల సాగుపై కొందరు అన్నదాతలు దృష్టి సారించాలన్నారు. వరి, మొక్కజొన్న, పత్తిపంట లతో శ్రమ ఎక్కువ, ఫలితం తక్కువ వస్తుండడంతో లాభాలు పొందే ఇతర పంటల వైపు రైతులు మొగ్గుచూపాలన్నారు. సాగు చేసిన కశ్మీర్ యాపిల్ బేర్ సాగు రైతులు ఆకర్షించాలన్నారు. సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తూ లాభాలను ఆర్జించాలన్నారు. కొత్తగా సాగు చేసే పంట అధికారులు, ఇతర జిల్లాలకు చెందిన రైతులతో కలిసి సాగు వివరాలు తెలుసుకోవాలన్నారను. మొదట్లో కాస్త ఇబ్బంది ఎదురైనా ప్రస్తుతం లాభాలు రావడంతో సంతృప్తిగా ఉంటుందన్నారు. ఆయన వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బైకాని లక్ష్మయ్య యాద్, కోట నాగిరి, నాగరాజు, హనుంత్ రెడ్డి, సైదులు తదితరులు ఉన్నారు.



## కోమ్మాయిగూడెం గ్రామంలో ఘనంగా హెూలీ వేడుకలు

రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 14
కోమ్మయిగూడెం గ్రామంలో చిన్న , పెద్ద అనే భేదం లేకుండా హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. హెూలీ ఆడడం వలన మనిషి ఉల్లాసంగా , ఉత్సాహంగా, ఆనందంగా , సంతోషంగా చిన్న పెద్ద సంబంధం లేకుండా రంగులు పూసుకున్నారు.





## ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు మా పోరాటం ఆగదు

- అబ్రహం మాదిగ



జహీరాబాద్ వెలుతురు మార్చి 14:
ఎస్సీ వర్గీకరణ చట్టం చేసే వరకు ఉద్యోగ పరీక్ష ఫలితాలను విడుదల ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మొగుడంపల్లి మండల ఎమ్మార్పిఎస్ కన్వీనర్లు నిర్మల్, ప్రభాకర్ మాదిగల ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు 3వ రోజు దీక్షను ఏ. శ్రీనివాస్ బి అర్ ఎస్ యువ నాయకులు పూలమాలలు వేసి ప్రారంభించారు. ఉల్లాస్ మాదిగ మాట్లాడుతూ...ఎస్సీ వర్గీకరణ చట్టం అసెంబ్లీలో ఆమోదించి అమలులోకి తీసుకువచ్చేంత వరకు తమ పోరాటం ఆగదని అన్నారు. మాదిగల ఉద్యమాన్ని అణచివేసే నియంతృత్వ విధానాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే మానుకోవాలి అని హెచ్చరించారు. అబ్రహం మాదిగ మాట్లాడుతూ...ఉద్యోగ నోటిఫికేషన్ కు ఎస్సీ వర్గీకరణను వర్తింపజేస్తామని అసెంబ్లీలో మాట్లాడిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎందుకు ఆ మాట మీద నిలబడడం లేదని అన్నారు. అసెంబ్లీలో ఇచ్చిన మాటను తప్పిన ముఖ్యమంత్రికి తెలంగాణను పరిపాలించే అర్హత లేదని అన్నారు. మాదిగల పోరాటం నిరుద్యోగులకు వ్యతిరేకం కాదని , ఉద్యోగాల భర్తీలో మాదిగలకు, అన్ని కులాలకు న్యాయం జరగాలనేదే తమ ఉద్దేశం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ను ఎప్పుడో చెత్తబుట్టలో పడేసిందని అన్నారు. కానీ ఇప్పుడు అకస్మాత్తుగా ఉద్యోగ పరీక్షల ఫలితాలు విడుదల చేస్తూ నిరుద్యోగుల మీద కపట ప్రేమ చూపిస్తుందని అన్నారు. 17 వ తేదిన అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ చట్టం తెస్తామని ప్రకటించిన రేవంత్ రెడ్డి ఈ వారం రోజులు ఉద్యోగ ఫలితాలు నిలుపుదల చేస్తే ఏం నష్టం వస్తుందో తెలపాలని ప్రశ్నించారు. కేవలం ఎస్సీ కేటగిరిలోని ఉద్యోగాలన్ని మాలలకు దోచి పెట్టడానికే కుట్రబుద్ధితో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. రేవంత్ పాలనలో మాలలకు ఉద్యోగాలు లభిస్తే మాదిగలకు అరెస్టులు మిగిలిపోయాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్, ఎం ఎస్ పి, నాయకులు జైరాజ్ మాదిగ ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు, రాంచందర్ ఏం ఈ ఏఫ్, సుకుమార్, శ్రీనివాస్,కిట్టు, ప్రశాంత్, ధనరాజ్, రాకేష్, అఖిల్, సందీప్, సతీష్, సమృద్ధి, పవన్, అజయ్, ఏసురత్నం మాదిగ లు పాల్గొన్నారు.

## రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఘనంగా హెూలీ సంబరాలు





వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 14
రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. హెూలీ పండుగను పురస్కరించుకొని రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్న పోలీస్ అధికారులు, సిబ్బంది కలిసి ముందుగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కి రంగులు పూయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ అధికారులు, సిబ్బందికి రంగులు పూసి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ వేళ అధికారులు సిబ్బంది పరస్పరం రంగులు పూసుకోవడంతో పాటు బ్యాండ్ వాయిద్యాలతో పోలీస్ కమిషనర్, అధికారులు, సిబ్బంది, అందరు ఆనందం తో నృత్యాలు చేశారు. అనంతరం ఈ సంబరాల్లో పాల్గొన్న చిన్న పిల్లలకు పోలీస్ కమిషనర్ మిఠాయిలను అందజేసారు. ఈ హెూలీ వేడుకలను పురస్కరించుకొని పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరి కుటుంబంలో సంతోషాలు, వెల్లువిరియాలని, ఈహెూలీ పండుగ మీ జీవితాలను రంగులమయం చేయాలని తెలిపారు. ఈ వేడుకల్లో మంచిర్యాల డిసిప్ ఎ,బాస్కర్ ఐపిఎస్., అడిషనల్ డిసిపి అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, గోద్వారిఖని ఎసిపి ఎం.రమేష్ , ట్రాఫిక్ ఎసిపి నర్సింహులు, టాస్క్ ఫోర్సు ఎసిపి మల్ల రెడ్డి , ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, సిసి హరీష్ , ఎస్.ఐ, ఆర్ ఎస్ఐ లు ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టవర్ సర్కిల్లో బిజెపి శ్రేణుల హెూలీ సంబరాలు...



కరీంనగర్ వెలుతురు మార్చి 14:
కరీంనగర్ పట్టణం లోని టవర్ సర్కిల్లో బిజెపి శ్రేణులు హెూలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నేతలు బొంతల కళ్యాణ్ చంద్ర, కటకం లోకేష్ లు మాట్లాడుతూ ఈ హెూలీ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఉత్సాహాన్ని శక్తిని నింపాలని, ప్రజల్లో ఐక్యత రంగులు వేల్లి విరియాలన్నారు. రంగులతో నిండిన ఈ హెూలీ పండుగ జీవితంలో సుఖ సంతోషాలు, ఆనందాన్ని తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నట్టు పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి నాయకులు నాంపల్లి శ్రీనివాస్ , ఉప్పరపల్లి శ్రీనివాస్, పొన్నాల రాము, అరవింద్, భరత్ పర్వతాల మల్లేశం, హరీష్, సమరసింహారెడ్డి, శంకు, అల్లంకి సంతోష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమస్యతో ప్రజల తీవ్ర అవస్థలు





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 14**

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం లోని మిట్టపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఒకటో వార్డు ప్రజలు నీటి కొరతతో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేసవి కాలం రాకముందే నీటి కోసం ప్రజలు ఎండలో తిరుగుతూ తీవ్రంగా కష్టపడుతున్నారు. ప్రతిదినం నీటి కోసం పంచాయతీ సెక్రెటరీ నీ ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. తాగునీరు సైతం సరఫరా కాకపోవడంతో ప్రజలు దయనీయ స్థితిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఒకటో వార్డు ప్రజలు స్థానిక అధికారులను నీటి సమస్యను త్వరగా గుర్తించి, తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. నీటి సరఫరా కోసం బోర్లు వేయడం లేదా సరఫరా వ్యవస్థను మెరుగుపరచడం ద్వారా సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# ఎంఎల్ సీ సత్యం ను సన్మానించిన సీపీఐ నేత గాలయ్య కుటుంబం



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 14:**

నల్గొండ జిల్లా సీపీఐ పార్టీ జిల్లా ప్రధాన కార్య దర్శి, నెల్లికంటి సత్యం ఎమ్మెల్సీగా ఎన్నికైనక మొదటిసారి అతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా సీపీఐ పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ బచ్చనగోని గాలయ్య ఇంటికి వచ్చిన సందర్భంగా ఆయన కు ఘన స్వాగతం లభించింది , ఈ సందర్భంగా నెల్లికంటి సత్యం కు బచ్చనగోని గాలయ్య కుటుంబ సభ్యులు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు, అలాగే ఎంఎల్ సి సత్యం ను శాలువ తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో గాలయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# దళిత స్పీకర్‌ను అవమానించడం సబబేనా

- జగదీశ్ రెడ్డి క్షమాపణలు చెప్పాల్సిందే
- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ



**కామారెడ్డి,మార్చి14( వెలుతురు):**

బిఆర్ఎస్ పార్టీ అల్లరి చేయడం ద్వారా సమస్యలను డైవర్ట్ చేయాలని చూస్తోందని, తమ తప్పుల కప్పిపుచ్చుకునేందుకు యత్నిస్తోందని ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. అసెంబ్లీలో స్పీకర్‌ను అవమానించిన జగదీశ్ రెడ్డి నీతి వాక్యాలు పలుకుతున్నారని మండిపడ్డారు. చేసిన తప్పులను ఒప్పుకోకుండా బిఆర్ఎస్ కూడి సిగ్గు లేకుండా వ్యవహరిస్తోందని అన్నారు. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని బడ్జెట్ సమావేశాలు ముగిసేవరకూ సస్పెండ్ చేయడం సరైనదేనని అన్నారు. జగదీశ్ రెడ్డి సస్పెన్షన్‌ను ఎత్తివేయాలంటూ.. బిఆర్ఎస్ నేతలు నిరసనలు చేయడం మరింత దుర్మార్గమని అన్నారు. గతంలో బిఆర్ఎస్, కెసిఆర్ ప్రభుత్వం దళితులకు విలువ ఇవ్వలేదని ఆయన అన్నారు. ఇప్పుడు తమ స్పీకర్‌ను బిఆర్ఎస్ అవమానించిందని మండిపడ్డారు. కెటిఆర్‌కు దళితులపై ఉన్న ప్రేమేంటో ప్రజలంతా గమనిస్తున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్ల ప్రభుత్వంలో ఉన్న మీరు స్పీకర్‌కు ఇస్తున్న విలువ ఏంటో తెలుసుకోవాలని పేర్కొన్నారు. దళిత స్పీకర్‌ను అవమానించి, అంబేడ్కర్ విగ్రహం ఎదుట ధర్నా చేస్తాననడం సిగ్గు చేటని అన్నారు. కెటిఆర్‌కు దళితులపై ఎలాంటి చిత్తశుద్ధి లేదని.. రెచ్చగొట్టేలా మాట్లాడి అసెంబ్లీని స్తంభింప చేస్తున్నారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరి యాగీని ప్రజలు చూస్తున్నారని, వీరికి తగిన బుద్ధి చెప్పడం ఖాయమని షబ్బీర్ అన్నారు.

# మంచిర్యాల జిల్లా లో అంబరాన్ని అంటిన హోలీ సంబరాలు

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 14**

మంచిర్యాల జిల్లాలోని చెన్నూరు, మంచిర్యాల, బెల్లంపల్లి నియోజకవర్గాలలో హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. బెల్లంపల్లి పట్టణంలో హోలీ సంబరాలను, కుల మతాలకు అతీతంగా, చిన్న పెద్ద తేడా లేకుండా, అధికారులు, కార్మికులు, సిబ్బంది, అనే వ్యత్యాసం లేకుండా, కృత్రిమ రంగులు కాకుండా, ప్రకృతి సిద్ధంగా తయారు చేసిన రకరకాల రంగులను చల్లుకుంటూ, శుక్రవారం ఘనంగా హోలీ నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ రమా దంపతులు స్థానికంగా లేకపోయినప్పటికీ, ప్రత్యేకమైన మెసేజ్తో నియోజకవర్గ ప్రజలకు పట్టణ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక తిలక్ క్రీడా మైదానంలో ఉదయం నుండే, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, రత్నం రాజన్న, రంగ రామన్న, బిజెపి నాయకులు కోడి రమేష్, నెంబర్ 2 క్రీడా మైదానంలో మార్వాడి యువకులు, వ్యాపారులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక కోర్టు ముందు న్యాయవాదులు, కాంగ్రెస్, టిఆర్ఎస్ సిపిఐ తెలుగుదేశం పార్టీల నాయకులు వారి అనుచరులతో బెల్లంపల్లి పట్టణంలో హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తన కార్యకర్తలతో బెల్లంపల్లి పట్టణంలోని ప్రధాన కూడలిలో రంగులు చల్లుకుంటూ, డాన్సులు చేస్తూ, హోలీ వేడుకలు జరుపుకున్నారు. స్థానిక న్యాయస్థానం బార్ అసోసియేషన్





అధ్యక్షులు చిప్ప మనోహర్, న్యాయవాది సాయికుమార్, కాంగ్రెస్ నాయకులు జమ్మికుంట విజయ్, నిజాం, తదితరులు హైదరాబాదులోని ఎమ్మెల్యే ఇంటి వద్ద హోలీ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య, చిలుముల శంకర్, నాతరి స్వామి, బండి రాము, సోగాల రవి, కారుకూరి రామచందర్, తదితరులు రంగులు చల్లుతూ, హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. స్థానిక ఏసిపి రవి కుమార్, వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ దేవయ్య, రూరల్ సీఐ అప్సలోద్దీన్, వారి కార్యాలయాల్లో, సిబ్బందితో ప్రజా ప్రతినిధులతో వ్యాపారస్తులతో, కలుస్తూ హోలీ శుభాకాంక్షలు తెలిపారు.స్థానిక న్యాయవాదులు, చేను రవికుమార్ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణంలో రంగులు చల్లుకుంటూ ఆనందంగా హోలీ సంబరాలు జరుపుకున్నారు.పట్టణంలోని హోటల్ వర్కర్స్ యూనియన్ కార్యవర్గం రేగుంట రాజలింగు ఆధ్వర్యంలో, హమాలి సంఘం సభ్యులు అధ్యక్షులు గెల్లి రాజలింగ యాదవ్, ఆధ్వర్యంలో హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. యోగా సభ్యులు, బీజేపీ నాయకులు, కొయ్యల ఏ మాజీ, అమ్రాజుల శ్రీదేవి, రాజేశ్వర్, శనిగారపు శ్రావణ్, తెలుగుదేశం పార్టీ నాయకులు టి, మని రామ్ సింగ్, సి పి ఐ పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, పట్టణ మైనారిటీ నాయకులు ఎండి గౌస్, అమానుల్లా ఖాన్, తదితరులు, స్థానిక పత్రిక ప్రతినిధులకు, పోలీస్ అధికారులకు, పట్టణ ప్రజలకు, వ్యాపారులకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# 11 ఏండ్ల పోరాటం.. 11స్థానాలకు వారిని పరిమితం చేశాం

- **అసెంబ్లీ గేటును తాకనీయమన్నారు...**
- **వందశాతం స్ట్రయిక్ రేటుతో సాధించి చూపాం**
- **ఎన్నికల్లో ఓడినా అడుగు ముందే వేసి చూపాం**
- **మనం నిలబడ్డం..టీడిపిని నిలబెట్టాం**
- **జనసేన ఆవిర్భావ సభలో పవన్ కళ్యాణ్ ప్రసంగం**

**పిఠాపురం,మార్చి14( వెలుతురు):**



జనసేన 11 ఏండ్ల ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్ని..ఎన్నో కష్టష్టాలను ఓర్చుకుని..వేధింపులను తట్టుకుని...అరాచక పార్టీని అధికారం నుంచి దింపడమే కాదు...11 సీట్లకే పరిమితం చేశామని జనసేనాని, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. అసెంబ్లీ గేటును కూడా తాకనివ్వమని చెప్పిన వారిని అధికారానికి దూరం చేశామని అన్నారు. ఎన్నికల్లో ఓడినా అడుగు ముందుకే వేశామని, ఎన్నికల్లో విజయం సాధించామని పవన్ కల్యాణ్ అన్నారు. కాకినాడ జిల్లా పిఠాపురం శివారులోని చిత్రాడలో ఏర్పాటు చేసిన జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభలో ఆయన ప్రసంగించారు. 'మనం నిలబడ్డాం.. పార్టీని నిలబెట్టాం. నాలుగు దశాబ్దాల టీడీపీని నిలబెట్టాం. 2019లో మనం ఓడిపోయినప్పుడు మీసాలు మెలేశారు.. జబ్బలు చరిచారు. మన ఆడపడుచుల్ని అవమానించారు. ప్రజల్ని ఇబ్బంది పెట్టారు. ఇదేం న్యాయం అని వీర మహిళలు అడిగితే కేసులు పెట్టి జైళ్లలో వేశారు. నాలుగు దశాబ్దాల సుదీర్ఘ అనుభవం ఉన్న నాయకుడిని కూడా జైల్లో పెట్టారు. నన్ను అణచివేసేందుకు అనేక కుట్రలు చేశారు. అసెంబ్లీ గేటు కూడా తాకనీయమని ఛాలెంజ్ చేశారు. 21 మంది ఎమ్మెల్యేలతో అసెంబ్లీలో, ఇద్దరు ఎంపీలతో పార్లమెంట్‌లో అడుగు పెట్టాం. దేశమంతా మన వైపు చూసేలా 100 శాతం సట్రయిక్ రేట్ సాధించాం అంటే అది జనసేన పవర్ అని అన్నారు. భయం లేదు కాబట్టే ఇంత దూరం వచ్చా. గుండె ధైర్యమే కవచం' అని పవన్ వివరించారు. 'జనసేన జన్మస్థలం తెలంగాణ.. కర్మస్థానం ఆంధ్రప్రదేశ్. నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ దాశరథి కృష్ణమాచార్యుల కవిత్వంతో ఆయన తన ప్రసంగాన్ని ప్రారంభించడమే గాకుండా దేశం కోసం నిలబడతామని ప్రకటించారు. . కరెంట్ షాక్ కొట్టి చావుబతుకుల్లో ఉంటే కొండగట్టు అంజన్న ప్రాణం పోశాడు. దాశరథి సాహిత్యం చదివి ప్రభావితం అయ్యా. రుద్రవీణ వాయిస్తా.. అగ్నిధారలు కురిపిస్తాం.. అనే మాటలు నిజం చేశాం. బహు భాషలే భారతదేశానికి మంచిదని ప్రకటించారు. మిళనాడు సహా అన్ని రాష్ట్రాలకు ఒకే సిద్ధాంతం ఉండాలి. జనసేన సభకు వచ్చి సినిమాల గురించి మాట్లాడవద్దు. ఎందుకంటే.. ఇక్కడున్న జనసైనికులంతా ప్రాణాలకు తెగించి వచ్చారు. 450 మంది జనసైనికులు సినిమాలను కాదు.. సిద్ధాంతాలను నమ్మి చనిపోయారు. వారి గౌరవం కోసం ఇక్కడ సినిమాల గురించి మాట్లాడవద్దని చెబుతున్నని అభిమానులను సుతిమెత్తగా వారించారు. అనేక ఇబ్బందులు పడి 11 ఏళ్లు పార్టీని నడిపా. మన పార్టీకి 11వ సంవత్సరం.. వాళ్లను 11 సీట్లకు పరిమితం చేశాం. నేను రాజకీయాల్లోకి వచ్చేందుకు సినిమా ఉపకరణం మాత్రమే. ఖుషీ సినిమా చూసి గద్దరన్న నన్ను ప్రోత్సహించారు. సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీపతి రాముడు నన్ను ఎంతో ప్రభావితం చేశారు. సగటు మధ్యతరగతి మనిషిగా బతకడమే నా కోరిక. చంటి సినిమాలో మీనాను పెంచినట్టు నన్ను పెంచారు. అలాంటి నేను సినిమాలు చేస్తానని, రాజకీయాల్లోకి వస్తానని ఎవరూ ఊహించి ఉండరు. నేను డిగ్రీ పూర్తి చేసి ఎస్ఐను కావాలని మా నాన్న అనే వారు. బయటకు వెళ్తే ఏమవుతానో అని మా ఇంట్లో నిత్యం భయపడేవారని పవన్ అన్నారు. జనసేన వంద శాతం స్ట్రయిక్ రేట్ సాధించిందంటే.. అందుకు ఏడు సిద్ధాంతాలే కారణం. ఎంతో ఆలోచించి ఏడు సిద్ధాంతాలు పెట్టాం. సినిమాల్లోనూ దేశ భక్తి ఉండాలని తపించేవాడిని. సమాజంపై అవగాహన లేకుండానే పార్టీ పెట్టేస్తామా? పార్టీ పెట్టాలంటే నాన్న ముఖ్యమంత్రి, మామయ్య కేంద్ర మంత్రి అయ్యుండాలా? బాబాయిని చంపించి ఉండాలి అని ఎక్కడా రాసిలేదు కదా? దశాబ్దం పాటు పార్టీని నడిపానంటే.. వ్యక్తిగత జీవితం నుంచి ఆరోగ్యం వరకు ఎంతో కోల్పోయా. అయినా.. ఈ జయకేతనం సంతృప్తి నిచ్చింది. సమాజంలో మార్పు కోసం వచ్చా.. ఓట్ల కోసం కాదు. భిన్నమైన వ్యక్తుల్లో ఏకత్వం చూడగలగడమే నా ఐడియాలజీ అని భావోద్వేగంతో అన్నారు. వ్యక్తిగా ఎదగాలి, అధికారమే ముఖ్యం.. దాని కోసం గూండాలను వాడుకుంటాం.. హత్యలు చేయిస్తాం. రూ.వేల కోట్లు దోచేస్తాం. కులాల మధ్య చిచ్చు పెడతాం.. కోడికత్తిని వాడుకుంటాం. తద్వారా లాభపడతామన్నది ఇంకో పద్ధతి. నేను అలాంటివి ఎంచుకోలేదు. సైద్ధాంతిక విధానాన్నే ఎంచుకున్నా. ఎంత పోరాటం చేస్తే ఇక్కడికి వచ్చాం.. అర్థం చేసుకోవాలి. బలమైన దేశం కావాలంటే.. బలమైన ప్రజలు ఉండాలి. దేశం కోసం బలంగా నిలబడే యువత ఉంటేనే దేశం మారుతుంది. భవిష్యత్తును నిర్మించే యువ నాయకత్వం రావాలి. భవిష్యత్తుకు దిశా నిర్దేశర చేయాల్సిన సమయం. సనాతన ధర్మం నా రక్తంలోనే ఉంది.. నిరూపించుకోవాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. అలాగే దేశం కోసం నిలబడే యువత రావాలి అన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి కనీసం వందమందిని ఎంపిక చేసి దేశం కోసం తయారు చేస్తామని అన్నారు. ఇక పవన్ కళ్యాణ్ ప్రసంగం ఆద్యంతం ఉద్వేగంగా, ఉత్తేజపూరితంగా, దేశం కోసం తానో సైనికుడిని అన్న తీరుగా సాగింది. ఓ రకంగా చెప్పాలంటే జనసేన జయకేతనం సభలో పవన్ కల్యాణ్ గర్జించారు. నిర్భంధాలను చిత్తు చేసి.. అధికార పీఠం ఎక్కిన తీరును ప్రస్తావించారు. అన్యాయాన్ని, అక్రమాలపై తన పోరాటం ఎప్పటికీ ఆగదని ఉద్ఘాటించారు. పవన్ తన ప్రసంగం ప్రారంభిస్తూ.. ఎంతో స్ఫూర్తిదాయకమైన పాటను ప్రస్తావించారు. అచ్చమిల్లై.. అచ్చమిల్లై అంటూ సాగే పాటను పాడారు. భయం లేదు.. భయం లేదు.. అంటూ తన ధైర్యానికి కారణాన్ని పేర్కొన్నారు జనసేనాని. ఇల్లేమో దూరం.. చేతిలో దీపం లేదు.. గుండె ధైర్యమే కవచంగా ధరించిన వాడిని కనుకే.. అన్నీ ఒక్కడినే అయి.. 2014 లో జనసేన పార్టీ స్థాపించాను. భావ తీవ్రత ఉంది కాబట్టే 2018 లో పోరాట యాత్ర చేశాం. ఓటమి భయం లేదు కాబట్టే 2019 లో పోటీ చేశాం. ఓడినా అడుగు ముందుకే వేశాను. మనం నిలబడ్డాం. పార్టీని నిలబెట్టాం. మనం నిలదొక్కుకోవడమే కాకుండా.. నాలుగు దశాబ్దాల టీడీపీని కూడా నిలబెట్టాం అన్నారు. నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నాయకుడిని అక్రమంగా జైలులో బంధించారు. వారి పార్టీ సీనియర్ నాయకులను రోడ్డు మీద రావాలంటే భయపడేలా చేశారు. ఇక నాలాంటి వాడిపై చేయని కుట్ర లేదు, తిట్టని తిట్టు లేదు, వేయని నిందలు లేవు. ఈ ఎన్నికలో అసెంబ్లీ గేటు కూడా తాకలేవు అని ఛాలెంజ్ చేసి తొడలు గొట్టినవారికి బుద్ధి వచ్చేలా ఆ గేట్లను బద్దలు కొట్టాం. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో 21 మంది ఎమ్మెల్యేలు, పార్లమెంట్‌లో ఇద్దరు ఎంపీలతో అడుగు పెట్టాం. దేశమంతా తల తిప్పి తిరిగి చూసేలా ఘన విజయం సాధించాం. ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని నిలబెట్టాం. ఈరోజు జయకేతనం ఎగురవేస్తున్నాం. అలాగే తెలంగాణపై పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. జనసేన జన్మ స్థలం తెలంగాణ అయ్యింది.. కర్మ స్థలం ఆంధ్రప్రదేశ్ అయ్యింది. కృష్ణమాచార్య మాటలు.. మాకే కాదు.. మన ప్రజలకు ఊతమిచ్చాయి. నా గుండె లోత్తుల్లో నుంచి మీ అందరికీ ధన్యవాదాలు. మూగబోయిన కోటి మంది తమ్ముళ్ల గళాన్ని వినిపించిన నా తెలంగాణా కోటి రతనాల వీణ. అలాంటి కోటి ధివిటీల కాంతి జ్యోతి తెలంగాణా. ఆనాడు కరెంటు షాక్ తగిలి ప్రాణాపాయ స్థితిలో ఉన్న నాకు చనిపోబోయిన నాకు కొండగట్టు ఆంజనేయుడి ఆశీస్సులు.. నన్ను ప్రేమించే ప్రజల దీవెన నాకు ఊపిరి ఇచ్చింది. అలాంటి తెలంగాణ బిడ్డలందరికీ నా హృదయపూర్వక వందనాలు. బండెనక గట్టి.. పదహారు బండ్లు కట్టి.. అంటూ కాళ్లకు గజ్జె కట్టి.. చేతికి కర్ర పెట్టి.. ఆటని, పాటని ఆయుధంగా మలిచిన వాడు.. యువతలో స్పూర్తిని నింపినవాడు. నేను కనిపిస్తే ఎలా ఉన్నావు తమ్ముడు అని ఆప్యాయంగా పలకరించే.. మన దగ్గర లేని నా గద్దరన్న. మా ఆడపడుచులు, వీర మహిళల స్పూర్తి, పోరాటాన్ని నేను మరువను. మీరంతా రాణి రుద్రమలు.. జనసేన వీరమహిళలు.. అందరి క్షేమం కాంక్షించే సూర్య కిరణాల లేలేత కిరణాలు. తేడా వస్తే కాల్చి ఖతం చేసే లేజర్ భీమ్‌లు.. మా జనసేన వీర మహిళలు అంటూ తన ప్రసంగంలో పార్టీ శ్రేణుల్లో సరికొత్త జోష్ నింపారు పవన్ కల్యాణ్.తన ప్రసంగం సందర్భంగా పవన్ కల్యాన్ భారత్ మాతాకీ జై అని నినదించారు. నేడు హెలీ పండుగ.. మైత్రిని పంచే పండుగ. చెడు పోయింది.. మంచి వచ్చింది అని ఉత్సవం చేసే పండుగ. మన జయకేతనం ఎగుర వేసిన రోజు.. హెలీ రావడం యాధృచ్ఛికం కాదు.. భగవంతుని నిర్ణయం. తమిళనాడు షణ్ముఖ్ యాత్రకు వెళితే.. నాపై ఎంతో ప్రేమ చూపించారు. తమిళనాడు ప్రజలందరికీ మనస్ఫూర్తిగా నా నమస్కారాలు. మహారాష్ట్ర వెళితే.. సినిమా పరంగా కాకుండా రాజకీయ పరంగా కూడా నాపై అబిమానం చూపారు. ఎన్డీయే కూటమి కోసం అక్కడ ప్రచారం చేయగా.. 95శాతం విజయం సాధించాం. కర్నాటకలో కూడా నా మీద ప్రేమ చూపించేవాళ్లు ఎంతో మంది ఉన్నారు. బహుభాషా ప్రావీణ్యం ఎంతో మంచిది అన్న పవన్.. భారత్ మాతాకీ జై అని నినదించారు. 2009 లో ప్రజారాజ్యంతో నా రాజకీయం ప్రారంభమైంది. కానీ 2003 లో నా తండ్రికి చెప్పా.. నేను రాజకీయాల్లోకి వస్తా అని. నేను సమాజం మీద బాధ్యతతో ఆలోచించా. సినిమాల పరంగా ఎదగాలని అనుకోలేదు. నా ఖుషీ సినిమా చూసి.. గద్దర్ మా అన్నయ్యల ద్వారా నన్ను కలిశారు. ఏ మేరా జహా అనే పాటలో నా సీన్స్ చూసి.. నన్ను గద్దర్ అభినందించారు. ఆ తర్వాత మా ఇద్దరి మధ్య అన్నదమ్ముల అనుబంధం ఏర్పడింది. 2006 లో ఢిల్లీ నుంచి ఒక ప్రొఫెసర్ వచ్చి రాజకీయాల్లోకి వస్తారా అని నన్ను అడిగారు. నాకు అప్పుడు రాజకీయాలపై అవగాహన లేదని, మెచ్యూరిటీ వచ్చాక వచ్చి కలుస్తా అని చెప్పాను. ఆ వ్యక్తిని ఇప్పటికీ అప్పుడప్పుడు కలుస్తూ ఉంటాను. ఆయనే ప్రొఫెసర్ శ్రీపతి రాముడు గారు. నన్ను సినిమాల్లో చూసి ఓజీ అంటున్నారు. నేను సమాజం కోసం ఆలోచన చేసే ఇటువంటి వారిని చూస్తాను. అణగారిన వర్గాల కోసం పని చేసే వ్యక్తి మన ప్రొఫెసర్ గారు. నా గుండెల నుంచి ప్రొఫెసర్ గారికి ప్రేమను మాత్రం ఇవ్వగలను.. అంటూ సన్మానించిన పవన్ కళ్యాణ్. 11 సంవత్సరాల క్రితం పార్టీ పెట్టినప్పుడు ఒక్కడినే.. ఈ 11 యేళ్లల్లో నేను పడ్డ కష్టాలు, బాధలు ఏమిటో కొంతైనా మీతో పంచుకుంటాను. మీ అందరినీ గుండెల్లో పెట్టుకున్నాను.. మీరే నా కుటుంబం అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# బిఆర్ఎస్‌కు అధికార మత్తు వీడలేదు

- అందుకే స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు
- మండిపడ్డ పెద్దపల్లి ఎమ్మెల్యే వివేక్



**పెద్దపల్లి,మార్చి14( వెలుతురు):**
ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయినప్పటి కీ కూడా ఆపార్టీ లీడర్లకు ఇంకా అహంకారం తగ్గలేదని చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వా మి అన్నారు. వారి తీరు చూస్తుంటే ఇంకా అధి కారంలోనే ఉన్నామనే భ్రమలోనే ఉండి ఇష్టా రాజ్యాంగ మాట్లాడుతున్నారని విమర్శించారు. స్పీకర్ పదవిలో ఉన్నవారిని గౌరవించడం మన అందరి బాధ్యతని గుర్తుచేశారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం గోపాల్ రావు పేట్ లోని శ్రీ మల్లికార్జున స్వామి, దొంగతుర్తిలో వెంకటేశ్వర స్వామి వార్లను ధర్మపురి ఎమ్మెల్యే. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి దర్శించుకున్నారు. అనంతరం వివేక్ మాట్లాడుతూ 'స్పీకర్ పదవిలో ఉన్న వారిని అగౌర వపరిస్తే సస్పెండ్ చేసుదు న్యాయమే. రాష్ట్రరా జకీయాలను నాశనం చేసింది గత బీఆర్ఎస్ ప్రభుత్వం. అందుకే ప్రజలు ఓడించారు. నిన్నఅసెంబ్లీలో దళితుడైన స్పీకర్ పై మాట్లాడిన తీరు దళితలపై మీ వ్యతిరేకత కనిపించింది. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు పూర్తి స్వేచ్ఛ ఉంది' అని తెలిపారు. 'గోపాల్ రావు పేట గ్రామంతోమా కుటుంబానికి మంచి అనుబంధం ఉంది. మీరు చూపే ప్రేమ మరువలేనిది. నేను ఎంపీగా ఉన్న రోజుల్లో ఇక్కడ బ్రిడ్జి మంజూరు చేయించా. గ్రామస్తుల కోరిక మేరకు విశాఖ ట్రస్ట్ నుంచి పాఠశాలల విద్యార్థులకు బెంచీలు అందించాం' అని వివేక్ తెలిపారు. అనంతరం ఇటీవల వివాహం జరిగిన పెద్దపల్లి పట్టణానికి చెందిన భూషణ్వేనా రమేష్ గౌడ్ కూతురు, అల్లుడిని ఆశీర్వదించారు. అలాగే పెద్దపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎలువక రాజయ్య ఏర్పాటు చేసిన లంచ్ కు హాజరయ్యారు.

# కొలిక్కిరాని తెలంగాణ బిజెపి అధ్యక్షపదవి

- బిసి నేతలల్లో ఒకరిని ఎంపి క చేసేందుకు కసరత్తు
- జాబితాలో ముందుకు చేరిన ధర్మపురి అర్వింద్ పేరు ?



**న్యూఢిల్లీ,మార్చి14( వెలుతురు):**
తెలంగాణలో కమల దళపతి ఎంపిక మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. రాష్ట్ర పగ్గాలు ఎవరికి అప్పగించాలనే అంశంపై జాతీయ నాయకత్వం తర్జనభర్జన పడుతోంది. తెలంగాణలో బీసీ వాదం బలంగా వినిపిస్తోన్న నేపథ్యంలో అధ్యక్షుడి ఎంపిక సవాల్‌గా మారింది. అయితే బిసినే చేస్తారన్న వాదనా ఉంది. లేకుంటే ఎస్సీని కుర్చీలో కూర్చోబెడతారన్న వాదనా ఉంది. ఈ క్రమంలో ధర్మపురి అర్వింద్ పేరు తాజాగా చర్చల్లో ముందుకు వచ్చినట్లు సమాచారం. ఆయన అయితే బండి సంజయ్ లాగా దూకుడుగా వ్యవహరిస్తారని అంటున్నారు. ఏప్రిల్‌లో జాతీయ అధ్యక్షుడి ప్రకటన ఉంటుందని భావిస్తున్నారు. అప్పటిలోగా దేశంలోని సగానికిపైగా రాష్ట్రాలకు పార్టీ అధ్యక్షులను ఎన్నుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో తెలంగాణ అధ్యక్షుడి ఎన్నిక మార్చి నెలాఖరులోపు ఉంటుందని పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు.ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి కేంద్రంలో కీలకమైన బొగ్గు, గనుల శాఖ మంత్రిగా ఉన్నారు. దీంతో పార్టీ రాష్ట్ర నాయకత్వ బాధ్యతలను మరొకరికి అప్పగించాలని భాజపా నాయకత్వం గతంలోనే నిర్ణయించింది. భాజపా రాష్ట్ర అధ్యక్ష పదవికి ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ, ధర్మపురి అర్వింద్, రఘునందన్‌రావులతోపాటు మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్‌రావు, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొంగిడి మనోహర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు తదితరుల పేర్లు సైతం వినిపిస్తున్నాయి. మురళీధర్‌రావు పేరు కూడా తెరపైకి రావచ్చని కొందరు నేతలు చెబుతున్నారు.భాజపా రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల అధికారిగా కేంద్ర మంత్రి శోభా కరంద్లాజేను పార్టీ జాతీయ నాయకత్వం ఇప్పటికే నియమించింది. తెలంగాణ భాజపా పగ్గాలను పార్టీలో ముందు నుంచి ఉన్నవారికే ఇస్తారా? ఇతర పార్టీల నుంచి వచ్చి ముఖ్యనేతలుగా ఉన్న వారికి అవకాశం ఉంటుందా? అన్నది తేలాల్సి ఉంది. ఇటీవల రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలను భాజపా కైవసం చేసుకోవడం ఆ పార్టీ శ్రేణుల్లో జోష్ పెంచింది.

# మూడు జిల్లాల విద్యార్థులకు గుడ్‌న్యూస్

- మరో ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ఏర్పాటుకు చర్యలు

**హనుమకొండ, మార్చి14( వెలుతురు):**




హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తి మండల కేంద్రంలో ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ఏర్పాటు చేసేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. భవిష్యత్ అవసరాల దృష్ట్యా 100 ఎకరాల విశాలమైన స్థలంలో ఈ క్యాంపస్ నిర్మించాలని అధికారులు భావిస్తున్నారు. ఈ క్యాంపస్ ఏర్పాటయితే.. బాసరలో మాత్రమే ఉన్న ట్రిపుల్ ఐటీ విద్య ఇప్పుడు హనుమకొండలో కూడా అందుబాటులోకి రానుంది. ఈ కొత్త క్యాంపస్ ఏర్పాటుతో మరిన్ని సీట్లు అందుబాటులోకి రానున్నాయి. వరంగల్, కరీంనగర్, మెదక్ జిల్లాల విద్యార్థులకు అనువుగా ఉండేలా ఎల్కతుర్తిని ఎంపిక చేశారు. గురువారం (మార్చి 13న) హన్మకొండ జిల్లాకు వచ్చిన అధికారులు.. క్యాంపస్ ఏర్పాటుకు భూమిని పరిశీలించి, కలెక్టర్‌తో చర్చలు జరిపారు. రెండేళ్లలో క్యాంపస్ సిద్ధం కావచ్చని అధికారులు చెప్తున్నారు. హన్మకొండ జిల్లాలో కొత్త ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ఏర్పాటుతో చుట్టుపక్కల జిల్లాల విద్యార్థులకు ఉన్నత విద్య సులభతరం కానుంది. బాసరలో మాత్రమే ఉన్న ట్రిపుల్ ఐటీ ఇప్పుడు హనుమకొండలో కూడా అందుబాటులోకి రానుండటం విశేషం. ఎల్కతుర్తి మండల కేంద్రంలో దాదాపు 100 ఎకరాల విస్తీర్ణంలో ఈ క్యాంపస్ నిర్మాణం జరుగుతుంది. ఈ కొత్త క్యాంపస్ ఏర్పాటుతో ట్రిపుల్ ఐటీలో మరిన్ని సీట్లు అందుబాటులోకి వచ్చి, మరింత మంది విద్యార్థులకు ఉన్నత విద్య అందుబాటులోకి వస్తుంది.

# రైలు హైజాక్ ఉగ్రవాదలు వెనక భారత్ హస్తం

- పాక్ ఆరోపణలను తిప్పికొట్టిన భారత్
- ఉగ్రవాదమే పాక్ మూలమని ప్రపంచానికి తెలుసని వెల్లడి





**న్యూఢిల్లీ,మార్చి14( వెలుతురు):**
బలోచిస్థాన్ రైలు హైజాకింగ్‌లో భారత్ పాత్ర ఉండొచ్చంటూ పాక్ విదేశాంగ శాఖ చేసిన ఆరోపణలపై భారత్ ఘాటుగా స్పందించింది. తన సమస్యలకు పొరుగువారిని బాధ్యుల్ని చేసే ప్రయత్నం మానుకోవాలని మండిపడింది. 'పాక్ చేసిన నిరాధార ఆరోపణలను మేము తిరస్కరిస్తున్నాము. ప్రపంచంలో ఉగ్రవాద కార్యకలాపాలకు మూలం ఎక్కడుందో ప్రపంచానికి అంతటికీ తెలుసని హెచ్చరించింది. ఎదుటి వారిపై నెపం నెట్టి బాధ్యుల్ని చేసే బదులు పాక్ ఆత్మపరిశీలన చేసుకోవాలని భారత్ ఘాటుగానే స్పందించింది. తన అంతర్గత సమస్యలకు, వైఫల్యాలకు ఇతరులు కారణమని అనడం మానుకోవాలని విదేశాంగ శాఖ రణధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. హైజాకింగ్ ఘటనపై పాక్ విదేశాంగ శాఖ ప్రతినిధి స్పందించారు. రైలును హైజాక్ చేసిన వేర్పాటువాదులు ఆఫ్ఘనిస్థాన్‌లోని తమ లీడర్లతో టచ్‌లో ఉన్నారని అన్నారు. బలోచ్ లిబరేషన్ ఆర్మీ కార్యకలాపాలను ఆఫ్ఘాన్ భూభాగంలో అనుమతించరాదని అక్కడి వారికి తాము గతంలో అనేకసార్లు స్పష్టం చేసినట్టు కూడా పేర్కొన్నారు. ఈ ఘటనలో పాలు పంచుకున్న పాత్రధారులు సూత్ర దారులు అందరిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా తమకు సహకరించాలని ఆఫ్ఘాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో విలేకరులు భారత్ ప్రస్తావన తెచ్చారు. బలోచ్ లిబరేషన్ ఆర్మీ కార్యకలాపాలకు గతంలో భారత్‌ను నిందించే పాక్ విధానంలో ఏమైనా మార్పు వచ్చిందా అని అన్నారు. దీనిపై పాక్ ప్రతినిధి స్పందిస్తూ తమ విధానంలో మార్పు ఏమీ లేదని అన్నారు. 'వాస్తవాల్లో మార్పు ఏమీ లేదు. పాక్‌పై ఉగ్రవాదం ఎగదోయడం వెనక భారత్ ఉంది. ఈ ఘటనలో మాత్రం కాల్ డాటా ఆఫ్ఘానిస్థాన్ పాత్ర సూచిస్తోంది. మేము అది మాత్రమే అన్నాము' అని అన్నారు. పొరుగు దేశాలను అస్థిరపరిచి ప్రపంచవ్యాప్తంగా హత్యలను భారత్ ప్రేరేపించే ప్రయత్నం చేస్తోందని కూడా అన్నారు. భారత మీడియా కూడా బలోచ్ చర్యలను పొగుడుతూ కథనాలు ప్రచురిస్తోందని, ఇది భారత విధానాలకు అద్దం పడుతోందని వ్యాఖ్యానించారు. దీంతో, భారత్ పాక్ తీరును ఎండగడుతూ గట్టి రిప్లై ఇచ్చింది. అయితే, రైలును తమ ఆధీనంలోకి తీసుకున్నామని ఇటీవల పాక్ ఆర్మీ పేర్కొంది. ఆపరేషన్ ముగిసినట్టు వెల్లడించింది. అయితే, బలోచ్ ఆర్మీ మాత్రం ఈ ప్రకటనను తోసి పుచ్చింది. బలోచిస్థాన్‌లో జరిగిన రైలు హైజాక్ ఘటనపై పాక్ విదేశాంగ అధికార ప్రతినిధి షఫ్ఖత్ అలీఖాన్ గురువారం మీడియాతో మాట్లాడుతూ భారత్‌పై అక్కసు వెళ్లగక్కారు. భారత్ తమ దేశానికి వ్యతిరేకంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని తీవ్ర ఆరోపణలు చేశారు. పొరుగుదేశాల్లో అస్థిరత నెలకొల్పేందుకు ప్రయత్నిస్తూ, ప్రపంచవ్యాప్తంగా హత్యాకాండకు పాల్పడుతోందని అన్నారు. సుమారు 425 మంది ప్రయాణికులతో క్వెట్టా నుంచి పెషావర్‌కు వెళుతున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్‌ఏ) వేర్పాటువాదులు బోలన్ ప్రాంతంలో మంగళవారం హైజాక్ చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో వేర్పాటువాద బలోచ్ మిలిటెంట్లు 33 మందినీ హతమార్చినట్లు పాకిస్థాన్ సైన్యం పేర్కొంది. రైలు హైజాక్ వెనక అఫ్గానిస్థాన్ హస్తం ఉందనేందుకు తమవద్ద బలమైన ఆధారాలు ఉన్నాయని పాక్ విదేశాంగ అధికార ప్రతినిధి చేసిన వ్యాఖ్యలపై అఫ్గానిస్థాన్ విదేశాంగ మంత్రిత్వశాఖ స్పందించింది. పాక్ చేస్తున్న నిరాధార ఆరోపణలను ఖండిస్తున్నట్లు పేర్కొంది. పాక్ బాధ్యతారహిత వ్యాఖ్యలు వారి దిగజారుడు విధానాలకు నిదర్శనమని అన్నారు. తమ సమస్యలను పరిష్కరించుకోలేని పాక్ ఇతర దేశాలపై నిందలు వేయడం మానుకోవాలని హితవు పలికింది.

# జన్మతఃపౌరసత్వం రద్దు వ్యవహారం

- ఫెడరల్ కోర్టు తీర్పుపై సుప్రీంకు ట్రంప్




**వాషింగ్టన్,మార్చి14( వెలుతురు):**
జన్మతః పౌరసత్వం రద్దుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పట్టుదలగా ఉన్నారు. తాజాగా తన ఆదేశాలను ఫెడరల్ కోర్టులు నిలిపివేయడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. యాక్టింగ్ సొలిసిటర్ జనరల్ సారా హారిస్ ఈ పిటిషన్ సాధారణమైనదని అభివర్ణించారు. మూడు దిగువ కోర్టుల్లో దాఖలైన పిటిషన్లను వ్యక్తిగత స్థాయికే పరిమితం చేయాలని ఆమె న్యాయస్థానాన్ని కోరారు. అంతేగాక, ట్రంప్ ఇచ్చిన ఆదేశాలు రాజ్యంగబద్ధమా..? కాదా..? అన్న విషయంపై అభిప్రాయాన్ని మాత్రం కోరలేదు. ట్రంప్ జారీ చేసిన ఈ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు తీవ్రమైన న్యాయపరమైన చిక్కులను ఎదుర్కొంటున్నాయి. మేరీల్యాండ్, మసాచుసెట్స్, వాషింగ్టన్ రాష్ట్రాల్లో పిటిషన్లు దాఖలు కావడంతో కోర్టులు ఇంజెక్షన్ ఆర్డర్లు జారీ చేశాయి. ఈ ఆదేశాలు దేశ ఎగ్జిక్యూటివ్ విభాగాన్ని రాజ్యంగపరమైన విధులు నిర్వహించకుండా అడ్డుకుంటున్నాయన్నారు. ఇటీవల ట్రంప్ సర్కారు తొలగించిన పలువురు ప్రొబేషనరీ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని ఆరు ఏజెన్సీలకు కాలిఫోర్నియాలో న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. అమెరికా చట్టాల ప్రకారం.. ఆ దేశ పౌరులకు పుట్టినవారికి మాత్రమే కాకుండా.. అమెరికాలో జన్మించిన ప్రతిఒక్కరికీ అక్కడి పౌరసత్వం లభిస్తుంది. అమెరికా గడ్డపై పుట్టినవారంతా ఈ దేశ పౌరులే అనే ఉద్దేశంతో 1868లో చేసిన 14వ రాజ్యాంగ సవరణ ద్వారా శరణార్థుల పిల్లలకు అమెరికా జన్మతః పౌరసత్వాన్ని అందిస్తోంది. ఇప్పటివరకు ఈ పక్రియ నిరంతరాయంగా కొనసాగింది. అయితే, తాజాగా ట్రంప్ జారీ చేసిన ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులతో దీనికి బ్రేక్ పడింది. ట్రంప్ ఉత్తర్వుల ప్రకారం.. బిడ్డకు జన్మనిచ్చే సమయానికి తల్లిదండ్రులు అమెరికా పౌరులు కాకపోయినా, ఒకవేళ తండ్రి చట్టబద్ధంగా అమెరికాలో ఉన్నప్పటికీ.. శాశ్వత నివాసి కాకపోయినా పుట్టిన పిల్లలకు అమెరికా పౌరసత్వం రాదు. అలాగే, తండ్రి శాశ్వత నివాసి అయినప్పటికీ.. తల్లి తాత్కాలిక వీసా మీద అమెరికాలో నివాసం ఉంటున్నా అదే నియమం వర్తిస్తుంది. 2024 చివరినాటికి 5.4 మిలియన్ల మంది ప్రవాస భారతీయులు అక్కడ నివసిస్తున్నారు. అమెరికా మొత్తం జనాభాలో సుమారు 1.47 శాతం భారతీయులే. వీరిలో 34 శాతం మంది అమెరికాలో పుట్టినవారు. అయితే ట్రంప్ ఆర్డర్ రాజ్యాంగ పరిధిలోకి వస్తుందా రాదా అన్నది చర్చ చేస్తున్నారు.

# శరవేగంగా అమరావతి పునర్నిర్మాణం

- ప్రారంభ పనులకు ప్రధాని మోడీకి ఆహ్వానం

**అమరావతి,మార్చి14( వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. గతంలో నిలిచిపోయిన రాజధాని అమరావతి



పునఃనిర్మాణంపై దృష్టి పెట్టింది.. ఇప్పటికే అన్ని అడ్డంకులను అధిగమించి.. రాజధాని పనుల ప్రారంభానికి సిద్ధం అవుతోంది.. ఈ నేపథ్యంలో అమరావతి పునఃనిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోడీని ప్రభుత్వం ఆహ్వానించింది.. మొన్న ఢిల్లీ టూర్ లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో సమావేశమైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. రాజధాని అమరావతి నిర్మాణంపై చర్చించారు.. ఇప్పుడు రాష్ట్రంలో కూడా ఎన్డీయే ప్రభుత్వం ఉండడంతో ప్రధాని నరేంద్ర మోడీ చేత మళ్లీ రాజధాని ప్రారంభోత్సవం చేయిచాలనే ఆలోచనలో సీఎం చంద్రబాబు ఉన్నారు.. దీని కోసం వచ్చే నెలలో రెండు తేదీలను పరిశీలిస్తోంది ఏపీ ప్రభుత్వం.. అయితే, ప్రధాని మోడీ ఇచ్చే అపాయింట్‌మెంట్ ప్రకారం.. అందులో ఏదో ఒక డేట్ ఫిక్స్ అవుతుందంటున్నాయి ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. మొత్తంగా వచ్చే నెల మూడో వారంలో ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రానికి వచ్చే అవకాశం ఉందంటున్నాయి ఏపీ ప్రభుత్వ వర్గాలు.. రాజధాని అమరావతి ప్రాంతంలో నవ నగరాల నిర్మాణంపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది.. స్పోర్ట్స్ సిటీ, ఎలక్ట్రానిక్ సిటీల్లో ఏదో ఒకటి ప్రధాని నరేంద్ర మోడీచే శంకుస్థాపన చేయించాలనే ఆలోచనలో ఏపీ ప్రభుత్వం ఉన్నట్టుగా తెలుస్తోంది.. కాగా, రాజధాని అమరావతిలో మొత్తం రూ. 64,721 కోట్లతో 73 పనులను అంచనా వేసింది ఏపీ ప్రభుత్వం.. ఆ 73 పనుల్లో 63 పనులకు టెండర్లు పూర్తి చేశామని ఇప్పటికే మంత్రి నారాయణ వెల్లడించారు.. వాటి విలువ రూ. 39,678 కోట్లని తెలిపిన విషయం విదితమే.. అమరావతి నిర్మాణాలపై అసెంబ్లీలో సమాధానం ఇచ్చిన ఆయన.. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌ల భవనాల నిర్మాణాలు, అసెంబ్లీ, హైకోర్టు భవనాల నిర్మాణాలకు శ్రీకారం చుట్టామని.. సీఆర్‌డీఏ అథారిటీ సమావేశంలో ఆమోదం తెలిపి సంస్థలకు లేఖలు ఇస్తామని పేర్కొన్నారు.. మొత్తంగా అమరావతి నిర్మాణానికి ప్రపంచ బ్యాంక్, ఏడీబీ రూ. 13,400 కోట్లు ఇవ్వడానికి అనుమతి ఇచ్చాయని.. కేఎఫ్‌డబ్ల్యూ బ్యాంక్ రూ. 5 వేల కోట్లు, హడ్కో నుంచి రూ. 11 వేల కోట్లు అనుమతివచ్చిందని తెలిపారు.. ఇక, కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ కింద రూ. 1560 కోట్లు ఇస్తుందని కూడా మంత్రి నారాయణ వెల్లడించిన విషయం విదితమే..



# సింహాచలంలో వైభవంగా డోలోత్సవం

**సింహాచలం,మార్చి14( వెలుతురు):**
విశాఖపట్నం జిల్లా సింహాచలం పుణ్యక్షేత్రంలో ఫాల్గుణ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని అప్పన్న స్వామి పెళ్లి చూపులు ఉత్సవం, డోలోత్సవం సంప్రదాయ బద్దంగా జరిగాయి. అర్చకులు స్వామి, అమ్మవార్లను సింహగిరి పైనుంచి మెట్ల మార్గంలో కొండ దిగువకు తీసుకొచ్చారు. పుష్కరిణి ఉద్యాన మండపంలో దేవతామూర్తులను ఉయ్యాలలో అధిష్ఠించి చూర్ణోత్సవం, వసంతోత్సవం, ఉయ్యాల సేవలు నిర్వహించారు. అప్పన్న స్వామి సోదరి, పైడితల్లి అమ్మవారి కుమార్తెతో స్వామికి పెళ్లి కుదిరిన సందర్భంగా అర్చకులు, గ్రామస్థులు ఆనందోత్సాహాల నడుమ రంగులు చల్లుకొని వేడుకలు నిర్వహించారు. డోలోత్సవం అనంతరం స్వామి అమ్మవార్ల గ్రామ తిరువీధి మహోత్సవం కనుల పండువగా సాగింది. ఏప్రిల్ 8న సింహగిరిపై శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షిక తిరు కల్యాణోత్సవం, రథోత్సవం వైభవంగా జరగనున్నాయి.

## పోలీసుల కస్టడీలో ఉన్న నిందితుడి మృతి

- పోలీసుల చిత్రహింసలతోనే చనిపోయాడని బాధితుల ఆరోపణ



**నిజామాబాద్,మార్చి14( వెలుతురు):**
నిజామాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసుల కస్టడీలో ఉన్న ఓ నిందితుడు మరణించడం కలకలం సృష్టించింది. విచారణ నిమిత్తం కస్టడీలోకి తీసుకున్న నిందితుడు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందినట్లుగా పోలీసులు వర్గాలు తెలిపాయి. అయితే పోలీసులు చిత్రహింసలు పెట్టడంతోనే మరణించాడని అతని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. హాస్పిటల్ ముందు ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాల జిల్లాకు చెందిన సంపత్ అనే యువకుడు శ్రీరామ ఇంటర్నేషనల్ మ్యాన్ పవర్ కన్సల్టెన్సీలో మేనేజర్‌గా పనిచేస్తున్నారు. అతని ద్వారా గల్ఫ్ దేశాలకు వెళ్లి మోసపోయిన ఇద్దరు బాధితులు ఫిర్యాదు చేశారు. దీంతో నిజామాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు సంపత్‌తోపాటు మరో ఏజెంట్‌పై పది రోజుల క్రితం కేసు నమోదు చేశారు. వారిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. అయితే బాధితుల డబ్బులు రికవరీ కోసం సైబర్ క్రైమ్ పోలీసులు విచారణ నిమిత్తం రెండు రోజుల క్రితం కోర్టు అనుమతితో కస్టడీకి తీసుకున్నారు. విచారణలో భాగంగా గురువారం మధ్యాహ్నం సంపత్‌ను తన స్వస్థలమైన జగిత్యాలకు తీసుకువెళ్లారు. గురువారం రాత్రి 9.45 నిమిషాలకు తిరిగి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. కొద్ది సేపటికే తన చెయ్యి నొప్పిగా ఉందని నిందితుడు చెప్పడంతో చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అక్కడికి వెళ్లిన కొద్ది సమయానికి సంపత్ మరణించాడు. దీంతో పోలీసులు విషయాన్ని అతని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. శుక్రవారం ఉదయం నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకున్న మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు హాస్పిటల్ ముందు ధర్నా నిర్వహించారు. పోలీసుల టార్చర్ వల్లే సంపత్ చనిపోయాడని అతని కుటుంబ సభ్యులు ఆరోపించారు. సంపత్ మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనేపథ్యంలో హాస్పిటల్ వద్ద పోలీసులు భారీగా మోహరించారు. ఈ ఘటనపై విచారణ నిర్వహించేందుకు మేజిస్ట్రేట్ నిజామాబాద్ జిల్లా ప్రభుత్వాసుపత్రికి రానున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

## భారీగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు



**హైదరాబాద్,మార్చి14( వెలుతురు):**
తెలంగాణలో పగటి ఉష్ణోగ్రతలు భారీగా పెరిగాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటాయి. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆదిలాబాద్‌లో గురువారం అత్యధికంగా 40.3 డిగ్రీలు, నిజామాబాద్‌లో 40.1 డిగ్రీల ఉష్ణోగ్రతల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ క్రమంలో శుక్రవారం ఆదిలాబాద్, కుమ్రంభీం, మంచిర్యాల, జగిత్యాల జిల్లాలకు వాతావరణ కేంద్రం ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలో రాగల మూడురోజుల్లో మూడురోజుల్లో ఉదయం పొగమంచే ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే, ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరుగుతాయని పేర్కొంది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. శనివారం 42 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంటూ.. ఏడు ఏడు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల్లోనూ 39 డిగ్రీల వరకు గరిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డయ్యే అవకాశం ఉందని పేర్కొంది. సాధారణం కన్నా 3.3 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రవ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఈ క్రమంలో పలుచోట్ల రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రుతుపవనాల సీజన్ ముగియడంతో.. జనవరి చివరి వారం నుంచే ఎండలు భారీగా పెరిగాయి. భానుడి ఉదయం నుంచే ప్రతాపం చూపిస్తుండడంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. ఉదయం నుంచే భానుడు ప్రతాపం చూపుతుండడంతో జనం అల్లాడిపోతున్నారు. ఎండాకాలానికి ముందే ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతుండడంతో జనం భయాందోళనకు గురవుతున్నారు. ఏప్రిల్, మే మాసాల్లో ఎండలు ఏ స్థాయిలో ఉంటాయోనని పేర్కొంటున్నారు. ఓ వైపు ఎండలు పెరుగుతుండడంతో అందరూ జాగ్రత్తగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అత్యవసరమైతే తప్పా.. ఎండల్లో బయటకు వెళ్లకూడదని సూచిస్తున్నారు. బయటకు వెళ్లినా గొడుగులు వెంట తీసుకువెళ్లాలని.. వడదెబ్బ బారినపడకుండా జాగ్రత్త వహించాలని సూచిస్తున్నారు.

## జూబ్లీహిల్స్‌లో తరచూ రోడ్డు ప్రమాదాలు

- ఫుట్‌పాత్‌పైకి ఎక్కిన కారు.. డ్రైవర్‌కు గాయాలు

**హైదరాబాద్,మార్చి14( వెలుతురు):**
మద్యంమత్తులో ఇటీవల జూబ్లీహిల్స్‌లో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. గడిచిన నెలరోజుల వ్యవధిలో పలువురు రోడ్డు ప్రమాదాలకు గురైన సందర్భాలు ఉన్నాయి. బడాబాబులు, వాళ్ల పిల్లలే అధికంగా రోడ్డు ప్రమాదాల బారీన పడుతున్నారు. అతిగా మద్యం తాగి కారు డ్రైవింగ్ చేయడం.. ఆ తర్వాత ప్రమాదాలు చేయడం ఇటీవల బాగా కామన్ అయిపోయింది. తాజాగా శుక్రవారం మరో కారు జూబ్లీహిల్స్‌లో బీభత్సం సృష్టించింది. జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్ వన్‌లో ఉన్న సినీహీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఇంటి ముందు ఉన్న ఫుట్ పాత్ పైకి కారు దూసుకెళ్లింది. అతివేగంతో, అజాగ్రత్తతో బాలకృష్ణ ఇంటి ముందున్న ఫెన్సింగ్‌ను కారు ఢీకొట్టింది. డ్రైవర్ నిద్రమత్తే ప్రమాదానికి కారణమని స్థానికులు చెబుతున్నారు. మాదాపూర్ వైపు నుంచి జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్ 45 మీదుగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వైపునకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. అతివేగంతో దూసుకొచ్చిన కారును చూసి స్థానికులు పరుగులు తీశారు. ప్రమాదంలో ఫెన్సింగ్‌తో పాటు..కారు ముందు భాగం బాగా దెబ్బతింది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు గాయాలైనట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. పోలీసులకు ఈ విషయం తెలియడంతో సంఘటన స్థలానికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# కొండపర్తి గ్రామానికి మహర్దశ

**వరంగల్, మార్చి 14, ( వెలుతురు)**
కొండపర్తి.. ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని ఆదివాసీ కుగ్రామం. బయటి ప్రపంచంతో పెద్దగా సంబంధాలు లేని చిన్నపాటి పల్లె. అంతగా అభివృద్ధి కూడా ఎరుగని ఆ ఊరు గతేడాది ఆగస్టు 31న కురిసిన భారీ వర్షాలకు తీవ్రంగా నష్టపోయింది. గ్రామంలోని ఇళ్లు ధ్వంసం కాగా.. అక్కడి జనాలు కూడా కనీస సదుపాయాలు లేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి. అక్కడి ప్రజల దీనావస్థను తెలుసుకున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చలించిపోయారు. ఆ గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు.అప్పటి నుంచి ఆ గ్రామానికి మహర్దశ పట్టుకుంది. గవర్నర్ దత్తత తీసుకోవడం, మంత్రి సీతక్క చొరవ కలిసి రావడంతో ఆ ఊరు అభివృద్ధి వైపు అడుగులు వేస్తోంది. గ్రామాన్ని సంపూర్ణ అభివృద్ధి వైపు అడుగులు వేయించాలన్న గవర్నర్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్, ఐటీడీఏ అధికారులు గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కార్యాచరణ ప్రారంభించారు. ఈ మేరకు నిరుడు గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టగా.. అందులో పూర్తయిన కొన్ని పనులను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మంగళవారం తన చేతుల మీదుగా ప్రారంభించారు.ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని కొండపర్తి అనే కుగ్రామంలో కనీస సౌకర్యాలు లేక అక్కడి జనాలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గ్రామంలో మొత్తంగా 68 కుటుంబాలు ఉండగా.. 324 మంది జనాభా ఉన్నారు. కాగా జాతీయ రహదారికి కేవలం మూడు కిలోమీటర్ల దూరంలోనే ఉన్నప్పటికీ కొండపర్తి గ్రామానికి సరైన రవాణా మార్గం లేదు. దాదాపు ఐదేళ్ల కిందట గిరిజన సంక్షేమశాఖ రూ.కోటి అంచనా వ్యయంతో తారు రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టినప్పటికీ అటవీశాఖ అభ్యంతరం వ్యక్తం చేయడంతో పనులు ఆగిపోయారు.దీంతో గ్రామానికి రోడ్డు సౌకర్యం కరువైంది. అంతేగాకుండా గ్రామంలో మురుగుకాల్వలు కూడా లేక జనాలు ఇబ్బందులు పడాల్సి వచ్చేది. దశాబ్దాల కిందట నిర్మించిన భవనంలోనే అక్కడ స్కూల్ నడిపిస్తుండగా.. అది కూడా శిథిలావస్థకు చేరింది. దీంతో ఇక్కడి ప్రజలు అష్టకష్టాలు పడాల్సి వచ్చేది2024 ఆగస్టు 31న కురిసిన భారీ వర్షాలు, టోర్నడో కారణంగా కొండపర్తి సమీపంలోని అటవీ ప్రాంతంలో ఎకరాల మేర చెట్లన్నీ నేలకూలాయి. అదే సమయంలో కొండపర్తి గ్రామంలో 18 ఇళ్లు కూడా




ధ్వంసమయ్యాయి. ఒకేచోట పెద్ద ఎత్తున చెట్లు నేలకూలడం, అది కాస్త రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించడంతో స్థానిక మంత్రి సీతక్క, జిల్లా అధికారులు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఆ సమయంలోనే కొండపర్తి గ్రామాన్ని సందర్శించి, అక్కడి ఇబ్బందులను గుర్తించారు.కాగా కొండపర్తి దీనావస్థ తెలుసుకున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆ గ్రామాన్ని దత్తత తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు అదే విషయాన్ని ప్రకటించి, గ్రామంలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించేలా ఆఫీసర్లకు ఆదేశాలు ఇచ్చారు. దీంతో అధికారులు గ్రామాన్ని సందర్శించి, అక్కడున్న సమస్యలన్నింటినీ గుర్తించారు. ఆ తరువాత గవర్నర్ ఆదేశాల మేరకు అభివృద్ధి పనులకు కార్యాచరణ రూపొందించారు.అభివృద్ధి బాట పట్టించడంలో భాగంగా మొదట గ్రామస్తులందరికీ పక్కా ఇళ్లు కట్టించే పనికి శ్రీకారం చుట్టారు. గ్రామంలో రెండే పక్కా ఇళ్లు ఉండగా.. మిగతా వారందరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించేందుకు కసరత్తు చేస్తున్నారు. రూ.68 లక్షలు వెచ్చి రెడ్కో ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి సొలార్ విద్యుత్తు సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపడుతున్నారు.గ్రామంలో అన్ని వీధులకు సిమెంట్ రోడ్లు, మురుగు కాల్వలు ఏర్పాటు చేస్తున్నారు. రూ.70 లక్షలతో రెండు కమ్యూనిటీ భవన నిర్మాణాలు ప్రారంభించారు. గ్రామంలోని పురుషులు, మహిళలను ఐదు టీమ్లుగా విభజించి, విస్తరాకుల తయారీ, కుట్లు, అల్లికలు, శానిటరీ వస్తువులు, మసాలల తయారీపై శిక్షణ ఇచ్చే కార్యక్రమానికి కూడా శ్రీకారం చుట్టారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.దత్తత తీసుకున్న కొండపర్తి గ్రామంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ స్థానిక మంత్రి సీతక్కతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు నిర్వహించారు. రూ.35 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ బిల్డింగ్ ను ప్రారంభించారు. అందులోనే మహిళలు, యువతకు వృత్తి, నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నారు.రూ.10 లక్షలు వెచ్చించి శిథిలావస్థలో ఉన్న పాఠశాలకు రిపేర్లు చేసి ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ రూమ్ ను ప్రారంభించారు. రూ. 6.50 లక్షలతో ఏర్పాటు చేసిన కుమ్రం భీం, బిర్సాముండా విగ్రహాలను ఆవిష్కరించారు. 300 ఎకరాల భూమికి సాగు నీరు అందేలా ఇందిరా జలప్రభ పథకం కింద వేసిన బోర్లను గవర్నర్, మంత్రి సీతక్క కలిసి ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశమయ్యారు.

## అక్రమ దందాతో అధికారులకు బెదిరింపులు

**కరీంనగర్, మార్చి 14, ( వెలుతురు)**
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మెట్ పల్లి మండలాల్లో గత కొంత కాలంగా అక్రమ ఇసుక రవాణాతో పాటు భూమి సెటిల్మెంట్ దందాలు చేస్తూ ఎదిరించిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడతామని బెదిరించిన ముగ్గురిని ఇబ్రహీంపట్నం పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రెండు సెల్ ఫోన్లు, 80 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు.మీడియా సమక్షంలో వారిని చూపించి మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి వివరాలు వెల్లడించారు. మెట్ పల్లి మండలం రాజేశ్వరరావు పేట కు చెందిన రెంజర్ల అజయ్, మెట్ పల్లి కి చెందిన బత్తుల భరత్, జెట్టి లక్ష్మణ్ ముగ్గురు ముఠాగా ఏర్పడి అక్రమ దందాకు తెరలేపారు.నిందితులు మెట్‌పల్లిలో అక్రమంగా ఇసుక రవాణా చేయడమే కాకుండా సెటిల్మెంట్ దందాలు చేస్తూ అమాయకులను బెదిరించి డబ్బులు వసూలు చేసి జల్సాలు చేశారు. చెప్పినట్టు ఎవరైన వినకపోతే వారిపై ఎస్సీ ఎస్టి అట్రాసిటీ కేసు పెడతామని బెదిరించి అందిన కాడికి దండుకునేవారని పోలీసులు తెలిపారు.గత నెల ఫిబ్రవరి 12న రేంజర్ల అజయ్.. రాజేశ్వరరావు పేటలో అక్రమంగా మొరం రవాణా చేస్తుండగా ఇరిగేషన్ డిపార్ట్మెంట్ డీఈఈ లక్కంపల్లి అరుణోదయ కుమార్ అడ్డుకున్నారు. అజయ్ ఈ విషయాన్ని రమేష్ కు ఫోన్ ద్వారా చెప్పగా రమేష్ అక్కడికి చేరుకొని అరుణోదయ కుమార్ ను దూషించాడు.అక్రమ రవాణాను అడ్డుకున్న అరుణోదయ్ కుమార్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతామని బెదిరించడంతో అతను అక్కడి నుండి పారిపోయాడు. ఆ తర్వాత అరుణోదయ కుమార్ కు బత్తుల భరత్ ఫోన్ చేసి, కులం పేరుతో దూషించారని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతామని బెదిరించాడు.కేసు పెట్టకుండా ఉండాలంటే మూడు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో భయపడ్డ అరుణోదయకుమార్ ఫోన్ ఫే ద్వారా రెండుసార్లు మొత్తం 1,10,000 రూపాయలు పంపించాడు. 40,000 నగదు ఇచ్చాడు. అయినప్పటికీ, ఇంకా 1,50,000 ఇవ్వాలని అధికారిపై ఒత్తిడి తీసుకురావడంతో, ఉదయ్ కుమార్ ఇబ్రహీపట్నం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు ఇబ్రహీంపట్నం శివారులోని గండి హనుమాన్ వద్ద ముగ్గురిని అరెస్టు చేసినట్లు సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.జగిత్యాల జిల్లా మెట్ పల్లిలో విలేకరిగా చలామణి అవుతూ అమాయకుల నుండి అక్రమ వసూళ్లకు పాల్పడుతూ, ప్రభుత్వ అధికారులపై నిరాధరమైన ఆరోపణలు చేస్తున్న గట్టేపల్లి రాజశేఖర్ అనే వ్యక్తిని మెట్ పల్లి పోలీసులు చేశారు. కళానగర్ కు చెందిన గట్టేపల్లి రాజశేఖర్ గత కొంత కాలంగా ఆర్ ఆర్ న్యూస్ పేరిట విలేకరి ముసుగులో అమాయక ప్రజలు, వ్యాపారులు, ప్రభుత్వ అధికారులను బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వసూలు చేస్తున్నాడనే ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు సిఐ నిరంజన్ రెడ్డి ప్రకటించారు.ప్రస్తుతం అరెస్ట్ అయిన ముగ్గురితో ఈ విలేకరి అక్రమ దందాలకు పాల్పడమే కాకుండా బ్లాక్ మెయిల్ కు పాల్పడంతో చీటింగ్ కేసు నమోదు చేసి అధికారులను బెదిరించడం పై చట్ట పరంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎవరైనా అక్రమ దందాలకు పాల్పడినా, బ్లాక్ మెయిల్ చేస్తూ బెదిరించినా పోలీసులను ఆశ్రయిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మరింత పెరిగిన హెచ్ఎండీఏ పరిధి

**హైదరాబాద్, మార్చి14( వెలుతురు):**
హైదరాబాద్ విస్తరణపై ఫోకస్ పెట్టిన రేవంత్ సర్కార్ తాజాగా హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ పరిధిని పెంచుతూ నిర్ణయం తీసుకుంది. HMDA స్థానంలో కొత్తగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ రీజియన్‌ను తీసుకొచ్చింది. హైదరాబాద్ ఔటర్ రింగు రోడ్డు చుట్టూ.. తెలంగాణ ముఖచిత్రం మార్చేలా రీజనల్ రింగు రోడ్డు ప్రాజెక్టు పట్టాలెక్కిస్తుండటంతో భవిష్యత్ అవసరాలను పరిగణనలోకి తీసుకుని నగర పరిధిని విస్తరించారు. అందులో భాగంగానే హైదరాబాద్ మెట్రోపాలిటన్ రీజియన్ ను ఏర్పాటు చేసింది. ఈ మేరకు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.దానకిశోర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.ప్రస్తుతం హెచ్ఎండీఏ విస్తీర్ణం 7,257 చదరపు కిలోమీటర్లు ఉంది. 7 జిల్లాలు, 74 మండలాలు, సుమారు 1000 గ్రామపంచాయతీలు, ఎనిమిది కార్పొరేషన్లు, 38కి పైగా మన్సిపాలిటీలు హెచ్ఎండీఏ పరిధిలో ఉన్నాయి. తాజాగా.. మరో 3 వేల చదరపు కిలోమీటర్లు విస్తరస్తూ.. హెచ్ఎంఆర్ పరిధిని 10,472.72 చదరపు కిలోమీటర్లగా నిర్ణయించారు. హెచ్ఎంఆర్ పరిధిలో 11 జిల్లాలు, 104 మండలాలు, 1355 రెవెన్యూ గ్రామాలు ఉండనున్నాయి. ప్రస్తుతం ఉన్న HMDA పరిధిలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్ జిల్లాలు ఉన్నాయి. వీటితో పాటుగా కొత్తగా నల్గొండ, వికారాబాద్, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ జిల్లాలను చేర్చారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ రీజియన్‌లో రంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా 533 రెవెన్యూ గ్రామాలున్నాయి. అతి తక్కువగా నాగర్‌కర్నూల్ జిల్లాలో మూడు గ్రామాలు మాత్రమే ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో ఇప్పటికే హెచ్ఎండీఏ పరిధిలో రెవెన్యూ గ్రామాలు ఉండగా.. వాటికి అదనంగా కొత్త గ్రామాలు హెచ్ఎంఆర్‌లో కలిపారు.జిల్లాల వారీగా గ్రామాలు చూసుకుంటే.. రంగారెడ్డి జిల్లాలో 533, మేడ్చల్-మల్కాజిగిరి163, యాదాద్రి-భువనగిరి 162, సంగారెడ్డి 151, మెదక్ 101, సిద్దిపేట 74, హైదరాబాద్ 64, వికారాబాద్ 54, నల్గొండ 31, మహబూబ్ నగర్ 19, నాగర్ కర్నూల్ 3 గ్రామాలతో కలిపి మ్నొత్తం 1,355 గ్రామాలు హెచ్ఎంఆర్ పరిధిలో ఉండనున్నాయి. కొత్తగా ఏర్పాటు చేసే హెచ్ఎంఆర్ పరిధితో ఆయా మండలు, గ్రామాల్లో భూములకు రెక్కలు రానున్నాయి. నగర శివారు ప్రాంత భూములకు ఇప్పటికే డిమాండ్ లక్షలు, కోట్లలో ఉండగా.. కొత్తగా చేరే మండలాల్లో భూముల ధరలు ఆకాశాన్ని తాకే ఛాన్స్ ఉంది.




### డబుల్ డెక్కర్ కారిడార్

హైదరాబాద్ నగరం విశ్వనగరంగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. నగరంలో ట్రాఫిక్ ప్రధాన సమస్య కాగా.. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ఇప్పటికే నగరంలో కొత్త ఫ్లైఓవర్లు, అండర్‌పాసులు నిర్మించారు. ఇక ఉత్తర తెలంగాణ ప్రజలు హైదరాబాద్ నగరంలోకి ఈజీగా చేరుకునేందుకు జాతీయ రహదారి 44పై సికింద్రాబాద్ జంక్షన్ ప్యారడైజ్ నుంచి తాడ్‌బండ్ జంక్షన్, బోయినపల్లి జంక్షన్ మీదుగా డెయిరీఫాం వరకు డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించేందుకు సిద్ధమయ్యారు. సీఎం రేవంత్ ఇప్పటికే ఈ పనులకు శంకుస్థాపన చేశారు.తాజాగా ప్రాజెక్టులో మరో ముందడుగు పడింది. ఈ ఎలివెటేడ్ కారాడార్ నిర్మాణంలో భాగంగా.. బేగంపేట వద్ద సొంరగం నిర్మించాల్సి ఉంది. ఈ టన్నెల్ మార్గం పనులకు ఎయిర్‌పోర్టు అథారిటీ నుంచి తాజాగా గ్రీన్ సిగ్నల్ వచ్చింది. మొత్తం కారిడార్ పొడవు 5.40 కిలోమీటర్లు కాగా.. ఇందులో టన్నెల్ మార్గం 0.6 కిలోమీటర్లు ఉండనుంది. బోయినపల్లి కూడలి నుంచి బాలంరాయి రోడ్డును కనెక్ట్ చేస్తూ ఈ సొరంగ మార్గం ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే ఎలివేటెడ్ కారిడార్ కోసం ప్రైవేటు ఆస్తులను అధికారులు గుర్తించారు. త్వరలో బాధితులకు నష్టపరిహారం అందజేయనున్నారు. రోడ్డుకు రెండు వైపులా 200 మీటర్ల వరకు వెడల్పు చేయాల్సి ఉంది. దీంతో ఈ ఆస్తులను అధికారులు గుర్తించారు. కంటోన్మెంట్‌లో రక్షణశాఖ ఆస్తులను కూడా హెచ్‌ఎండీఏకు అప్పగించే ప్రక్రియ జరుగుతోంది.కాగా, నేషనల్ హైవే 44పై రూ.1,580 కోట్ల వ్యయంతో ఈ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించనున్నారు. సికింద్రాబాద్ ప్యారడైజ్ నుంచి తాడ్‌బండ్, బోయినపల్లి జంక్షన్ మీదుగా డెయిరీ ఫామ్ రోడ్డు వరకు 5.40 కిలోమీటర్ల డబుల్డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్, జేబీఎస్ నుంచి శామీర్‌పేట ఔటర్ రింగు రోడ్డును కలుపుతూ 18.1 కిలోమీటర్ల మేర మరో ఎలివేటెడ్ కారిడార్ నిర్మించనున్నారు. ఈ ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణంతో ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యకు చెక్ పడనుంది. మేడ్చల్, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ రూట్లలో వెళ్లే వాహనాలకు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పనున్నాయి. ప్రస్తుతం నగరం నుంచి బయటకు వచ్చి ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే 3 నుంచి 4 గంటలకు పైగా సమయం పడుతోంది. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంతో సికింద్రాబాద్ నుంచి నాగ్‌పూర్ జాతీయ రహదారి వైపు ప్రయాణికుల ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి.

## సైకిల్ ఎంట్రీ.. మారనున్న గేర్

**హైదరాబాద్, మార్చి 14, ( వెలుతురు)**

తెలంగాణాలో తెలుగుదేశం పార్టీ తిరిగి తెలంగాణ రాజకీయాల్లో యాక్టివ్ కావాలని భావిస్తున్న తరుణంలో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం పెరిగింది. వచ్చే ఎన్నికల్లో గెలుపు తమదేనన్న ధీమా ఆపార్టీలో మరింతగా వ్యక్తమవుతుంది. బీఆర్ఎస్ కు తెలంగాణలో టీడీపీ రీ ఎంట్రీ ఉపయోగపడుతుందన్న విశ్లేషణలు కూడా ఊపందుకుంటున్నాయి. ఎందుకంటే ఏ రకంగా చూసినా అది కారు పార్టీకి లాభమేనని, సైకిల్ వస్తే కారు గేర్ మార్చడం ఖాయమన్న కామెంట్స్ సోషల్ మీడియాలో వినపడుతున్నాయి. తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ లుగా విడిపోయిన తర్వాత తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలహీనంగా మారిందనడంలో ఎలాంటి సందేహం లేదు. అందరూ ఒప్పుకుని తీరాల్సిందే. అయితే టీడీపీ ఓటు బ్యాంకు 2014, 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ కు టర్న్ అయ్యాయి. తర్వాత 2023 ఎన్నికల్లో టీడీపీలో అత్యధికశాతం ఓట్లు కాంగ్రెస్ కు మళ్లాయంటారు. పీసీసీ చీఫ్ గా రేవంత్ రెడ్డి ఉండటంతో తెలుగుదేశం పార్టీ క్యాడర్ తో పాటు ఓటర్లు కూడా గాంధీ భవన్ వైపు మొగ్గు చూపారన్న వాదనలో నిజముంది. 2023 శాసనసభ ఎన్నికల్లో హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీకి స్థానాలు దక్కకపోయినా ఖమ్మం, నల్లగొండ, మహబూబ్ నగర్, నిజామాబాద్ జిల్లాల్లో పార్టీకి సాలిడ్ గా సీట్లు రావడం కూడా టీడీపీ ఓటు బ్యాంకు సహకారం వల్లనేనన్నది కొందరి విశ్లేషణగా ఉంది. 2018లో మహా కూటమిలో కాంగ్రెస్ తో కలసి టీడీపీ పోటీ చేయడంతో అధికారంలోకి రాలేదన్న కామెంట్స్ కూడా నాడు వినిపించాయి.ఇప్పుడు బీజేపీతో పొత్తుతో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ రానుందన్న వార్తలు కారు పార్టీ నేతలకు ఖుషీ కబురుగా అనుకోవాల్సి ఉంటుంది. బీజేపీతో పొత్తు పెట్టుకున్నా టీడీపీని, కాంగ్రెస్ ను వేరుగా చూడలేరని, అందుకే ఈసారి ఎన్నికల్లో జనం తమ వైపు తిరుగుతారని గట్టి అంచనాలు వినపడుతున్నాయి. రానున్న కాలంలో కేసీఆర్ కూడా చంద్రబాబుపై విమర్శలు ఎక్కుపెట్టే అవకాశాలున్నాయి. అదే సమయంలో తెలంగాణ సెంటిమెంట్ ను కూడా మళ్లీ రగిలించే ప్రయత్నం చేస్తారు. ఇక్కడ బీజేపీ వచ్చినా, కాంగ్రెస్ వచ్చినా రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతింటాయని, సాగునీరు కూడా అందని పరిస్థితి నెలకొంటుందని చెప్పి ప్రజలను తమ వైపునకు తిప్పుకునే ప్రయత్నం గులాబీ బాస్ చేస్తారంటున్నారు. మొత్తం మీద టీడీపీ ఎంట్రీతో కారు పార్టీకే లాభమన్న విశ్లేషణలు బాగా వినపడుతున్నాయి.

## విచారణకు హాజరైన పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి



**హైదరాబాద్, మార్చి 14, ( వెలుతురు)**

ఫామ్‌హౌస్ కేసులో పోలీసుల విచారణకు హాజరయ్యారు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి . ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ఎమ్మెల్సీకి మొయినాబాద్ పోలీసులు రెండు సార్లు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఫామ్‌హౌస్‌లో జరిగిన కోడి పందాలపై మొదటి సారి ఇచ్చిన నోటీసులపై పోచంపల్లి సమాధానం ఇచ్చారు. అయితే రెండో సారి మాత్రం వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలంటూ పోలీసులు పేర్కొన్నారు. దీంతో శుక్రవారం ఉదయం వ్యక్తిగతంగా మొయినాబాద్ పోలీసుల ఎదుట విచారణకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. కాగా.. సంక్రాంతి పండుగ తర్వాత మొయినాబాద్ ఫామ్‌హౌజ్‌లో కోడి పందాలు, క్యాసినో నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ పోలీసులు ఫామ్‌హౌజ్‌పై దాడి చేశారు. కోడిపందాలు, క్యాసినో ఆడుతున్న దాదాపు 64 మంది అదుపులోకి తీసుకున్నారు. అలాగే దాదాపు రూ.30 లక్షల నగదు, 55 లగ్జరీ కార్లు, పందాల కోసం ఉపయోగించే 86 కోళ్లు, కోడి కత్తులను స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో 10 మంది తెలంగాణకు చెందిన వారు కాగా.. మిగిలిన వారు అంతా ఏపీ వాసులే. కోడిపందాలు నిర్వహిస్తున్న భూపతిరాజు శివకుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇంతకు ముందు రెండు మూడు సార్లు కూడా మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో కోడిపందాలు నిర్వహించినట్లు పోలీసులు గుర్తించారు. కేసును నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేబట్టారు. అయితే దర్యాప్తులో భాగంగా ఫామ్‌హౌస్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిదిగా పోలీసులు గుర్తించారు. దీంతో ఆయనకు పోలీసులు మొదటి సారి నోటీసులు ఇవ్వగా.. ఫిబ్రవరి 17 నోటీసులపై వివరణ ఇచ్చారు ఎమ్మెల్సీ. న్యాయవాదితితో కలిసి వచ్చిన పోచంపల్లి ఫామ్‌హౌస్‌కు సంబంధించి లిఖితపూర్వకంగా వివరణ ఇచ్చారు. అయితే మొయినాబాద్ ఫామ్‌హౌస్ తననే అని 2023లో రమేష్ కుమార్ రెడ్డి అనే వ్యక్తికి లీజుకు ఇచ్చినట్లు పేర్కొన్నారు. రమేష్‌తో పాటు మరొకరికి కూడా లీజ్‌కు ఇచ్చినట్లు చెప్పారు. లీజ్‌కు ఇచ్చిన భూమిని ఏపీకి చెందిన వ్యాపారి భూపతి రాజు శివ కుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ తీసుకున్నట్లు తెలిపారు. అయితే కోడిపందాలకు తనకు ఎలాంటి సంబంధం లేదని పోలీసులకు ఇచ్చిన లేఖలో వెల్లడించారు పోచంపల్లి శ్రీనివాస్. ఇదిలా ఉండగా.. రెండో సారి కూడా పోచంపల్లికి నోటీసులు ఇచ్చారు పోలీసులు. వ్యక్తిగతంగా హాజరుకావాలంటూ నోటీసుల్లో పేర్కొనడంతో ఈరోజు పోలీసుల ఎదుట బీఆర్ఎస్ ఎమ్మెల్సీ విచారణకు హాజరయ్యారు.

## చేపల వలకు చిక్కిన కొండచిలువ

**హైదరాబాద్, మార్చి 14, ( వెలుతురు)**



పండుగ పూట చేపలు పడదామని చెరువు వద్దకు వెళ్లారు. చెరువులో వల వేసి చేపల కోసం చూస్తున్నారు. ఇంతలో ఏదో బరువుగా తగలడంతో ఆశగా వలను పైకి గుంజారు. అందులో చేపలకు బదులు కొండ చిలువ ఉండటంతో చూసి ఆశ్చర్యానికి లోనయ్యారు. ఈ ఘటన వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని కొండాపురంలో చోటుచేసుకున్నది. హెూలీ పండుగ సందర్భంగా మత్స్యకారులు గ్రామంలోని ఊర చెరువులో చేపల కోసం వలలు వేశారు. ఈ క్రమంలో జాలర్ల వలలో కొండచిలువ పడింది. ఈ విషయం దావనంలా వ్యాపించడంతో కొండచిలువను చూసేందుకు గ్రామస్తులు పెద్ద ఎత్తున చెరువు వద్దకు చేరుకున్నారు.

# పడిపోతున్న పులులు, సింహాలు

**గాంధీనగర్, మార్చి 14, ( వెలుతురు)**

క్రమంగా తగ్గిపోతున్న పులుల సంతతి పరిరక్షణలో గుజరాత్ లోని గిర్ అభయారణ్యం ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడ ఆసియాటిక్ సింహాల సంరక్షణకు అనేక జాగ్రత్తలు తీసుకుంటారు. అయితే.. రాష్ట్రంలోని పులులు పెద్ద ఎత్తున మృత్యువాత పడుతున్నాయని అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. 2024 చివరికి గత రెండేళ్లలో రాష్ట్రంలో 286 సింహాలు చనిపోయాయని గుజరాత్ ప్రభుత్వం అసెంబ్లీలో అంగీకరించింది. వాటిలో 228 సహజ కారణాల వల్ల మరణించగా, 58 అసహజ మరణాలు సంభవించాయని తెలిపంది. ఈ సంక్షోభం చిరుతపులి సంతతికి కూడా విస్తరించినట్లు గణాంకాలతో సహా వెల్లడించింది. చిరుతల్లో గత రెండేళ్ల కాలంలో 456 మరణాలు సంభవించినట్లు గుర్తించిన అధికారులు.. వాటిలో 303 సహజ కారణాల వల్ల, 153 అసహజ కారకాలతో ప్రాణాలు కోల్పోయాయని ప్రకటించిందిగిర్ అభయారణ్యం ద్వారా అనేక జాగ్రత్తలు తీసుకుంటున్న గుజరాత్ రాష్ట్రంలోని ఏటికేటా.. సింహాలు, పులుల్లో అసజహ మరణాల సంఖ్య పెరుగుతుండడం కలవరపెడుతోంది. ఇదే విషయమై ప్రతిపక్ష ఎమ్మెల్యే శైలేష్ పర్మార్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. ఈ గణాంకాలను రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి వివరణ ఇచ్చారు. రెండేళ్ల క్రితం అంటే 2023లో మొత్తంగా 121 సింహాల చనిపోగా, 2024 నాటికి ఆ సంఖ్య 165కు పెరిగిందని అధికారులు తెలిపారు. ఈ మరణాల్లో పెద్ద సింహాలతో పాటు వాటి పిల్లల్లోనూ మరణాలు కనిపిస్తున్నాయని తెలిసింది. గుజరాత్ అధికారుల నివేదిక ప్రకారం.. 2023 నాటి



మరణాల్లో.. మొత్తం 58 పెద్ద సింహాలు చనిపోగా, మరో 63 సింహపు పిల్లలు కూడా ప్రాణాలు కోల్పోయినట్లు వెల్లడించారు. ఇక.. 2024 నాటికి ఈ సంఖ్య 85 సింహాలకు పెరగగా.. మరో 80 సింహపు పిల్లలు మృత్యువాత పడ్డాయని తెలిపింది.సింహాల మరణాల్లో సహజ మరణాలు, అసహజ మరణాలుగా వర్గీకరించిన అధికారులు.. సహజ కారణాల వల్ల 102 పెద్ద సింహాలు, 126 పిల్లలు మరణించినట్లు తెలిపారు. అదే సమయంలో అసహజ రీతిలో చనిపోయినట్లుగా గుర్తించిన సింహాల్లో 41 పెద్ద సింహాలు, 17 సింహపు పిల్లలు ఉన్నాయని, ఇవ్వన్నీ అసహజ రీతుల్లో మృత్యువాత పడడమే ఆందోళన కలిగిస్తోందని అంటున్నారు.మొత్తంగా భారత్లో తరిగిపోతున్న సింహాలు, పులల సంరక్షణకు ఎన్నో చర్యలు తీసుకుంటున్నా.. మరోవైపు అంతే స్థాయిలో సంక్షోభం ఇబ్బంది పెడుతోందని అంటున్నారు. ఈ గణాంకాలు గుజరాత్ రాష్ట్రంలో పెరుగుతున్న సంక్షోభానికి ఉదాహరణలు అని చెబుతున్నారు. గుజరాత్ సింహాల సంఖ్య పరిరక్షణ, ఆవాసాల ముప్పుల గురించి ఎన్నో ప్రశ్నలను లేవనెత్తుతున్నాయని అంటున్నారు. సింహాల మరణాల విషయమై ఆందోళనలు కలిగించే విషయాల్ని వెల్లడించిన తర్వాత.. గుజరాత్ ప్రభుత్వం శాసనసభలో చిరుతపులి మరణాలపై ఆందోళనకరమైన గణాంకాలను వెల్లడించింది. 2023లో 225 చిరుతపులుల మరణాలను ప్రభుత్వం నివేదించింది. ఆ మరుసటి ఏడాది 2024లో మరణాల సంఖ్య స్వల్పంగా పెరిగి 231కి చేరుకున్నట్లు తెలిపింది.రాష్ట్రంలోని చిరుత పులలో 2023లో 154 పెద్ద చిరుతపులులు, 71 పిల్లలు మరణించినట్లు అధికారులు గుర్తించారు. అలాగే.. 2024లో 162 చిరుతపులులు, 69 పిల్లలు చనిపోయినట్లుగా రికార్డులు వెల్లడిస్తున్నాయి. వీటిలో సహజ కారణాల వల్ల 201 పెద్ద చిరుత పులులు, 102 పిల్లలు మరణించినట్లుగా గుర్తించారు. మొత్తం 303 మరణాలు సంభవించాగా.. వాటిలో 115 చిరుత పులులు, 38 చిన్న కూనలు అసహజ రీతుల్లో చనిపోయినట్లుగా తెలిపారు.

# రాజకీయాల్లో హుందాతనం మిస్సవుతోందా



**హైదరాబాద్ మార్చి 14, ( వెలుతురు)**

రాజకీయాల్లోహుందాతనం పాటించాలి. సభా మర్యాదలను గౌరవించాలి. సభా సాంప్రదాయాలకు అనుగుణంగా నడుచుకోవాలి. అయితే ఏపీలో ఆ పరిస్థితి లేదు. మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘోరంగా ఓడిపోయింది. కనీసం ఆ పార్టీకి ప్రతిపక్ష హెూదా కూడా రాలేదు. దీంతో తనకు ప్రతిపక్ష హెూదా ఇస్తే కానీ సభకు రానని జగన్మోహన్ రెడ్డి తేల్చి చెబుతున్నారు. కనీసం ఆయన స్పీకర్ ఎంపిక సమయంలో కూడా సభకు హాజరు కాలేదు. స్పీకర్ ఎంపికలో ప్రతిపక్ష నేతదే కీలక పాత్ర. ఒకవైపు ప్రభుత్వ అధినేత, రెండో వైపు ప్రతిపక్ష నేత కలిపి స్పీకర్ ను గౌరవప్రదమైన కుర్చీలో కూర్చోబెట్టాల్సి ఉంటుంది. ఈ సాంప్రదాయానికి డుమ్మా కొట్టారు జగన్మోహన్ రెడ్డి.ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత శాసనసభకు హాజరయ్యారు జగన్మోహన్ రెడ్డి. పులివెందుల శాసన సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేశారు. కొద్దిసేపటికి సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. అటు తరువాత ఆయన సభకు హాజరు కాలేదు. ప్రతిపక్ష నేత హెూదా ఇవ్వకపోవడం వల్లే తాను సభకు హాజరు కాలేదని తేల్చి చెబుతున్నారు జగన్మోహన్ రెడ్డి. అయితే వరుసగా 60 రోజులపాటు సభకు హాజరు కాకుంటే అనర్హత వేటు పడుతుందని చెప్పుకొచ్చారు అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలు. దీంతో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు హాజరయ్యారు. అటెండెన్స్ రిజిస్టర్ లో సంతకాలు చేశారు. పది నిమిషాలు సభలో కూర్చున్నారు. అటు తరువాత సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. కనీసం గవర్నర్ ప్రసంగాన్ని కూడా వినలేదు.అయితే తెలంగాణ శాసనసభకుహాజరయ్యారు బిఆర్ఎస్ పక్ష నేత కెసిఆర్. 2023లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. సుమారు ఏడాదిన్నర తరువాత కెసిఆర్ సభకు హాజరయ్యారు. పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు వచ్చారు. గవర్నర్ ప్రసంగాన్ని పూర్తిస్థాయిలో విన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు గవర్నర్ ప్రసంగాన్ని అడ్డు చెప్పినా.. కెసిఆర్ మాత్రం అసాంతం విన్నారు. అనంతరం స్పీకర్ సభను వాయిదా వేయడంతో తమ పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి బయటికి వెళ్లిపోయారు. సీన్ కట్ చేస్తే కెసిఆర్, జగన్ మధ్య అదే తేడా అంటూ ఎక్కువ మంది వ్యాఖ్యానించారు. జగన్మోహన్ రెడ్డి ది వ్యూహాత్మక తప్పిదమని ఎక్కువమంది కామెంట్స్ చేస్తున్నారు. పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లే క్రమంలో శాసనసభను ఆయన వినియోగించుకోలేకపోతున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఎంతవరకు విపక్ష నేత కోసం పరితపిస్తున్నారని.. కానీ తాను ఒక విపక్ష ఎమ్మెల్యేను అన్న విషయాన్ని మరిచిపోతున్నారని ఎక్కువమంది గుర్తు చేస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి తీరును తప్పుపడుతున్నారు. ఈ విషయంలో తన రాజకీయ మిత్రుడు కేసిఆర్ నుంచి గ్రహించాలని కూడా సూచిస్తున్నారు.

# సునీతా విలియమ్స్ ప్రయాణానికి మళ్లీ బ్రేక్...

**న్యూఢిల్లీ, మార్చి 14, ( వెలుతురు)**

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో అనేక నెలల పాటు చిక్కుకుపోయి, ఇంకొన్ని రోజుల్లో భూమికి తిరిగి రావాల్సిన వ్యోమగాములు సునితా విలియమ్స్, బుచ్ విల్మోర్లకు మరో షాక్! వారిని భూమికి తిసుకొచ్చేందుకు బయలుదేరాల్సిన స్పేస్ఎక్స్ మిషన్.. చివరి నిమిషంలో ఆగిపోయింది. రాకెట్ లాంచ్ప్యాడ్లో చివరి నిమిషంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో బుధవారం క్రూ-10 ప్రయోగాన్ని వాయిదా వేసింది స్పేస్ఎక్స్.బోయింగ్కు చెందిన స్టార్లైనర్లో ప్రయాణించిన తర్వాత వ్యోమగాములు సునితా విలియమ్స్, బుచ్ విల్మోర్లు తొమ్మిది నెలలుగా అంతరిక్షంలో చిక్కుకుపోయిన విషయం తెలిసిందే. ప్లాన్ ప్రకారం.. అనుభవజ్ఞులైన అయిన వ్యోమగాములు కేవలం ఎనిమిది రోజులు మాత్రమే ఐఎస్ఎస్లో ఉండాలి. కానీ ఇప్పుడు 9 నెలలు దాటేసింది. వారిని అంతరిక్షంలోకి తీసుకెళ్లిన బోయింగ్కు చెందిన స్టార్లైనర్ క్యాప్సూల్ గత ఏడాదే భూమికి తిరిగి వచ్చింది.ఇద్దరు అమెరికా వ్యోమగాములు, జపాన్, రష్యాకు చెందిన ఒక్కొక్క వ్యోమగాములతో కూడిన నలుగురు సభ్యుల బృందంతో కేప్ కెనవెరాల్లోని కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి స్పేస్ఎక్స్ క్రూ-10 రాకెట్ని స్థానిక కాలమానం ప్రకారం బుధవారం రాత్రి 7.48 గంటలకు ప్రయోగించాల్సి



ఉంది. కానీ.. కౌంట్డౌన్ సమయంలో రాకెట్ లాంచ్ని రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. హైడ్రాలిక్ సిస్టెమ్లో సమస్యలు ఇందుకు కారణం. ఈ రాకెట్ లాంచ్ మళ్లీ ఎప్పుడు ఉంటుందో స్పేస్ఎక్స్ ప్రకటించలేదు!స్పేస్లో చిక్కుకుపోయిన వ్యోమగాములను త్వరగా తీసుకురావాలని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, స్పేస్ఎక్స్ సీఈఓ ఎలాన్ మస్క్ విజ్ఞప్తి చేయడంతో.. ఈ రాకెట్ లాంచ్ని రెండు వారాల ముందుకు తీసుకొచ్చింది నాసా.తొలుత మార్చ్ 26న క్రూ-10 ప్రయోగాన్ని నాసా షెడ్యూల్ చేసింది. కానీ రెడీగా ఉన్న స్పేస్ఎక్స్ క్యాప్సూల్ని స్వాప్ చేయడం ద్వారా మిషన్ను వేగవంతం చేసింది. కొత్త సిబ్బంది ఐఎస్ఎస్కి చేరుకున్న తర్వాత, విల్మోర్- విలియమ్స్, నాసా వ్యోమగామి నిక్ హేగ్, రష్యా వ్యోమగామి అలెగ్జాండర్ గోర్బునోవ్.. ఇప్పటికే సెప్టెంబర్ నుంచి ఐఎస్ఎస్లో ఉన్న (క్రూ -9 మిషన్) క్యాప్సూల్ ఉపయోగించి భూమికి తిరిగి వస్తారు.బోయింగ్ స్టార్లైనర్ని పరీక్షించిన తొలి వ్యోమగాములుగా విల్మోర్, విలియమ్స్ జూన్లో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లారు. అయితే, ప్రొపల్షన్ సిస్టమ్ పనిచేయకపోవడం వల్ల వారు స్పేస్క్రాఫ్ట్లో తిరిగి రావడం చాలా ప్రమాదకరంగా మారింది. అందుకే ఐఎస్ఎస్లో ఉండిపోయారు. దీనికి బదులుగా స్పేస్ఎక్స్ క్యాప్సూల్లో వారిని భూమి మీదకు రప్పించాలని నాసా నిర్ణయించింది.స్టార్లైనర్ అభివృద్ధి 2019 నుంచి నిరంతర సాంకేతిక సమస్యలు, బడ్జెట్ పెరుగుదలను ఎదుర్కొంది. ఇది ప్రోగ్రామ్ని గణనీయంగా ఆలస్యం చేసింది. దీనికి విరుద్ధంగా, కనీసం 4 బిలియన్ డాలర్ల విలువైన నాసా ఒప్పందం కింద అభివృద్ధి చేసిన స్పేస్ఎక్స్ క్రూ డ్రాగన్ చాలా సంవత్సరాలుగా పనిచేస్తోంది. ప్రస్తుతం ఐఎస్ఎస్కి సిబ్బందిని పంపించేందుకు ఉపయోగంలో ఉన్న ఏకైక యూఎస్ వ్యోమనౌకగా ఈ స్పేస్ఎక్స్ క్రూ డ్రాగన్.చాలా నెలల తర్వాత భూమి మీదకు తిరిగి వస్తుండటంతో సునీతా విలియమ్స్ చాలా ఎగ్జైట్ అయ్యారు. కానీ ఇప్పుడు మిషన్ వాయిదా పడింది!

## సర్కారీ స్కూళ్లలో ఏఐ

**హైదరాబాద్, మార్చి 14, ( వెలుతురు)**

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఎంపిక చేసిన ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో ఈనెల 15 నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధ) ఏ.ఐ ను వినియోగిస్తూ సులభతరంగా విద్యాబోధన చేసేందుకు చర్యలు చేపట్టారు. విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ ఈ విషయమై జిల్లా కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో ప్రకటించారు. పాఠశాల విద్యార్థుల పరిజ్ఞానం, నైపుణ్యం పెరిగేందుకు చేస్తున్న ప్రయత్నాలలో భాగంగా రాష్ట్రంలోని సర్కార్ బడుల్లో విద్యార్థుల పఠన సామర్థ్యాలను పెంచేందుకు ఏఐ.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యను అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఫిబ్రవరిలో సర్కార్ బడిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగిస్తూ విద్యార్థులకు సులభతరంగా విద్య బోధన చేసేందుకు గతంలో పైలెట్ ప్రాజెక్టు కింద 6 జిల్లాలో ప్రారంభించారు. వాటిలో..మెదక్ జిల్లాలో బూర్గుపల్లి, మాసాయిపేట , నిజాంపేట,తూప్రాన్, కాళ్లకల్, నర్సాపూర్, మండల పరిషత్ ప్రైమరీ స్కూల్స్ఎంపికయ్యాయి. భద్రాద్రి జిల్లాలో హన్మాన్బస్తీ, కేటీపీఎస్ కాలనీ, వికలాంగుల కాలనీ, తాతగుడిసెంటర్, పాలకొయ్య తండా, ఓల్డ్ కొత్తగూడెం ప్రైమరీ స్కూల్, ఖమ్మం జిల్లాలో ఎన్ఎస్ సీ ఖమ్మం, మల్లెమడుగు, పాండురంగాపురం, సత్తుపల్లి, సింగారెడ్డిపాలెం, రాజేంద్రనగర్ ప్రైమరీ స్కూల్స్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో జనతానగర్, కొంపల్లి, ప్రగతి నగర్, మల్లాపూర్, ఎల్లమ్మ బండ, బహదూర్పల్లి, నారాయణపేట్జిల్లాలో గూడె బెల్లూర్, ముడుమల్, కొల్లంపల్లె, దామరగిద్ద, కర్ని, శివాజీ నగర్, వికారాబాద్ జిల్లాలో ఓల్డాందూరు(తెలుగు మీడియం), దౌల్తాబాద్, కొట్బాస్పల్లి, రేగడ్మేల్వేర్, మల్కాపూర్గని, తాండూర్(ఉర్దూ మీడియం) స్కూళ్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యను అందించే ప్రోగ్రామ్ అమలైంది.అది మంచి ఫలితాలు ఇచ్చినందున రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే 3 నుంచి 5వ తరగతి విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు, అభ్యాస సామర్థ్యాలు పెంపొందించేందుకు ప్రతి జిల్లాలో కొన్ని ప్రాథమిక పాఠశాలలను ఎంపిక చేయడం జరిగింది. ఆయా జిల్లాల్లో ముందస్తుగా ఎంపిక చేసిన పాఠశాలల్లో వెనుకబడిన విద్యార్థులకు ఏ.ఐ వినియోగిస్తూ సులభతరంగా విద్యా బోధన చేయాలని నిర్ణయించారు. ఏ.ఐ. కోర్సు ద్వారా విద్యార్థులకు బోధన చేసేందుకు వీలుగా ప్రతి పాఠశాలలో ఐదు కంప్యూటర్లు, అవసరమైన ఇంటర్నెట్ కనెక్షన్, హెడ్ ఫోన్స్ ఇతర సామాగ్రి అందుబాటులో ఉండేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ కార్యదర్శి సూచించారు. జిల్లాలో ముందుగా ఎంపిక చేసిన పాఠశాలలో ఏ ఏ కోర్సు ద్వారా విద్య బోధన జరుగుతుందని, ఇక్కడ వచ్చే ఫలితాలను అంచనా వేస్తూ భవిష్యత్తులో దీన్ని మరింత విస్తరించి చర్యలు చేపడతామని పేర్కొన్నారు.ఇక ఏఐ ద్వారా విద్యార్థి సామర్థ్యం పెంపొందించే విషయంలో ఏఐ ముఖ్య భూమిక పోషించనుంది. వారి సామర్థ్యం మెరుగుపరిచే విధానంలో ఏఐ ఎంతగానో ఉపయోగపడనుంది.

## షూటింగ్‌లో గాయపడ్డ హీరోయిన్.. నుదుటిపై 13 కుట్లు

ఈ మధ్య సినీ ప్రముఖులు షూటింగ్స్‌లో ఎక్కువగా గాయపడటం సంబంధించిన వార్తలు వింటూ వస్తున్నాం. రిస్కీ స్టంట్స్ చేస్తూ లేని పోని సమస్యలు తెచ్చుకుంటున్నారు. అయితే రీసెంట్‌గా ఓ హీరోయిన్‌కి యాక్సిడెంట్ జరగగా, ఆమెని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ఆమె నుదుటిన 13 కుట్లు వేసి చికిత్స చేశారు. ఇంతకి ఆ హీరోయిన్ మరెవరో కాదు భాగ్య శ్రీ. సల్మాన్ ఖాన్‌తో కలిసి మైనే ప్యార్ కియా అంటూ ఇండస్ట్రీలో సంచలనం సృష్టించన ఈ అందాల చిన్నది మొదటి సినిమాతోనే బ్లాక్ బస్టర్ హిట్ కొట్టేసింది. వ్యాపారవేత్త వ్యాపారవేత్త హిమాలయ్ దస్సానిని పెళ్లి చేసుకుని సినిమాలకు శాశ్వతంగా దూరమైంది. ఈ మధ్య పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన రాధే శ్యామ్ చిత్రంలో కీలక పాత్ర పోషించింది. రీఎంట్రీ సినిమా బాక్సాఫీస్ వద్ద బోల్తా పడడంతో భాగ్య శ్రీ అభిమానులు అప్సెట్ అయ్యారు. అయితే భాగ్ర శ్రీ సినిమా షూటింగ్‌లో కాకుండా గేమ్ ఆడుతూ గాయపడడం చర్చనీయాంశం అయింది. దాదాపు సినిమా స్టార్స్ అందరు సెట్స్‌లోనే ఎక్కువ గాయపడుతుంటారు. కాని భాగ్య శ్రీ పికిల్ బాల్ ఆడుతుండగా తీవ్రంగా గాయపడ్డారు. దీంతో ఆమెను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న ఫోటోలు, తలకి బ్యాండేజ్‌తో ఉన్న ఫోటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. 13 కుట్లు ఆమెకి పడగా, ఫోటోలలో చాలా ప్రశాంతంగా కనిపిస్తుంది. ఆమె త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నారు.భాగ్యశ్రీ 1989 లో చిత్ర పరిశ్రమలోకి ప్రవేశించింది. ఆమె నటించిన మొదటి సినిమా 'మైనే ప్యార్ కియా' కాగా, ఇందులో సల్మాన్ ఖాన్ తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంది. మొదటి సినిమానే సూపర్ హిట్ కావడంతో భాగ్యశ్రీకి ఫిల్మ్‌ఫేర్ అవార్డు కూడా వచ్చింది. ఆ తర్వాత తెలుగుతో పాటు బెంగాలీ, కన్నడ, భోజ్‌పురి, మరాఠీ వంటి భాషల్లోనూ మెరిసింది. చివరిగా లైఫ్ హిల్ గయూ అనే వెబ్ సిరీస్‌లో కనిపించింది. 2023లో నాలుగు సినిమాల్లో నటించిన భాగ్యశ్రీ ఆ తర్వాత కొత్తగా సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. 60కి చేరువ అవుతున్నా ఆమె గ్లామర్ ఏమాత్రం తగ్గలేదు.భాగ్య శ్రీ ఆరోగ్యానికి పెద్ద ప్రమాదం ఏమి లేదని ఈ రోజు లేదా రేపు ఆమెని డిశ్చార్జ్ చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తుంది.





## మలయాళ ముద్దుగుమ్మకు ఓ వింత ప్రశ్న

### చెత్త ప్రశ్నలు ఎందుకని సమాధానమిచ్చిన మాళవిక



ప్రస్తుతం తెలుగు, తమిళ్ భాషల్లో క్రేజీ హీరోయిన్‌గా వెలుగొందుతోంది మలయాళ బ్యూటీ మాళవిక మోహనన్. తంగలాన్ సినిమాతో ఈ ముద్దుగుమ్మ క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. ఆ మధ్యన ఓ హిందీ సినిమాలోనూ తళుక్కుమందీ అందాల తార. ఇక ప్రస్తుతం ప్రభాస్ ది రాజాసాబ్ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోందీ మలయాళ ముద్దుగుమ్మ. సినిమాల సంగతి పక్కన పెడితే సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది మాళవిక. తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ విషయాలను అందులో షేర్ చేసుకుంటుంది. అలాగే ఎప్పటి కప్పుడు తన గ్లామరస్ అండ్ ఫ్యాషనబుల్ ఫోటోలు, వీడియోలను తన ఫాలోవర్లతో పంచుకుంటుంది. ఇక తీరిక దొరికినప్పుడల్లా నెటిజన్లతో ముచ్చటిస్తుంటుందీ అందాల తార. వారు అడిగే ప్రశ్నలకు ఎంతో ఓపికగా సమాధానాలిస్తుంటుంది. అలా తాజాగా కూడా తన ఫాలోవర్లతో ముచ్చటించింది మాళవిక. ట్విట్టర్ వేదికగా అభిమానులు అడిగిన పలు ప్రశ్నలకు ఆసక్తికర సమాధానాలు ఇచ్చింది. తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ నకు సంబంధించి ఎవరికీ తెలియని విషయాలను పంచుకుంది. అయితే ఇదే సమయంలో ఒక నెటిజన్ దీనిని అడ్వాంటేజ్ గా తీసుకున్నాడు. ఓ నెటిజన్ మాళవికాను డైరెక్ట్‌గా మీరు వర్జినా అని ప్రశ్నించాడు. దీనికి స్పందించిన మాళవిక.. 'ఈ రకమైన చెత్త ప్రశ్నలు ఎందుకు అడుగుతున్నారు. ఇలాంటివి అడగడం మానేయండి' అని గట్టిగా ఇచ్చిపడేసింది. దీంతో సదరు నెటిజన్ తన ప్రశ్నను డిలీట్ చేశాడు. ఇక మాళవిక ట్వీట్ మాత్రం నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ప్రస్తుతం మాళవిక పాన్ ఇండియా సూపర్ స్టార్ ప్రభాస్ తో కలిసి 'ది రాజా సాబ్'సినిమాలో నటిస్తోంది. మారుతి తెరకెక్కిస్తోన్న ఈ సినిమాలో నిధి అగర్వాల మరో హీరోయిన్ గా నటిస్తోంది. అలాగే వరలక్ష్మీ శరత్ కుమార్, సంజయ్ దత్, అనుపమ్ ఖేర్, రిద్ధి కుమార్, మురళీ శర్మ, జరీనా వాహబ్, వెన్నెల కిశోర్, బ్రహ్మానందం, యోగిబాబు, వంటి ప్రముఖులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. తమన్ స్వరాలు సమకూరుస్తున్నారు. ప్రస్తుతం ది రాజా సాబ్ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

## చిరంజీవికి మరో అరుదైన గౌరవం

మెగాస్టార్ చిరంజీవికి మరో అరుదైన గౌరవం దక్కింది. యూకే ప్రభుత్వం ఆయనకు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు ప్రకటించింది. నాలుగు దశాబ్దాలకుపైగా సినీ రంగానికి ఆయన చేస్తున్న విశేష సేవలకుగాను జీవిత సాఫల్య పురస్కారం అవార్డు అందించనున్నట్లు తెలిపింది. మార్చి 19న ఈ అరుదైన గౌరవాన్ని యూకే పార్లమెంటులో చిరంజీవి అందుకోనున్నారు.




## అప్పుడు నేను తప్పు చేశాను.. ఇప్పుడు మానేశా.. - సుప్రీత

సురేఖావాణి కూతురు సుప్రీత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సోషల్ మీడియాలో ఈ బ్యూటీకి మంచి క్రేజ్ ఉంది. తన వీడియోలు, ఫొటోలతో కుర్రాళ్లను కవ్విస్తుంది. అంతే కాదు ఈ మధ్య గ్లామర్ షోతో అభిమానులను కవ్విస్తుంది. హీరోయిన్స్ ను మించి తన అందాలతో మతిపోగొడుతోంది. త్వరలోనే ఈ చిన్నది హీరోయిన్ గా సినిమా చేస్తుంది. ఎన్నో సినిమాల్లో అద్భుతమైన పాత్రలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది. సూపర్ హిట్ సినిమాల్లో మంచి పాత్రలు చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆమె మరెవరో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా తనకంటూ మంచి క్రేజ్ సొంతం చేసుకున్న సురేఖ వాణి. ఆమె కూతరు సుప్రీత త్వరలోనే హీరోయిన్ గా ఎంట్రీ ఇవ్వనుంది. సురేఖావాణి కూతురు సుప్రీత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సోషల్ మీడియాలో ఈ బ్యూటీకి మంచి క్రేజ్ ఉంది. తన వీడియోలు, ఫొటోలతో కుర్రాళ్లను కవ్విస్తుంది. అంతే కాదు ఈ మధ్య గ్లామర్ షోతో అభిమానులను కవ్విస్తుంది. హీరోయిన్స్ ను మించి తన అందాలతో మతిపోగొడుతోంది. త్వరలోనే ఈ చిన్నది హీరోయిన్ గా సినిమా చేస్తుంది. మొనీమధ్యే అమర్ దీప్ హీరోగా ఓ సినిమాను అనౌన్స్ చేశారు. ఈ సినిమా షూటింగ్ ఇటీవలే మొదలైంది. త్వరలోనే ఈ సినిమా నుంచి అప్డేట్స్ ఇవ్వనున్నారు. ఇదిలా ఉంటే తాజాగా సుప్రీత ఓ ఆసక్తికర వీడియోను షేర్ చేసింది. ఇక ఇప్పుడు ఎక్కడ చూసిన బెట్టింగ్ యాప్స్ పై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. సోషల్ మీడియా ఇన్ఫులెన్సర్స్ బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్నారు. బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్న వారిని పోలీసులు అరెస్ట్ చేస్తున్నారు. దాంతో పోలీసులు కూడా సోషల్ మీడియా ఇన్ఫులెన్సర్స్ కు సీరియస్ వార్నింగ్ ఇస్తున్నారు. ఈ క్రమంలోనే బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చెయ్యొద్దు అంటూ అవెర్నె చేస్తున్నారు కొందరు. అలానే సుప్రీత కూడా బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేయకండి అంటూ ఓ వీడియో చేసింది. సోషల్ మీడియా ఇన్ఫులెన్సర్స్ తెలిసో తెలియకో బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్నారు. నేను కూడా గతంలో చేశాను ఇప్పుడు మానేశాను అని తెలిపింది. ఎవ్వరూ బెట్టింగ్ యాప్స్ ను నమ్మకండి. ఈజీ మనీకి అలవాటుపడకండి. బెట్టింగ్ యాప్స్ ను డిలీట్ చేయండి అంటూ వీడియో చేసింది. అలాగే ఆమె తల్లి సురేఖ వాణి కూడా ఓ వీడియో చేశారు. ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



## వింతవ్యాధితో బాధపడుతున్న స్నేహ

ఒకప్పుడు టాలీవుడ్‌లో ఓ వెలుగు వెలిగిన అందాల ముద్దుగుమ్మ స్నేహ. 2000 నుంచి 2020 వరకు హీరోయన్ గా చాలా సినిమాల్లో నటించిన ఈ ముద్దుగుమ్మ తన అందం, అభినయంతో ఎంతగానో ఆకట్టుకునేది. ఎక్కడ కూడా అశ్లీలతకి చోటు లేకుండా సినిమాలలో తన పాత్రలు ఎంచుకునేది. అయితే సినిమాలలో కొనసాగుతున్న సమయంలోనే స్నేహ 2012 మే 11న ప్రసన్న అనే నటుడిని వివాహం చేసుకుంది. తమిళ సినిమా షూటింగ్‌లో కలుసుకున్న వీరు, ఆ సినిమా షూటింగ్ అయిపోయే వరకు ప్రేమలో పడి ఆ తర్వాత పెళ్లి చేసుకున్నారు. ఇక ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రస్తుతం స్నేహ వైవాహిక జీవితం చాలా సంతోషంగా ఉంది. ఇక పెళ్లి తర్వాత సినిమాలు కాస్త తగ్గించిన స్నేహ సపోర్టింగ్ క్యారెక్టర్స్‌లో మెరుస్తుంది. రామ్ చరణ్ వినయవిధేయ రామ సినినిమాతో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా రీ ఎంట్రీ ఇచ్చిన ఈ భామ అనంతరం పలు హిట్ సినిమాల్లో సపోర్టింగ్ రోల్స్ పోషించింది. గత ఏడాది వెంకట్ ప్రభు డైరెక్షన్‌లో 'గోట్' సినిమాలో విజయ్ దళపతి భార్యగా నటించి మెప్పించింది. టాలీవుడ్ లో సావిత్రి, సౌందర్య తరువాత అంత పద్ధతిగల హీరోయిన్ గా స్నేహాకు మంచి పేరు ఉంది. కమర్షియల్ సినిమాలు ఇండస్ట్రీని ఏలుతున్న సమయంలో స్నేహ చీర కట్టుతోనే ఎక్కువగా కనిపించింది. తాజాగా స్నేహకి సంబంధించిన ఓ వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతుంది. గతంలో స్నేహ తన భర్తతో కలిసి ఇంటర్వ్యూలో పాల్గొంది. అందులో తనకి ఓసీడీ ఉందని తెలిపింది. దానికి వెంటనే రియాక్ట్ అయిన స్నేహ భర్త ప్రసన్న.. అవును ఇల్లు అది బాలేదు ఇది బాలేదు అంటూ 3 సార్లు మార్చింది. ఇక ఆమె మార్చకుండా ఉన్నది నన్ను ఒక్కడినే అంటూ సెటైర్ వేశాడు.అప్పుడు స్నేహ స్పం దిస్తూ.. అవును నాకు ఇల్లు ఎప్పుడు శుభ్రంగా ఉండాలి. కిచెన్ క్లీన్ లేకపోతే అస్సలు ఊరుకోను. ఈ ఓసీడీ సమస్య అరుదైనదే అయిన అంతగా భయపడాల్సిన పని లేదు అంటూ స్నేహ అప్పట్లో చెప్పుకు రాగా, ఇప్పుడు ఈ వార్త నెట్టింట వైరల్ అవుతుంది.



## రాయలసీమ నేపథ్య కథలో అక్కినేని అఖిల్

కెరీర్‌లో బ్లాక్‌బస్టర్ హిట్ కోసం ఎదురుచూస్తున్నారు యువ హీరో అక్కినేని అఖిల్. గత చిత్రం 'ఏజెంట్' ఆశించిన స్థాయిలో సక్సెస్‌కాకపోవడంతో తదుపరి సినిమాల విషయంలో ప్రత్యేక శ్రద్ధతీసుకుంటున్నారు. ప్రస్తుతం అఖిల్ స్వీయ నిర్మాణ సంస్థ అన్న పూర్ణ స్టూడియోస్‌లో ఓ చిత్రాన్ని చేస్తున్నారు. మురళీ కిషోర్ అబ్బూరి దర్శకుడు. ఇటీవలే ఈ సినిమాను అధికారికంగా ప్రకటించారు. నేటి నుంచి హైదరాబాద్‌లో రెగ్యులర్ షూటింగ్ మొదలుకానున్నట్లు తెలిసింది. రాయలసీమ నేపథ్యంలో పవర్‌ఫుల్ మాస్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నట్లు సమాచారం. అధికభాగం చిత్తూరు జిల్లాలో షూటింగ్ చేస్తారట. శ్రీలీలను కథానాయికగా తీసుకునే అవకాశముందని తెలిసింది. ఈ చిత్రానికి 'లెనిన్' అనే టైటిల్‌ను పెట్టబోతున్నారని వార్తలొస్తున్నాయి. దసరా బరిలో రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.



## 100 పర్సంట్ స్ట్రైక్‌రేట్ సాధించిన హీరోనాని

నాని ఏపీ 2024 ఎలక్షన్స్ తర్వాత హండ్రెడ్ పర్సంట్ స్ట్రైక్ రేట్ అనే పదం బాగా వినిపించింది. పవన్ కళ్యాణ్ పార్టీ పోటీ చేసిన 21 స్థానాలలో గెలుపొందడంతో ఈ పదం ఎక్కువగా వినిపించింది. నిజంగా ఇది ఒక అద్భుతం. అయితే ఇలాంటి స్ట్రైక్ రేట్ దర్శకుల విషయానికి వస్తే రాజమౌళి, అనీల్ రావిపూడి సాధించారు. ఇక నిర్మాతగా హీరో నాని ఆ ఛాన్స్ దక్కించుకోవడం విశేషం. హీరోగా మంచి ఇమేజ్ ఉన్న నాని వాల్ పోస్టర్ బ్యానర్ స్థాపించి నాని నిర్మాతగా మారాడు. తన అభిరుచికి తగిన కథల్ని ఎంచుకొని కొత్త టాలెంట్‌ని ప్రోత్సహిస్తున్నారు. 'అ' లాంటి కథని తెరపైకి తీసుకొచ్చి తనలో ఎంత దమ్ముందో నిరూపించాడు. ప్రశాంత్ వర్మ అనే దర్శకుడిని అ సినిమాతో పరిచయం చేసి ఇండస్ట్రీకి ఓ మంచి దర్శకుడిని కూడా అందించాడు. ఇక నాని నిర్మాణంలో వచ్చిన హిట్ 1, హిట్ 2 సినిమాలు కమర్షియల్ గా మంచి విజయాల్ని అందించాయి. శైలేష్ కొలను అనే దర్శకుడు ఈ సినిమాలతో తనలోని సత్తా చూపించాడు. ఇక త్వరలో హిట్ 3 చేయబోతున్నాడు. దానికి ముందు కోర్ట్ అనే సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చాడు నాని .పరిమిత వనరులతో తీసిన ఈ సినిమా ప్రేక్షకులని ఎంతగానో అలరిస్తుంది. సినిమాపై ఎంత నమ్మకం ఉంటే రెండు రోజుల ముందే నాని ప్రీమియర్స్ వేస్తాడు. కోర్ట్ నచ్చకపోతే హిట్ 3 కూడా చూడకండి అని ఓపెన్ స్టేట్‌మెంట్ ఇచ్చాడు నాని. ఎంత ధైర్యం ఉంటే ఇలాంటి స్టేట్‌మెంట్ ఇస్తారు.అయితే కోర్టు హిట్ అయింది కాబట్టి సరిపోయింది కాని లేదంటే నానిని సోషల్ మీడియాలో గట్టిగా ట్రోల్ చేసేవారు. ఆ ప్రభావం 'హిట్ 3' పై కూడా ఉండేది. ఏది ఏమైన వరుసగా నాలుగు విజయాలతో నిర్మాతగా 100 స్ట్రయిక్ రేట్ సాధించాడు నాని. ఈ సినిమాలన్నీ ఒక ఎత్తు. రాబోతున్న హిట్ 3 మరో ఎత్తు అని చెప్పాలి. ఇక చిరంజీవి శ్రీకాంత్ ఓదెల కాంబోలో వస్తున్న సినిమాకు కూడా నాని సమర్పకుడు కాగా,ఈ సినిమాతో మరో హిట్ నాని తన ఖాతాలో వేసుకుంటాడని అంటున్నారు.

## 24,25 తేదీల్లో బ్యాంకు ఉద్యోగుల సమ్మె

- చర్చలు విఫలం కావడంతో సమ్మె యధాతథం




**న్యూఢిల్లీ, మార్చి 14, ( వెలుతురు)**

బ్యాంకు ఉద్యోగులు తమ డిమాండ్లు నెరవేర్చాలని ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్స్‌తో జరిగిన చర్చలు విఫలమయ్యాయని బ్యాంకు యూనియన్లు తెలిపాయి. దీంతో ప్రణాళిక ప్రకారం మార్చి 24- 25 తేదీల్లో యథావిధిగా సమ్మె జరుగుతుందని స్పష్టం చేశాయి. ఐబీఏతో జరిగిన సమావేశంలో అన్ని కేడర్లలో నియామకాలు, ఐదు రోజుల పని దినాలు వంటి సమస్యల్ని యూఎఫ్‌బీయూ సభ్యులు లేవనెత్తారు. వీటిపై జరిగిన చర్చలు విఫలమయ్యాయి. దీంతో ఈ సమస్యలపై ఎటువంటి పరిష్కారం లభించలేదని నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంఎ÷-లాయీస్ జనరల్ సెక్రటరీ ఎల్.చంద్రశేఖర్ అన్నారు. అందుకే ముందు ప్రకటించినట్లుగానే రెండు రోజుల పాటు సమ్మె ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో వర్క్‌మెన్, ఆఫీసర్ డైరెక్టర్ పోస్టుల్ని భర్తీ చేయడం వంటి డిమాండ్లతో యూఎఫ్‌బీయూ తొలుత సమ్మెను ప్రకటించింది. ఉద్యోగుల పనితీరుపై సమీక్షలు, పనితీరు ఆధారిత ప్రోత్సాహకాలకు సంబంధించి ఇటీవల జారీ చేసిన ఆదేశాలను ఉపసంహరించుకోవాలని కూడా ఈ యూనియన్లు కోరుతున్నాయి. ఇటువంటి చర్యలు ఉద్యోగ భద్రతకు ముప్పు కలిగిస్తాయని ఆరోపిస్తున్నాయి. యూఎఫ్‌బీయూలో ఆల్ ఇండియా బ్యాంక్ ఎంఎ÷-లాయీస్ అపోసియేషన్. ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ కాన్ఫెడరేషన్ (ఎఐబిఓసి), నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంఎ÷-లాయీస్ , ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ వంటి ప్రధాన బ్యాంకు సంఘాలు ఉన్నాయి.

## హోళీ శుభాకాంక్షలు తెలిపిన టెక్ దిగ్గజాలు




**న్యూఢిల్లీ, మార్చి 14, ( వెలుతురు)**

దేశ ప్రజలు మరీ ముఖ్యంగా యువత, చిన్నారులు హోలీని ఎంజాయ్ చేస్తున్న వేళ, ఈ పండగను పురస్కరించుకొని ప్రముఖ టెక్ సంస్థలు యాపిల్, గూగుల్ సీఈఓలు టిమ్‌కుక్, సుందర్ పిచాయ్ శుభాకాంక్షలు తెలియజేశారు. 'హోలీ పండగ చేసుకుంటున్నవారందరికీ శుభాకాంక్షలు' అని పోస్టు పెట్టిన కుక్.. ఐఫోన్‌లో తీసిన ఫొటోను షేర్ చేశారు. ఆనందోత్సాహాలతో పండగ చేసుకుంటున్న ఓ అమ్మాయి చిత్రమది. భారత్‌లో హోలీ సంబరాలను గూగుల్ పిక్సెల్ ఫోన్‌లో బంధించిన దృశ్యాలను సుందర్ పిచాయ్ షేర్ చేశారు. ఇక, టిమ్ కుక్ షేర్ చేసిన అమ్మాయి పేరు కుశాగ్రా తివారీ. టాలెంట్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ ఎగ్జిఫ్ మీడియా సీఈఓ ఆమె. వీరిద్దరూ పెట్టిన పోస్టులపై నెటిజన్లు స్పందిస్తున్నారు

## గోశాలను ప్రారంభించిన లోకేశ్

- మంగళగిరి అభివృద్ధికి హామీ



**మంగళగిరి, మార్చి 14, ( వెలుతురు)**

మంగళగిరికి మంత్రి నారా లోకేష్ హామీల వర్షం కురిపించారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. మంగళగిరి ప్రజలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఇక్కడి ప్రజల రుణం తీర్చుకోలేనిదని తెలిపారు. ప్రజలు తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించారని మంత్రి నారా లోకేష్ అన్నారు. శుక్రవారం మంగళగిరి నియోజకవర్గం, యర్రబాలెం ఇండస్ట్రియల్ ఏరియాలో భగవాన్ మహావీర్ గోశాల సంస్థ ఆధ్వర్యంలో పునరుద్ధరించిన గోశాలను మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఏపీలో ఎప్పుడూ జరగని విధంగా మంగళగిరిని అభివృద్ధి చేస్తానని చెప్పారు. ఈ ప్రాంతంలో జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్ ఏర్పాటుకు కృషి చేస్తున్నానని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఇదిలావుంటే మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రాత్రి 12 గంటలకు నిర్వహించిన స్వామి వారి కల్యాణమహోత్సవంలో ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, నారా బ్రాహ్మణి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మీ నరసింహస్వామివారికి ప్రభుత్వం తరపున నారా లోకేష్ దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. వేద మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల మధ్య వైభవంగా జరిగిన స్వామి వారి కల్యాణాన్ని కనులారా వీక్షించి స్వామివారి అనుగ్రహం పొందారు. ఈ సందర్భంగా వేద పండితులు స్వామివార్లకు విష్వక్షణ ఆరాధన, పుణ్యాహవాచనం రక్షాబంధనం, మధుపర్క నివేదన, స్వామివారి పాదప్రక్షాలన, విశేష అర్చన, మహా సంకల్పం, ముత్యపు తలంబ్రాలు, బ్రహ్మముడి, మంగళహారతి తదితర పూజలు నిర్వహించారు. మంత్రి నారా లోకేష్ దంపతుల రాకను పురస్కరించుకుని ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. అంతకుముందు శ్రీ లక్ష్మీ నరసింహస్వామ దేవాలయానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్ దంపతులకు ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# కలకలం రేపుతున్న విజయసాయిరెడ్డి లీక్స్




**విజయవాడ, మార్చి 14, ( వెలుతురు)**

వైసీపీ హయాంలో మద్యం సరఫరాలో అవకతవకలు జరిగాయని టీడీపీ ఆరోపిస్తుంటే.. అలాంటిదేమీ లేదు.. అంతా పారదర్శకంగానే జరిగిందని వైసీపీ గట్టిగా వాదిస్తోంది. ఇలాంటి టైమ్‌లో.. విజయసాయి రెడ్డి పేల్చిన లిక్కర్ బాంబ్.. ఆంధ్రా పాలిటిక్స్‌ని కుదిపేస్తోంది.నిప్పు లేనిదే పొగ రాదు. ఎంతో కొంత నిజం లేనిదే.. విమర్శలు, ఆరోపణలు రావు! ఇప్పుడు.. ఏపీలో లిక్కర్ స్కామ్ గురించి వినిపిస్తున్న చర్చలు, నాయకుల మాటలు వింటుంటే.. ఇదే అనిపిస్తోంది. ఏపీలో గత ప్రభుత్వ హయాంలో లిక్కర్ స్కామ్ జరిగిందని టీడీపీ బలంగా చెబుతుంటే.. అలాంటిదేమీ లేదని వైసీపీ చెబుతూ వస్తోంది. ఈ విషయంలో రెండు పార్టీలు దెబ్బలాడుకుంటున్న సమయంలో.. వైసీపీలో కీలకంగా పనిచేసిన విజయసాయి రెడ్డి చేసిన వ్యాఖ్యలు.. ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. ఇప్పటివరకు ఈ లిక్కర్ స్కామ్ విషయంలో కొంత కన్ఫ్యూజన్ ఉన్నా.. విజయసాయి రెడ్డి చెప్పిన మాటలు విన్నాక.. తెరలన్నీ తొలగిపోతున్నట్లనిపిస్తోంది.విజయసాయి రెడ్డి వెర్షన్. ఇందులో.. ఇంకో డౌటే అవసరం లేదు. తమ హయాంలో మద్యం సరఫరాలో అవకతవకలే జరగలేదని వైసీపీ గట్టిగా వాదిస్తున్న సమయంలో.. విజయసాయి రెడ్డి పేల్చిన లిక్కర్ బాంబ్ ఆ పార్టీలో కలకలం రేపుతోంది. లిక్కర్ స్కామ్‌లో.. కర్త, కర్మ, క్రియ అంతా కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డేనని తేల్చి చెప్పేశారు. మద్యం సరఫరా అవకతవకల్లో.. పాత్రధారి, సూత్రధారి కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డేనన్నారు. దాంతో.. లిక్కర్ విషయంలో టీడీపీ ఆరోపిస్తున్నట్లుగా.. స్కామ్ జరిగిందనే విషయాన్ని విజయసాయి చెప్పకనే చెప్పారనే చర్చ జరుగుతోంది.ఇప్పటికే.. ఈ వ్యవహారానికి సంబంధించి సీఐడీ కేసు నమోదు చేసింది. దానిపై.. వేగంగా దర్యాప్తు కొనసాగుతోంది. ఎఫ్ఐఆర్‌లోనూ కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి పేరు ఉంది. పైగా.. ఇతను వైసీపీ హయాంలో ఐటీ సలహాదారుగా పనిచేశారు. ఆ పార్టీలో కీలక నేతగానూ, పార్టీ పెద్దలకు సన్నిహితుడిగానూ కసిరెడ్డికి పేరుంది. అతని కనుసన్నల్లోనే లిక్కర్ స్కామ్ జరిగిందని విజయసాయి రెడ్డి చెప్పడంతో.. ఏపీలో నెక్స్ట్ ఏం జరగబోతోందనేది ఆసక్తి రేపుతోంది. అంతేకాదు.. లిక్కర్ స్కామ్‌కు సంబంధించి త్వరలోనే మరిన్ని విషయాలు బయటపెడతానని చెప్పడం కూడా.. పొలిటికల్‌గా మరింత హీట్ రేపుతోంది.వైసీపీ హయాంలో లిక్కర్ పాలసీపై.. శాసనమండలిలోనూ అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటల యుద్ధం నడిచింది. గత ప్రభుత్వంలో మద్యం అమ్మకాల్లో అవకతవకలు జరిగాయని మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపించారు. సిట్ విచారణకు ఆదేశించిన వెంటనే కీలక పత్రాలు తగలబెట్టేశారన్న ఆరోపణల్ని.. వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఖండించారు.వైసీపీ ప్రభుత్వంలో వేల కోట్ల మేర లిక్కర్ స్కామ్ జరిగిందనేది కూటమి నేతల ప్రధాన ఆరోపణ. దీనిపై.. ఇప్పటికే ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసి ప్రత్యేక విచారణ జరుపుతోంది. ఈ కేసులో వైసీపీలోని కొందరు ముఖ్య నేతల పాత్ర ఉందనే ప్రచారం జరుగుతోంది. ఇప్పుడు విజయసాయి రెడ్డి మరో కీలక వ్యక్తి పేరు బయటపెట్టారు. దాంతో.. ఏపీలో లిక్కర్ స్కామ్ జరిగిందనే విషయం దాదాపుగా క్లియర్ అయిపోయింది. ఎందుకంటే.. గత ప్రభుత్వంలో విజయసాయి రెడ్డి కీలకంగా పనిచేశారు. ఆయనకు అన్నీ తెలుసని.. కీలక ఆధారాలు సైతం ఆయన దగ్గర ఉండొచ్చని అనుమానిస్తున్నారు.రాజకీయాలకు దూరంగా ఉంటానని చెప్పిన విజయసాయి రెడ్డి.. వైసీపీ హయాంలో రహస్యాల గుట్టు మొత్తం విప్పేస్తున్నారనే చర్చ కూడా సాగుతోంది. దాంతో.. వైసీపీలోని కీలక నేతలకు చిక్కులు తప్పవంటున్నారు. ప్రధానంగా.. ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్లు ఏమీ లేకుండా.. డిస్టిలరీల నుంచి నేరుగా మద్యం తెచ్చి అమ్ముకున్నారని.. అలా వేల కోట్లు వెనకేశారనే ఆరోపణలున్నాయి. ఇప్పుడు.. వాటికి బలం చేకూర్చేలా విజయసాయి రెడ్డి వ్యాఖ్యలు చేయడం.. వైసీపీలో కలకలం రేపుతోంది. ఇదే సమయంలో.. రాష్ట్ర రాజకీయాల్లోనూ.. ఈ వ్యవహారం హాట్ డిబేట్‌గా మారింది.కొత్త లిక్కర్ పాలసీ, దశలవారీగా మద్య నిషేధం, ప్రభుత్వమే వైన్ షాపులు నిర్వహించే విధానం ముసుగులో.. వైసీపీ పెద్దలు భారీ కుంభకోణానికి పాల్పడ్డారనేది.. చాలా రోజులుగా వినిపిస్తున్న ప్రధానమైన ఆరోపణ. ఈ లిక్కర్ స్కామ్‌లో.. పెద్దిరెడ్డి, మిథున్ రెడ్డి కీలకంగా వ్యవహరించారని ఆరోపణలు కూడా ఉన్నాయి. డిస్టిలరీస్‌ని చేజిక్కించుకోవడం నుంచి కొత్త బ్రాండ్ల తయారీ దాకా అంతా మాఫియా తరహాలో జరిగిందనే వాదనలున్నాయి. అసలు లిక్కర్ స్కామ్ విషయంలో.. వైసీపీ ఎదుర్కొంటున్న ప్రధాన ఆరోపణలేంటి? నెక్స్ట్ ఏం జరగబోతోంది?ఏపీ లిక్కర్ స్కామ్‌లో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిదే ప్రధాన పాత్ర అని తెలుగుదేశం నేతలు గట్టిగా ఆరోపిస్తున్నారు. మద్యం కంపెనీలతో సంప్రదింపులు జరపడం, అడిగినన్ని ముడుపులు ఇచ్చేందుకు అంగీకరించిన సంస్థలకే.. లిక్కర్ సప్లై ఆర్డర్లు దక్కేలా చూడటం, వారి నుంచి వసూలు చేసిన ముడుపుల్ని.. బిగ్ బాస్‌కు చేర్చడంలో.. మిథున్ రెడ్డే కీలకంగా వ్యవహరించారని ఆరోపిస్తున్నారు. ఇందుకోసం.. వైసీపీ హాయంలో ఐటీ శాఖ సలహాదారుగా పనిచేసిన.. కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డిని ముందుపెట్టి.. భారీ నెట్‌వర్క్ రన్ చేశారని టీడీపీ నేతలు చెబుతున్నారు. ఒక్కో మద్యం కేసుకు.. 150 నుంచి 450 వరకు వసూలు చేశారంటున్నారు. ఈ లెక్కన.. నెలకు 60 కోట్ల చొప్పున నాలుగేళ్లలో 3 వేల కోట్లు కొల్లగొట్టారని తెలుగుదేశం నేతలు ఆరోపిస్తున్నారు.ఈ వసూళ్ల నెట్‌వర్క్ రూపకల్పన, అది పక్కాగా అమలయ్యేలా చూడటం వెనుక మాస్టర్ మైండ్.. ఎంపీ మిథున్ రెడ్డేనని టీడీపీ నేతలు అంటున్నారు. లిక్కర్ కంపెనీల నుంచి కొనుగోలు చేసిన మద్యానికి.. బేసిక్ రేటుని అడ్డగోలుగా పెంచేసి.. అనుచిత లబ్ధి పొందారని అంటున్నారు. అధికారాన్ని అడ్డు పెట్టుకొని.. ఈ స్కామ్‌ని అంతా తానై నడిపించారని చెబుతున్నారు. అంతేకాదు.. డిస్టిలరీల్లో పాగా వేసి.. వివిధ బ్రాండ్ల మద్యం తయారుచేయించి.. వాటికే అత్యధికంగా మద్యం సరఫరా ఆర్డర్లు ఇప్పించుకున్నారని ఆరోపిస్తున్నారు.వైసీపీ అధికారంలోకి వచ్చిన కొద్దిరోజుల్లోనే.. ఏపీలో అతిపెద్ద డిస్టిలరీల్లో ఒకటైన నంద్యాలలోని.. ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్‌తో పాటు మరో డిస్టిలరీని అనధికారికంగా ఆయన గుప్పిట్లోకి తెచ్చుకున్నారని.. అక్కడే పెద్ద ఎత్తున కొత్త బ్రాండ్లు తయారు చేయించారని ఆరోపిస్తున్నారు. వాటికే.. 2701 కోట్ల విలువైన మద్యం సరఫరా ఆర్డర్లు కట్టబెట్టారని చెబుతున్నారు.ఆంధ్రప్రదేశ్ బేవరేజెస్ కార్పొరేషన్ దగ్గర మొత్తం 235 మద్యం సరఫరా కంపెనీలు నమోదై ఉన్నాయి. అందులో 168 ఏపీలోనివే.

వాటిలో.. కేవలం ఏడు సంస్థలకే 9221 కోట్ల విలువైన మద్యం సరఫరా ఆర్డర్లు ఇచ్చారు. అంటే.. 7 సంస్థలకే 60 శాతం విలువైన ఆర్డర్లు కట్టబెట్టారనే విమర్శలున్నాయి. వీటిలో.. అత్యధికంగా గత సర్కార్ పెద్దలకు అస్మదీయ కంపెనీలుగా ఉన్నవాటికి, ముడుపులు చెల్లించిన సంస్థలకేనని.. తెలుగుదేశం నేతలు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా.. అదాన్ డిస్టిలరీస్.. విజయసాయి రెడ్డి అల్లుడైన రోహిత్ రెడ్డి బినామీ సంస్థ అనే ఫిర్యాదులు కూడా ఉన్నాయ్. దీనికి సొంతంగా ఒక్క డిస్టిలరీ లేదు. విశాఖ డిస్టిలరీస్ ప్రైవేట్ లిమిటెడ్, పీఎంకే డిస్టిలేషన్, ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్‌ని.. సబ్ లీజు పేరిట ఆధీనంలోకి తీసుకొని.. అక్కడ ఉత్పత్తి చేసిన బ్రాండ్లను.. ఈ అదాన్ డిస్టిలరీస్ సంస్థ సరఫరా చేసినట్లుగా తెలుస్తోంది.మద్యం సరఫరా ఆర్డర్లు దక్కించుకున్న సంస్థల నుంచి ముడుపుల వసూళ్లకు కూడా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారని టీడీపీ ఆరోపిస్తోంది. ఈ చెల్లింపుల వ్యవహారాలు చూసేందుకు ప్రతి లిక్కర్ కంపెనీ, డిస్టిలరీ సంస్థ నుంచి ఒకరిని ప్రతినిధిగా నియమించుకున్నారట. అతను.. తనకు బాగా నమ్మకస్తులైన ఇద్దరు, ముగ్గురిని క్యాష్ హ్యాండ్లర్లుగా నియమించుకొని.. వారికి ముడుపుల సొత్తు అప్పజెప్పేవారట. వాళ్లు.. ఇందులో కీలకంగా ఉన్నటువంటి కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి నియమించిన కొరియర్లకు సొత్తు అప్పగించేవారని చెబుతున్నారు.

ఎప్పుడూ ఒకేచోట కాకుండా.. వేర్వేరు ప్రాంతాల్లో ముడుపులు అందజేసేవారని.. ఎప్పటికప్పుడు ఫోన్ నెంబర్లు మార్చేసే వారని అంటున్నారు.ఇక.. ఈ సొమ్ము మొత్తాన్ని ఒక చోటుకు చేర్చేందుకు.. ఓ కీలక వ్యక్తిని ఆర్గనైజర్‌గా నియమించారని.. ఆ నగదు మొత్తాన్ని కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి చేర్చేవారని అంటున్నారు. అతని దగ్గర్నుంచి.. పార్టీలోని మరో కీలక నేతకు వెళ్లేదంటున్నారు. అలా వచ్చిన బ్లాక్ మనీని వివిధ రూపాల్లోకి మార్చి.. బిగ్ బాస్‌కు చేర్చేవారనే ఆరోపణలున్నాయి. ఇప్పుడు.. వైసీపీలో కీలకంగా పనిచేసి.. పార్టీకి దూరమైన విజయసాయి రెడ్డి కూడా లిక్కర్ స్కామ్‌లో పాత్రధారి, సూత్రధారి అంతా కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డేనని చెప్పడం కూడా ఏపీ రాజకీయాల్లో కలకలం రేపుతోంది. ఏదేమైనా.. లిక్కర్ స్కామ్ జరిగిందా? లేదా? అనే విషయంలో.. విజయసాయి మాటలతో కొంత క్లారిటీ అయితే వచ్చేసింది. సిట్ దర్యాప్తుతో.. అతి త్వరలోనే అసలు విషయంలో ఏపీ అంతటా రీసౌండ్‌లో వినిపిస్తుందనే చర్చ సాగుతోంది.

# ఇంటర్ ఎడ్యుకేషన్ లో కీలక మార్పులు




**రాజమండ్రి, మార్చి 14, ( వెలుతురు)**

ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ బోధనలో కీలక సంస్కరణలకు బోర్డు అమోదం తెలిపింది. ఇంటర్మీయట్‌లో ప్రస్తుతం ఉన్న మ్యాథ్య్ ఎ-బిలు ఇకపై ఒకే సబ్జెక్టుగా, బాటనీ-జువాలజీలను ఒకే సబ్జెక్టుగా బోధిస్తారు. ఈ విద్యా సంవత్సరం నుంచి ఇది అమల్లోకి రానుంది. ఏప్రిల్ 1 నుంచి ఇంటర్ తరగతులు మొదలవుతాయి.ఇంటర్ విద్యా బోధనలో కీలక సంస్కరణలో ఏపీ ఇంటర్ బోర్డు అమోదం తెలిపింది. విస్తృత ప్రజాభిప్రాయ సేకరణ అనంతరం ఇంటర్మీడియట్ బోర్డులో సంస్కరణలకు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పచ్చజెండా ఊపారు. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ 77వ సమావేశం అమరావతి అసెంబ్లీలోని పేషిలో మంత్రి లోకేష్ అధ్యక్షతన నిర్వహించారు.ఇంటర్మీడియట్ లో విద్యలో నాణ్యత ప్రమాణాలను పెంపొందించి విద్యార్థులను ప్రభుత్వ జూనియర్ కాలేజిలవైపు ఆకర్షించేలా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కాలేజిల విద్యార్థులను తయారుచేసేందుకు 2025-26 విద్యాసంవత్సరం నుంచి క్యాలెండర్ లో మార్పులు చేపట్టారు.ఈ విద్యా సంవత్సరం నుంచి ఏపీలో ఇంటర్ జూన్ 1వతేదీకి బదులుగా ఏప్రిల్ 1 నుంచే ప్రభుత్వ కళాశాలలు ప్రారంభమవుతాయి. జూన్ 1 వ తేదీకి బదులుగా ఏప్రిల్ 7 నుండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు అడ్మిషన్లు ప్రారంభిస్తారు.2025-26 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదివే విద్యార్థులకు వార్షిక పరీక్షలను మార్చి 2026కి బదులుగా ఫిబ్రవరి చివరి వారం నుంచే నిర్వహిస్తారు. ట్యాబులేషన్ రిజిస్టర్లను పూర్తిస్థాయిలో డిజిటలైజ్ చేయాలని నిర్ణయించారు. డిజిలాకర్, వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సజావుగా ఆన్‌లైన్ యాక్సెస్ ఉండేలా 1973 నుండి 2003 వరకు ఇంటర్మీడియట్ బోర్డు ఫలితాల డేటాను డిజిటలైజ్ చేస్తారు.ఇంటర్ లో చేరే విద్యార్థులకు సబ్జెక్టుల ఎంపికలో సౌలభ్యాన్ని పెంచి, బహుళవిభాగ అభ్యాసాలను ప్రోత్సహించడానికి ఈ విద్యాసంవత్సరం నుంచే మొదటి సంవత్సరం విద్యార్థులకు ఎలక్టివ్ సబ్జెక్టులను 2వ సబ్జెక్టుగా ప్రవేశపెట్టనున్నారు. లాంగ్వేజెస్, సైన్స్, హ్యూమానిటీస్ విభాగాల్లోని 24 ఆప్షన్స్ లో ఒక సబ్జెక్టును 2వ సబ్జెక్టుగా ఎంపిక చేసుకోవచ్చు.జూనియర్ కళాశాలల్లో ఎంబైపిసి ప్రవేశపెట్టాలనే ప్రజల డిమాండ్ కు అనుగుణంగా ఈ విద్యాసంవత్సరం నుంచి మ్యాథ్స్, బయాలజీ సబ్జెక్టులు అంతర్భాగాలుగా 6 సబ్జెక్టులతో ఎం.బైపిసి కోర్సును ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు 14 సబ్జెక్టులకు (సైన్స్, హ్యూమానిటీస్, లాంగ్వేజెస్ సహా) సవరించిన సిలబస్తో కొత్త పాఠ్యపుస్తకాలు ఈ విద్యా సంవత్సరం నుంచే అమలులోకి వస్తాయి.ఇంటర్మీడియట్ లో ఇప్పటివరకు రెండు సబ్జెక్టులుగా పరిగణిస్తున్న మ్యాథ్స్ ఎ, బిలను ఇకపై ఒకే సబ్జెక్టుగా విలీనం చేశారు. అలాగే బైపిసి విద్యార్థులకు బాటనీ, జువాలజీలు కలిపి ఒకే సబ్జెక్టు ఉండేలా విలీనం చేశారు. ఈ విలీనం వల్ల ఆయా సబ్జెక్టులకు సమాన వెయిటేజీ లభిస్తుంది.ఈఏపిసెట్, జెఇఇ, నీట్ వంటి పరీక్షలకు ప్రభుత్వ కళాశాలల విద్యార్థులను సన్నద్ధం చేయడానికి సమగ్ర పోటీ పరీక్షల కోచింగ్ మెటీరియల్‌ను ఇంటర్మీడియట్ బోర్డు తయారు చేస్తుంది. ఈ మెటీరియల్ బోర్డు పోర్టల్‌లో అందుబాటులో ఉంచుతారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు మెటీరియల్ ను ఉచితంగా అందజేస్తారు.కాంపిటీటివ్ బేస్డ్ ఎసెస్ మెంట్ కోసం ఇంటర్మీడిటయట్, సైన్స్, హ్యూమనిటీస్ విభాగాలప్రశ్నల్లో 10% తప్పనిసరిగా బహుళ-ఎంపిక ప్రశ్నలు, ఖాళీలను పూరించే రూపంలో ఒక మార్కు ప్రశ్నలు ఉండేలా కొశ్చన్ పేపర్ రూపొందించాలని నిర్ణయించారు. స్థాయి ప్రకారం సిలబస్ సవరణ, వృత్తి విద్యార్థుల కోసం డ్యుయల్ సర్టిఫికేషన్ ను ప్రవేశపెట్టనున్నారు. నైపుణ్య పర్యావరణ వ్యవస్థను మెరుగుపరచడానికి వీలుగా ప్రమాణాలను నిర్ణయించారు. సమగ్ర నిబంధనలను అభివృద్ధి చేయడం, వృత్తిపరమైన సిలబస్‌ను మెరుగుపరచడం కోసం భారత ప్రభుత్వ జాతీయ మండలితో సహకరించేలా ప్రణాళిక రూపొందించారు.వృత్తిపరమైన కోర్సుల పాఠ్యాంశాలను ఎప్పటికప్పుడు పరిశ్రమలకు అవసరాలకు తగ్గట్టుగా సవరించడానికి వీలుగా ఆయా ప్రాంతాల్లో ఏర్పాటయ్యే పరిశ్రమలతో ఒప్పందాలు చేసుకోవాలని నిర్ణయించారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com